ANDHRA JYOTI, VIJAYAWADA, Regd. No. HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones : 74212 74343

సంపుటి 18 సంచిక 99 | విజయవాడ, అక్టోబర్ 9 1977 ఆదివారం | 10 పేజీలు 40 పైసలు

"ఆంధ్రజ్యోతి" చందారేట్లు

దినపత్రిక ఏజెంటుద్వారా-హామీద్వారా	రు.పై	రు.పై
1 నెలకు	9-40	10-00
3 నెలలకు	28-20	30-00
6 నెలలకు	56-40	60-00
12 నెలలకు	112-80	120-00

వచిత్ర వార పత్రిక ఏజెంటుద్వారా-హామీద్వారా	రు.పై	రు.పై
3 నెలలకు	9-75	10-40
6 నెలలకు	19-50	20-80
12 నెలలకు	39-00	41-60

పల్లం నరసింహారావు సమర్పించు
ప్రజా నాట్యమండలి (హైదరాబాదు) వారిచే
నేటి సామాజిక వ్యవస్థను కళ్లకు కట్టినట్లు చిత్రించే నాటకములు
✻ మా భూమి ✻ ✻ అంతా పెద్దలే ✻
✻ శ్రీ కాళహస్తి మహాత్మ్యం ✻
నేటి ఎటిసిటుల వాంచినేషన్‌తో ప్రదర్శనకు సిద్ధముగా ఉన్నవి.
వివరములకు : ప్రజా నాట్యమండలి,
No. 14 : నాగార్జునసిటీ—హైదరాబాదు-24
విజయవాడ ఫోన్ : 74784 PP

విజయవాడలో గాంధీ కాంస్యము నవిష్కరించిన గవర్నరు శ్రీమతి శారదా ముఖర్జీ సందర్శించిన సందర్భంలో పిల్లల రైలును అధిరోహించినప్పటి దృశ్యం

"శ్రీమతి గాంధిపై ఆరోపణల విచారణకు ప్రత్యేక కోర్టు ఏర్పాటు సమస్య లేదు"

కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ చరణ్‌సింగ్ స్పష్టీకరణ

లక్నో, అక్టోబర్ 8— మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అరెస్టు, తరువాత విడుదలవల్ల జనతా పార్టీ ప్రభుత్వం ప్రతిష్ఠ చెప్పుకోతగినంతగా దెబ్బతిన్నదన్న వదంతుల్ని కేంద్ర హోమ్ మంత్రి శ్రీ చరణ్‌సింగ్ నేడు ఖండించారు.

ఇక్కడ పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ, తప్పుడు ప్రచారంవల్ల శ్రీమతి గాంధి అరెస్టువల్ల కొన్ని దేశాలలో తప్పుడు అభిప్రాయం కలిగిందని ఆయన చెప్పారు.

శ్రీమతి గాంధిపై ఆరోపణ విచారణకు ప్రత్యేక కోర్టును ప్రభుత్వం ఎందుకు ఏర్పాటుచేయలేదు అడిగిన ప్రశ్నకు, ఆమెకోసం ప్రత్యేకకోర్టు ఏర్పాటు ఎన్న లేదని శ్రీ సింగ్ చెప్పారు. ఆమె చేసిన నేరాల విచారణకు దేశంలోని మామూలు చట్టాలు సరిపోతాయని కేంద్ర హోం మంత్రి అన్నారు.

శ్రీమతి గాంధిపై తీసుకొనే ఏ చర్య అయినా చట్టబద్ధంగానే వుంటుందని ఆయన చెప్పారు.

అత్యయిక పరిస్థితి కాలంలో కాంగ్రెసు ప్రభుత్వం చేసిన అత్యాచారాల గురించి విచారించే బాధ్యతను షా కమిషన్‌కు అప్పగించడం జరిగిందని మరొకప్రశ్నకు సమాధానంగా శ్రీ చరణ్‌సింగ్ చెప్పారు. రెండు

జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సప్పటినుంచి వివిధ వస్తువుల ధరలు బాగా పెరిగిపోయాయన్న అభిప్రాయంతో ఆయన ఏకీభవించలేదు ధరల పెరుగుదల దామాషా యిప్పటికంటే 1971-72 సంవత్సరంలో ఎక్కువని శ్రీ చరణ్‌సింగ్ తెలియజేశారు.

దేశంలో శాంతి భద్రతలు విచ్ఛిన్నమైనాయన్న వాదనలో కూడా ఆయన ఏకీభవించలేదు.

శ్రీ సంజయ్ గాంధిపై అమేథీ వద్ద జరిగిన కాల్పులపై విచారణ పూర్తి అయ్యిందని, దాన్ని త్వరలో చర్య తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు.

గాంధీజీ బోధించిన ఆశయాలపట్ల ఇండియాలో యువతరం విముఖత

—విజయవాడ సభలో గవర్నర్ శ్రీమతి శారదా ముఖర్జీ విచారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

[illegible] పట్టణాలలో యువతరం [illegible] ఆశయాలు [illegible] తరాలకు [illegible] ఆదర్శాలు [illegible] యువతరం జాతీయ ఆదర్శాల నుంచి దూరమవుతున్నారని రాష్ట్ర గవర్నరు శ్రీమతి శారదా ముఖర్జీ విచారం వ్యక్తంచేశారు.

నేడు ఉదయం గాంధి పర్వతంపై ఏర్పాటుచేసిన సభలో శ్రీమతి ముఖర్జీ [illegible] గాంధీ, భారతీయ [illegible] గాంధీజీ బోధించిన సాహజిక, నైతిక విలువలను తెలియజెప్పి వాటిపట్ల [illegible] చేయాలని, ఈ కర్తవ్యాన్ని గాంధి స్మారకనిధి చేపట్టాలని కోరారు.

గాంధిహిల్ ఫౌండేషన్ చైర్మన్, సర్వోదయ వాయిదుడు శ్రీ ప్రభాకర్‌జీ సభకు అధ్యక్షత వహించారు. గవర్నరు ఆంధ్రకు ముందు గాంధిపర్వతంపై వివిధ కట్టడాలను పూర్వాన్ని, నక్షత్రశాలను సందర్శించారు. [illegible] పుష్పగుచ్ఛాలను సమర్పించారు. [illegible] ఆమె ఆవిష్కరించారు.

గాంధిహిల్ ఫౌండేషన్ నిర్వాహకులు కోరినట్లు అడ్‌హాక్ గ్రాంటుగా రాష్ట్ర ప్రభుత్వం చే 25 వేల రూపాయలను ఇప్పించడానికి తాము ప్రయత్నించగలమని ఆమె హామీ ఇచ్చారు అయితే ఇటువంటి స్మారక చిహ్నాలు ప్రజాదరణలో నిర్మించబడాలని, అందరూ దృఢనిశ్చయంతో పనిచేసే కార్యకర్తలు అవసరమని ఆమె అన్నారు.

డాక్టర్ కె. ఎల్. రావు, ప్రభాకర్‌జీ వంటి మహాపురుషులు వుండి, సంపన్నమైన విజయవాడ ప్రాంతంలో వున్న గాంధి పర్వత సంస్థకు నిధుల కొరత ఏర్పడడం పట్ల ఆమె ఆశ్చర్యం వ్యక్తంచేశారు.

చెయ్యిపుంది తలా వంద రూపాయల వంతున విరాళం ఇచ్చినప్పటికీ గాంధి పర్వతాన్ని సులభంగా నిర్వహించవచ్చునని, ఇందుకు కృషిచేయవలసిందిని ఆమె నిర్వాహకులకు సలహా ఇచ్చారు. గవర్నరు [illegible] ఆమె [illegible] అంతా చేయగలదని ఆమె హామీ ఇచ్చారు.

ప్రజలు ఆదరించక పోతే ఇక ప్రభుత్వమే ప్రభుత్వానికి అప్పగించడమేనని అయితే, ప్రభుత్వం తీసుకుంటే ఎన్ని నిధులు వుంటాయో మీకు తెలియని విషయం కాదని గవర్నర్ అన్నారు.

అంతకు ముందు శ్రీ ప్రభాకర్‌జీ స్వాగతం పలుకుతూ, గాంధి పర్వతం నిర్వహణకు చెప్పుకోదగిన మొత్తం సహాయం చేయవలసిందిగా కోరారు. గాంధి హిల్ ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ జె. శంకర్ 25 వేల రూపాయలు వెంటనే సహాయం చేసి, శిథిలావస్థలో వున్న వివిధ కట్టడాలను బాగుచేయడానికి సహాయపడవలసిందిగా అభ్యర్థించారు.

శ్రీమతి సీతారామరాజు గాంధి జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వ్యక్తిత్వం, చిత్ర లేఖనం పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థుల వివరాలు తెలిపారు. [illegible] గవర్నరు [illegible] అందజేశారు. శ్రీ పై. రామచంద్రరావు వందేళ్లు చదివారు. శ్రీ కె. సూర్యనారాయణం గవర్నరు. తదితరులకు వేదికపై ఆహ్వానించారు. జి. వి. ఆర్. సంగీత కళాశాలకు చెందిన కుమారి ద్వారం విజయలక్ష్మి, వి. ఎస్. పద్మశ్రీ, పి. వి. అనసూయ ప్రార్థన చేశారు.

అనంతరం గవర్నరు అలంకార బ్రిడ్జి, కాళేశ్వరరావు బ్రిడ్జిమధ్య రైలవే కాల్వ దక్షిణపువైపు గట్టు అభివృద్ధి పథకానికి శంకుస్థాపన చేశారు.

ఈ పథకం కింద 36 లక్షలు వ్యయం చేసి 60దుకాణాలలో వాణిజ్య కేంద్రాన్ని నిర్మిస్తారు. దీనికి ఎదురుగా ప్రత్యేకమైన రోడ్డు, వచ్చిక బయలు ఏర్పాటు చేస్తారు స్పెషల్ ఆఫీసరు శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ- ఇంజనీరు శ్రీ పి. సత్యనారాయణ, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ ఎస్. రామమూర్తి స్వాగతం పలికారు.

రాష్ట్రంలోని నాలుగు చెరకు మిల్లుల స్వాధీనానికి కేంద్రం సుముఖత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ, అక్టోబర్ 8 — ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రైవేట్ రంగంలోని నాలుగు చక్కెర మిల్లులను స్వాధీనం చేసుకోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం సుముఖంగా వున్నట్టు తెలుస్తున్నది పెద్దఎత్తున బకాయిల మూలంగా ఈ చక్కెర మిల్లులు చెరకు అడించడం పూర్తిగా నిలిపివేశాయి.

రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనకు అంగీకరిస్తే, పారిశ్రామికాభివృద్ధి క్రమబద్ధీకరణ చట్టంలోని 18వ సెక్షన్ క్రింద అవసరమైన ఉత్తర్వులు జారీచేయడం జరుగుతుంది. శాసనసభ్యుడు, రాష్ట్ర చెరకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. నారాయణరెడ్డి విన్న ఇక్కడి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ సూర్జిత్‌సింగ్ బర్నాలా, సహాయ మంత్రి శ్రీ భాను ప్రతాప్‌సింగ్‌లను కలుసుకున్నప్పుడు ఆయనకు ఈ మేరకు హామీ లభించినట్టు తెలుస్తున్నది. చక్కెర పరి

(మిగతా 4వ పేజీలో)

లోకంతీరు

"ఒక ఫిరాయింపు ఓడనుగు పనిచేయుచుంటుంది, దానిపేరు అనార్కిస్టు అని!"

"అయితే ఆ మ్యాక్, ఆ రైలు పేరు అక్బర్ అయి వుంటుంది!"

మధ్యంతర నివేదిక సమర్పణకు గ్రోవర్ కమిషన్ నిర్ణయం

బెంగుళూరు, అక్టోబరు 8— కర్నాటక ముఖ్యమంత్రి దేవరాజ్ అర్స్, కొంతమంది పాత, కొత్త ఆయన సహచరులపై వచ్చిన ఆరోపణలను విచారించడానికి కేంద్రం ఏర్పాటుచేసిన గ్రోవర్ కమిషన్ తన మధ్యంతర నివేదికను సమర్పించాలని తీర్మానించినట్టు జస్టిస్ ఎస్. ఎన్. గ్రోవర్ నేడు చెప్పారు.

ఇక్కడి పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, మధ్యంతర నివేదికను ఎప్పుడు సమర్పించేది నిర్దిష్టంగా తాను చెప్పలేనన్నారు. మధ్యంతర నివేదిక సమర్పించమని కేంద్రంతమను కోరలేదని శ్రీ గ్రోవర్ తెలియజేశారు.

ఇండియాతో సంబంధాల విస్తర 'ఆత్రుత'తో వున్నట్లు కార్టర్ ప్రక

వాషింగ్టన్, అక్టోబరు 8— భారతదేశ నూతన రాయబారి శ్రీ ఎన్. ఎ. పాల్కీవాలా తమ విధుల్లో అధికార పత్రాలను అమెరికా అధ్యక్షుడు జిమ్మీ కార్టర్‌కు వైట్ హౌస్‌లో నిన్న సమర్పించారు. భారత దేశంతో సంబంధాలను విస్తృతంచేసుకోవాలని తాను "ఆత్రుత"తో వున్నానని హామీ ఇస్తూ ప్రెసిడెంట్ కార్టర్ ఆయనకు సమాదర పూర్వకంగా స్వాగతం చెప్పారు.

సమావేశంలో భారతదేశ [illegible] గురించి "మీ దేశ ప్రజాస్వామ్య [illegible] పరస్పరవిశ్వాసాలను తెలుపుకోవాలని కుతూహలంతో ఎదురుచూస్తున్నట్టు" ప్రెసిడెంట్ కార్టర్ పేర్కొన్నారు.

"మీ దేశపు మహత్తరమైన ప్రాచీన సంస్కృతిని వ్యయంగా తిలకించగోరుతున్నాను" అని ఆయన అన్నారు

శ్రీ ఫెరాస్ [illegible] ప్రత్యేకత [illegible] చాయిస్ [illegible]

వాటిపట్ల [illegible] ప్రగాఢ విశ్వాసం [illegible] గల అభ్యర్థిని [illegible] గా హామీ చేసుకోగలిగానని ఆయన అన్నారు.

ఉభయ దేశాల మధ్య సంబంధాలను విస్తృతం చేయడంలో ఇండో-అమెరికన్ సంయుక్త కమిషన్, ఆర్థిక, వాణిజ్య, విద్యా, సాంస్కృతిక [illegible] పాంతేతర వ్యవహారాలకు సంబంధించిన మూడు ఉప సంఘాలు జయప్రదంగా పనిచేస్తున్నాయని కార్టర్ అన్నారు.

భారత దేశంతో తన సంబంధాలు పరోక్షమైనవని, అయితే, అత్యంత సన్నిహితమైనవని, చిరకాలం నిలిచివని ఆయన అన్నారు.

బొంబాయి సమీప ప్రాంతంలో మా అమ్మ చేసిన సేవలవల్ల భారతీయ జీవం, జీవిత పరిస్థితుల మెరుగుదలకు జరుగుతున్న కృషి తనపై చెరగని ముద్రవేశాయని ఆయన అన్నారు.

[మిగతా 4వ పేజీలో]

అదిలాబాద్ నుంచి గోదావరి నదిపై లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు: ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక విలేకరి)

కొత్తగూడెం, అక్టోబర్ 8— కొత్తగూడెం తాలూకా నాగారం గ్రామంవద్ద, బూర్గంపహాడ్ తాలూకాలో పెనుపాక గ్రామంవద్ద కిన్నెరసాని నదిపై రెండు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న శంకుస్థాపనలు చేశారు. ఈ రెండు పథకాలకు 36 లక్షల రూపాయల వ్యయమవుతుంది. వీటివల్ల 2,800 ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కలుగుతుంది.

సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నీటిపారుదలాభివృద్ధి సంస్థ ఈ కార్యక్రమాలను చేపట్టింది.

ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, అదిలాబాద్ జిల్లా నుంచి తూర్పు గోదావరి జిల్లా వరకు గోదావరి నదికి ఇరువైపులా పెక్కు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు చేపట్టనున్నట్టు చెప్పారు. ఆహారోత్పత్తిని అధికం చేయడంలో రైతులకు సహాయపడేందుకు ఈ పథకాలను నీటిపారుదలాభివృద్ధి సంస్థ చేపడుతుంది. తమ ప్రయోజనార్థమై ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను వినియోగపర్చుకోవలసిందిగా ముఖ్యమంత్రి గిరిజనులకు దోస్కురించారు.

కార్యక్రమానికి నీటిపారుదలాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పల్లా వెంకటరావు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి రాష్ట్రనీటి పారుదలాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్, ఖమ్మం జిల్లాకలెక్టర్ శ్రీ ఎస్. బెనర్జీ, శాసనమండలి సభ్యులు శ్రీ తాటికూర వెంకటప్పయ్య, ఎం పి. శ్రీమతి రాధాబాయి ఆనందరావు నీటిపారుదలాభివృద్ధి సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ఎం. శివరామయ్య వివరించారు.

తొలుత రాష్ట్ర నీటిపారుదలాభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ ఎ. పి. రంగనాథ స్వామి స్వాగతం చెబుతూ, ప్రస్తుత సంవత్సరంలో 60 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు, 102 గొట్టపు బావులకు 14 కోట్ల రూపాయలు వెచ్చించనున్నట్టు తెలిపారు.

అనంతరం ముఖ్యమంత్రి కొత్తపాల్వంచలో 11 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించదలచిన గిరిజన రెసిడెన్షియల్

(మిగతా 4వ పేజీలో)

వి. యస్. ఆర్. కళాశాల, తెనాలి

పాలిటెక్నిక్ మరియు కెమిస్ట్రీలందు అసిస్టెంటు లెక్చరర్ ఉద్యోగములకు అర్హులైన అభ్యర్థులు (55% లేదా ఆపైన) నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి దరఖాస్తులు ప్రిన్సిపాలుకు 24-10-77న గా చేరాలి. దరఖాస్తు కాపీ డి. ఇ. ఓ. గుంటూరు మరియు రిజిస్ట్రారు, నాగార్జున యూనివర్సిటీ, నాగార్జున నగర్, గుంటూరువారికి పంపాలి. అభ్యర్థులు 28-10-77 ఉ గం. 10-00లకు వి. యస్. ఆర్ కళాశాల తెనాలి వద్ద జరుపబడే ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకాగోరుతున్నారు. టి.ఎ. డి.ఎ.లు చెల్లింపబడవు

ప్రిన్సిపాల్.

భార్గవ కమిషన్ రికార్డుచేసిన సాక్ష్యాల దృష్ట్యా ముఖ్యమంత్రి రాజీనామాకై శ్రీ తెన్నేటి సూచన

విశాఖపట్నం, అక్టోబర్ 8 —"భార్గవ కమిషన్ రికార్డు చేసిన సాక్ష్యాల దృష్ట్యా" ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు రాజీనామా చేయాలని రాష్ట్ర జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు కోరారు.

"రికార్డయిన సాక్ష్యాలు చాలా వరకు శ్రీ వెంగళరావుకు వ్యతిరేకంగా వున్నాయని. విజ్ఞుడైన పెద్దమనిషిగా ఆయన రాజీనామా చేయాలి" అని శ్రీ విశ్వనాథం అన్నారు.

నక్సలైట్లతో పోలీసు సంఘర్షణలపై విచారణకు భార్గవ కమిషన్‌ను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నియమించింది.

శ్రీ వెంగళరావు "తన వ్యక్తిగత ప్రతిష్ఠను పెంచుకొనడానికి, అధికారంలో కొనసాగడానికి" యత్నిస్తున్నట్టు శ్రీ విశ్వనాథం ఆరోపించారు. "శ్రీ వెంగళరావు ప్రజాభవనాన్ని కృత్రిమంగా చేస్తూ, ఇటీవల వర్యటనలను తన వ్యక్తిగత ప్రతిష్ఠను పెంచుకోవడానికి వినియోగిస్తున్నారని" కూడా ఆయన ఆరోపించారు. ఈ యత్నాలను ఎలా ఎదుర్కొనాలని సంకల్పించారని ప్రశ్నించగా, ప్రజలే ఆ విషయం నిర్ణయిస్తారని ఆయన అన్నారు.

రాష్ట్రంలో ఎన్నికలకు తమపార్టీ సంసిద్ధంగా వున్నదని చెబుతూ, "వెంటనే ఎన్నికలు ప్రకటించినా మేము సిద్ధంగావున్నాం" అని ఆయన ప్రకటించారు.

రాష్ట్రంలో జనతాపార్టీ జిల్లా కమిటీలు లక్ష్యించిన 26నాటికి, వివిధ జిల్లాలవారీగా కమిటీలు వచ్చే నెల మొదటి వారం లోగా ఏర్పాటుకాగలవని ఆయన అన్నారు.

విశాఖ ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణంలో జాప్యం

విశాఖపట్నంవద్ద ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టడంలో కొంత జాప్యం జరగవచ్చునని శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడిక్కడ మీడియాప్రాయంగా తెలియచేసినట్టు సమాచార వార్తాసంస్థ తెలియచేస్తున్నది.

అయితే విశాఖపట్నం ఉక్కు కర్మాగారం ఏర్పాటు తథ్యమని ఆయన నొక్కి చెప్పారు

ముందుగా "బ్లాస్ట్ ఫర్నేస్"ను నెలకొల్పి, ఆ తర్వాత దానిని సమగ్రమైన ఉక్కు ఫ్యాక్టరీగా అభివృద్ధి చేయాలని కేంద్ర నాయకులు యోచిస్తున్నట్టు తాను ఇటీవల ఢిల్లీలో వారితో జరిపిన చర్చలలో వెల్లడైందని ఆయన అన్నారు.

అపురూపమైన గిర్ సింహాలపై డాక్యుమెంటరీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 8— ఇప్పటి వరకు వన్యమృగాలపై డాక్యుమెంటరీలను దిగుమతి చేసుకుంటున్న దూరదర్శన్ నిన్న రాత్రి మొదటి సారి దేశంలో తయారైన "గిర్ సింహం" అనే డాక్యుమెంటరీ చిత్రాన్ని విడుదల చేసింది.

ఢిల్లీ దూరదర్శన్ నిర్మించిన ఈ చిత్రం నిడివి 18 నిమిషాలు. నరేష్, గణేష్‌బేడీ అనే ఇద్దరు సోదరులు గుజరాత్‌లోని గిర్ అడవులలో మూడు నెలలు గడిపి ఈ డాక్యుమెంటరీని నిర్మించారు ఆసియా [illegible] సింహాలే ఇప్పుడు మిగిలినది గిరిజాతి సింహాలే. గిర్ సింహాలపై పెక్కు సంవత్సరాల తర్వాత నిర్మించినమొదటి డాక్యుమెంటరీ చిత్రమిది. 1960 వ దశకం ఆరంభంలో ఖ్వాజా అహ్మద్‌అబ్బాస్ గిర్ సింహాలపై ఒక చిత్రాన్ని నిర్మించారు.

శ్రీ బేడీ సోదరులు గిర్ జాతి సింహాల పైనంచినవర్యలు, వాటి అలవాట్లు, చూడవచ్చిన వారివల్ల వాటి ప్రవర్తన, ప్రతుయుతెలువుకోసం అవి జరిపే పోరాటాలను చిత్రీకరించారు. ఈ అడవిలో 200 సింహాలున్నాయి.

ఈ డాక్యుమెంటరీ చిత్రం భారత దేశానికిగల వన్యమృగ సంపదవల్ల ఆసక్తిని, ప్రేమను కలుగజేస్తుందని, త్వరగా అంతరించిపోతున్న ఆసియా జాతి సింహాలను పరిరక్షించవలసిన ఆవశ్యకతపై ప్రజల దృష్టిని మళ్లించజేస్తుందనే ఆశతో వన్యమృగ సంరక్షణ వారోత్సవాల సందర్భంగా నిర్మించినట్టు శ్రీ నరేష్ బేడీ సమాచార్ ప్రతినిధికి చెప్పారు.

ఈ చిత్రంలో సంగీతం, వ్యాఖ్యానం తక్కువగా వుందామని, వజీర్ కిలికిలా రావాలు, జంతువుల ధ్వనులతో ప్రకృతి సిద్ధమైన వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నించామని ఆయన చెప్పారు.

నివంగి చేతికోసం బయటకు వెళ్ళగా ఒక రక్షణైన పొదలో దాక్కున్న పది రోజుల సింహపు పిల్లను చిత్రీకరించడానికి ఎక్కువ శ్రమ పడవలసివచ్చిందని ఆయన తెలిపారు. ఒక దశలో నివంగి ఫొటోగ్రాఫర్‌కు పది అడుగుల దూరంలోకి వచ్చిన సంఘటన కూడా జరిగింది.

పూనా ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో బంగారు, రజత పతకాలు పొందిన శ్రీ బేడీ "దిఏక్-నూవర్ ఏక్" అనే పేరుతో వానరాలపై చిత్రాన్ని నిర్మించిన ప్రముఖ దర్శకుడు నిర్మాణ జెర్మ్ హాన్‌స్ట్రాత్ కలిసి ఏని తెలిపారు.

ఆనాడు వేలాదిప్రేక్షకులను
ఉర్రూతలూగించిననాటకం!
ఈనాడు శ్రీ [illegible] నిర్మాణంలో
లక్షలాది ప్రజల
ప్రశంసలందుకుంటున్న
లక్ష్మీజ్యోతిఫిలిం చిత్రం....
చిల్లరకొట్టు చిట్టెమ్మ
నిర్మాత ఆర్.యస్.రాజు కథ-మాటలు దాసంగోపాలకృష్ణ దర్శకత్వం రమణారెడ్డి
తారకరామ నవరత్నతో త్రోలాడుకొను

ఔషధంగా మూత్ర సేవనం

లండన్, అక్టోబర్ 8— మూత్రాన్ని తాను "దివ్యజలం"గా భావిస్తానని, అందువల్ల ప్రతిరోజూ తాను మూత్రాన్ని సేవిస్తానని ఫారత ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి అన్నట్టు ఇక్కడి ఒకవారపత్రికలో ప్రచురితమయింది.

"మీ మూత్రాన్ని మీరు రోజూ తీసుకుంటారా—ఎందుకు?" అని న్యూఢిల్లీలో లండన్ శ్రీ దేశాయితో జరిపిన ఇంటర్వ్యూలో ఆయనను ప్రశ్నించినట్టు "వీక్లీ టెలిగ్రాఫ్" వారపత్రికలో జూలియస్ రాబర్ట్‌సన్ రాశారు.

"ప్రతిరోజూ ఉదయం నేను నా మూత్రాన్ని ఒక గ్లాసుడు (పావు లీటరు) తాగుతాను. గిరజాలుదారు. సంవత్సరాలుగా నేను దీనిని సేవిస్తున్నాను" అని శ్రీ మొరార్జీ రాబర్ట్‌సన్‌కు జవాబిచ్చారు.

"దీని రుచి చాలా మంచిది. పూర్తి స్వేచ్ఛతో [illegible] హృదయ ప్రవృత్తి [illegible] సంబంధమయిన వ్యాధుల చికిత్సకు మూత్ర సారాన్ని వినియోగించి అమెరికాలో వైద్యులు పేద రోగులకు నయాలు చేస్తున్నారు.

మీ మూత్రాన్ని మీరే సేవించడమన్నది, కైస్తవ మతప్రచారకులయిన తమ బిషప్‌లో కూడా ఈ ప్రస్తావన వున్నది. మూత్రమే ప్రాణం. మూత్రమే జీవజలం" అని శ్రీ మొరార్జీ పేర్కొన్నారు.

"దివ్యజలం"అన్న శీర్షికక్రింద ఇంటర్వ్యూ ప్రచురితమైన విధానం [illegible]

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

నవ్వుల పాలైన ప్రభుత్వ చర్య

మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని అరెస్టు చేయడానికి తగిన సాక్ష్యాధారాలను ప్రభుత్వం చూపించలేకపోయింది. కనుక ఆమెను విడుదల చేయాలని ఢిల్లీ మేజిస్ట్రేటు ఉత్తర్వు చేశారు. ఈ ఉత్తర్వు చేయడానికి ఆయనకు అధికారం వున్నదాలేదా అన్నవిషయం ప్రస్తుతం ఢిల్లీ హైకోర్టు ఎదుట వున్నది కనుక, దాన్ని ఇప్పుడు చర్చించవలసిన అగత్యం లేదు.

అసలు శ్రీమతి గాంధిని ఇప్పుడు అరెస్టు చేయడం తగునా, కాదా, ఆమె అవినీతి చర్యలకు పాల్పడిందా లేదా.. ఇత్యాది ప్రశ్నలపై ఎవరి అభిప్రాయాలు వారికి వుండవచ్చు. శ్రీమతి గాంధి అభిమానులు, ఆమె పార్టీ ప్రముఖులు ఆమె అరెస్టును ఖండిస్తుండగా, జనతాపార్టీ నాయకులు, అభిమానులు సమర్థిస్తున్నారు. ఆమె నీత్యవినీతులు, ఇతర చర్యలపై దర్యాప్తు కొనసాగుతున్నది కనుక, వాటినికూడా ఇప్పుడు చర్చించ నవసరంలేదు.

ఈ వ్యవహారంలో [illegible] జనతా ప్రభుత్వానికి అధికారులు [illegible] పోయిన [illegible] పాట్లు మొత్తం నవ్వులపాలు [illegible]లో సందే[illegible] ప్రభు[illegible] నిష్ప[illegible]న్యాయ[illegible] ఇంతకంటే ఘోరం ఇంకేమీ లేదు. ఈ వ్యవహారంలోని కొద్దిమంది న్యాయశాస్త్ర నిష్ణాతులలో ఒకరు. హోంమంత్రి శ్రీ చరణ్ సింగ్ కూడా న్యాయవాది. అయినా, శ్రీమతి గాంధి అరెస్టు ఉదంతంలో పొరపాటుపై పొరపాటు జరుగుతూ పోయి ఇదంతా చివరికి ఒక ప్రహసనం పలె తయారు కావడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఆరు నెలలుగా తాము అనునిత్యం ఆలోచిస్తూ, ప్రకటనలు చేస్తూ వచ్చిన ఒక విషయంలో ఇంత అవకతవకగా, అసమర్థంగా వారు ప్రవర్తించడం విస్మయం కలిగిస్తుంది.

శ్రీమతి గాంధిని తగు సాక్ష్యాధారాలు లేకుండా, దర్యాప్తు పూర్తి కాకుండా తొందరపడి అరెస్టు చేశారన్న నిందకు ప్రభుత్వం లోనుకావడం సరే. ఆమె విడుదల గురించి హైకోర్టుకు దాఖలు చేసిన పిటిషన్‌లో కూడా కొన్ని లోపాలు జరిగినవట. ఉదాహరణకు ఆ పిటిషన్‌తోపాటు క్రిందికోర్టు ఉత్తర్వుకు సర్టిఫై చేసిన కాపీని జత చేయాలట. కాని, ప్రభుత్వ న్యాయవాదులు ఆ విషయం మరచిపోయారట. ఇంతకంటె విచిత్రం నిబంధనల ప్రకారం చెల్లించవలసిన సొంపు రుసుము కూడా చెల్లించలేదట. న్యాయస్థానాలతో ఏ మాత్రం పరిచయం వున్న వారికైనా తెలిసి వుండవలసిన ఇంత ప్రాథమిక విషయాలను న్యాయనిపుణులు ఎలా మరచిపోయారో ఆశ్చర్యం.

పోతే, ప్రభుత్వం మొదట దాఖలుచేసినది రిట్ పిటిషన్. రాజ్యాంగంలోని 226, 227 ఆర్టికిల్స్‌తో క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 397, 482 సెక్షన్‌లను జోడించి రిట్ పిటిషన్ దాఖలుచేసినట్టు మొదట అధికార ప్రకటన వెలువడింది. ఇందులో 226వ ఆర్టికిల్ ప్రమేయంలేదు. ఈ పొరపాటును ఆతర్వాత గ్రహించి 226ఆర్టికిల్ ప్రస్తక్తిలేకుండా, 227 ఆర్టికిల్ క్రింద, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 397, 482 సెక్షన్లక్రింద ఈసారి రివిజన్ పిటిషన్‌ను దాఖలు చేశారట.

అసలు శ్రీమతి గాంధిని అరెస్టుచేసిన సందర్భంలోనే మరొకపొరపాటు జరిగిందట. ఆమెను నిర్బంధంలో వుంచడానికి పోలీసు అధికారులు ఢిల్లీనుంచి హర్యానా రాష్ట్రంలోనికి తీసుకువెళుతుండగా, అలా రాష్ట్రం దాటి తీసుకువెళ్లడానికి వీలులేదని మాజీ ప్రధాని తరపు న్యాయవాదులు అభ్యంతరం లేవదీశారట. ఈ అభ్యంతరం న్యాయచట్టం రీత్యా నిలుస్తుంటో లేదో తెలుసుకొనకుండానే ఆమెను అధికారులు తిరిగి వెనుకకు తీసుకువచ్చారట.

ఈ విధంగా ఒకటికాదు, రెండు విషయాలలో కేంద్ర ప్రభుత్వం పొరపాట్లు చేయడం జరిగింది. ఇందుకు బాధ్యతను అధికారులపై, ప్రభుత్వపు న్యాయవాదులపై త్రోసివేయడం జరుగుతున్నప్పటికి, ఏదో విధంగా శ్రీమతి గాంధిని అవమానించాలనే కక్షతో జనతా ప్రభుత్వమే సరైన జాగ్రత్తలు తీసుకొనకుండా తొందరపడి వ్యవహరించిందనే నిందారోపణ సహజంగానే వినవస్తున్నది. కనుకనే, శ్రీమతి గాంధి అభిమానులు, జనతా పార్టీ వ్యతిరేకులేకాక, ఆ పార్టీ అగ్ర నాయకులలో ఒకరు, విదేశాంగ మంత్రి అయిన శ్రీ ఎ. బి. వాజ్‌పాయి వంటి వారు సయితం ఈ వ్యవహారం అంతా అవకతవకగా జరిగిందని విమర్శించడం ఆశ్చర్యం కలిగించడంలేదు. జనతా ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేసిన ఈ ఉదంతం జనతా పార్టీపై ఎట్టి ప్రభావం కనబరుస్తుందో చూడాలి.

రాజ్‌నారాయణ్ కారుపై రాళ్ళు రువ్విన సంఘటన

న్యూఢిల్లి, అక్టోబరు 8— న్యూఢిల్లీ రైల్వేస్టేషన్ నుంచి ఇంటికి తిరిగి వస్తుండగా తన కారుపై కొందరు రాళ్ళు రువ్వారని తనకు వ్యతిరేకంగా వివాదాలు చేశారని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ మొన్న ఇక్కడ ప్రకటించారు.

లక్నోకు వెళ్ళిన శ్రీ చరణ్ సింగ్‌కు వీడ్కోలు చెప్పడానికై స్టేషన్‌కు వెళ్ళి వస్తూంటగా ఈ సంఘటన జరిగినట్టు ఆయన పేర్కొన్నారు.

స్టేషన్ ప్లాట్‌ఫారంపై నిల్చుండాలతో 10 మంది కాంగ్రెస్ గూండాలు కనిపించారని హోంమంత్రికి వీడ్కోలు తెల్పడానికి వచ్చిన పెద్దయెత్తుంది జనతా పార్టీ కార్యకర్తలను చూచి వారు పారిపోయారని శ్రీ రాజ్‌నారాయణ్ అన్నారు.

తదుపరి గేటువద్ద నిలబడిన వారు విరాదాలుచేసి, తన కారుపై రాళ్ళు రువ్వారని ఆయన తెలిపారు.

నిత్య సత్యాలు

అలుగుట ఎరుగని పాని అలుక మహా భయంకరంగా వుంటుంది.
—బ్రైడెన్.

బెంగాల్ క్షామం ఇతివృత్తంగా సత్యజిత్‌రాయ్ తీసిన "అశని సంకేత్"

షేక్స్పియర్ నాటకాలన్నీ ఒకేస్థాయిలో వుండవు వాటిలో వరతమ వ్యత్యాసాలు వుంటాయి. కాని, అన్నిటిలోను షేక్స్పియర్ ముద్ర కనిపిస్తుంది.

సత్యజిత్‌రాయ్ చిత్రాలు కూడా అంతే వాటిలో కొన్నింటిని మరి కొన్నితటస్థ పోల్చితే ఒక మెట్టు కిందవున్నట్టు కనిపించవచ్చు. కాని, ఆ కింది మెట్టుమీదకూడా సత్యజిత్‌రాయ్ ముద్ర ప్రముఖంగా కనిపిస్తుంది.

ఆయన ప్రతిభను గౌరవించే అభిమానించే వారు కూడా "అశని సంకేత్" (1973) చిత్రాన్ని కింది మెట్టు చిత్రంగా పరిగణించారు. క్రిందటి ఆదివారంనాడు విజయవాడ సిల్మ్ సొసైటి వారు తమ సభ్యులకు ప్రదర్శించి చూపించిన సందర్భంలో ఈ చిత్రాన్ని చూసినప్పుడు పై అంచనా పొరపాటు అనిపించింది. ఈ పొరపాటు అంచనాకు ఒక కారణం సత్యజిత్‌రాయ్ కొత్త చిత్రాన్ని చూసిన ప్రతిసారి అతని ప్రతిభను విధిగా మెచ్చుకొనవలసి రావడంలో కలిగే ఇబ్బంది కావచ్చు. విజయానికి "అశనిసంకేత్" సత్యజిత్‌రాయ్ ప్రథమశ్రేణి చిత్రాలలో ఒకటి. అది అపూచిత్రక్రియంతో. ముఖ్యంగా "పథేర్ పాంచాలి"తో పోల్చదగిన చిత్రం.

"పథేర్ పాంచాలి" పాశ్చాత్య దేశాలలో ప్రశంసలు, అవార్డులు పొందడం చూసి కొందరు భారతీయ విమర్శకులు సత్యజిత్‌రాయ్ భారతీయుల పేదరికాన్ని ఇతరులకు చూపించి చౌక బారు మెప్పు పొందుతున్న వారుగా అభివర్ణించారు. నూటికి నూరుపాళ్ళు నిజం సిజంతో కూడి వచ్చిన అభివర్ణనను కొందరు "అశని సంకేత్"కు కూడా వర్తింపజేశారు.

"పథేర్ పాంచాలి" వలె "అశని సంకేత్" కూడా విభూతి భూషణ్ బెనర్జీ వ్రాసిన కథ ఆధారంగా తీసినదె. దాని వలె ఇది కూడా ఒక బెంగాలీ గ్రామంలో జరిగినకథ. అయితే, దానిలోని పేదరికానికి దీనిలోని పేదరికానికి పోలిక లేదు. ఇందులోనిది పేదరికం కాదు; క్షామ దేవత విలయతాండవం. 1942-43 సంవత్సరాలలో 50 లక్షల మందిని పొట్టన పెట్టుకున్న బెంగాల్ క్షామ నేపథ్యంలో జరిగిన కథ.

ద్వితీయ ప్రపంచ యుద్ధపురోజులు. జపానువారు సింగపూరు పట్టుకున్నారు. ఇండియాకు బియ్యం ఎగుమతి చేసే బర్మాను కూడా వశపరచుకున్నారు. అనావృష్టివల్ల పంటలు తక్కువ పండినదాన్నికూడా బ్రిటిష్ ప్రభుత్వం యుద్ధ అవసరాలకు పట్టుకుపోతున్నది. మిగిలినదాన్ని దొంగవ్యాపారస్తులు దాచి వేస్తున్నారు. బియ్యం ధర రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నది. ఎంత డబ్బు పెట్టినా దొరకని పరిస్థితులుకూడా వచ్చాయి. పల్లెటూళ్ళలో ప్రజలు ఆకులు అలములు, లేదా చెడుపులలో, దొడుపులలో దొరికే వస్తువులు తిని పొట్ట నింపుకుంటున్నారు లేదా దుకాణాలను లూటీ చేస్తున్నారు. ఆకలి బాధకు ఓర్వలేని శ్రీలతమ మానం అమ్ముకుని పొట్ట నింపుకుంటున్నారు. మరి కొందరు దారి ప్రక్కన పడిపోతున్నారు. క్రమంగా క్షామ విభాగపు నీడ బెంగాల్ అంతటా పరిచుకుంటున్నది. వేలాది లక్షలాది ప్రజలు పొట్ట చేతపట్టుకుని తిండిని వెదుక్కుంటూ హాహాకారాలు చేస్తూ వలస పోతున్నారు.

"అశని సంకేత్"లో బబిత

నేపథ్యం. ఈ నేపథ్యాన్ని పాత్రీకరించేటంలోనే సత్యజిత్‌రాయ్ ప్రతిభ కనిపిస్తుంది. యుద్ధవేడి ధాంకారాల ప్రతిధ్వనులు దూరపు ఉరుములవలె అస్పష్టంగా మాత్రమే వినిపించే ఒక బెంగాలీ గ్రామంలో ఇద్దరు బ్రాహ్మణ దంపతులను ప్రధానపాత్రలుగా తీసుకుని మానవ కల్పితమైన క్షామం వారి జీవితాలపై, ఇతరుల జీవితాలపై ఎటువంటి ప్రభావం కనబరచిందో చూపిస్తారు. మానవుని లోని దేవత్వాన్ని, దానవత్వాన్ని, పైశాచ్యాన్ని యథాతథంగా చిత్రిస్తారు. సాధారణ దర్శకుడెవరైనా ఇటువంటి ఇతివృత్తాన్ని తీసుకున్నప్పుడు అత్యుక్తి ద్వారా దాన్ని పాడు చేయడం జరుగుతుంది. సత్యజిత్‌రాయ్ అసాధారణత్వం అతని స్వాభావోక్తిలో, అంతకంటే ఎక్కువగా అతని న్యూనోక్తిలో-అండర్ స్టేట్ మెంట్‌లో-వుంది. చెప్పదలచిన విషయాన్ని అమితశక్తివంతంగా చెప్పడానికి న్యూనోక్తిని సత్యజిత్‌రాయ్‌వలె ఉపయోగించినవారు మరొకరు కనిపించరు.

మరొకరి చేతిలో ఎంతో జుగుప్సావహంగా కనిపించే ప్రమాదంగల ఈ ఇతివృత్తాన్ని పోమేందురాయ్ కలర్ ఫొటోగ్రఫీ, సత్యజిత్‌రాయ్ సంగీత దర్శకత్వం, సౌమిత్ర ఛటర్జీ, బబిత సంధ్యారాయ్ ప్రభృతుల నటన కారణంగా వరమ రమణీయంగా తీర్చిదిద్దాయి. క్షామం ఇతివృత్తంగా గల ఈ చిత్రాన్ని కలర్‌లో తీసివుండవలసిందికాదని కొందరు ఇదివరకే విమర్శించారు. కాని, ఈ చిత్రంలో కలర్ ఇతివృత్తి స్వభావాన్ని మించి పేలేటంత కొట్టవచ్చినట్టు లేదు. సత్యజిత్‌రాయ్ కథనం ఎంత న్యూనోక్తిలో కూడివున్నదో, పోమేందురాయ్ కలర్ ఫొటోగ్రఫీ అంత "సబ్‌డ్యూడ్"గా వున్నది.

స్వదేశంలో విమర్శకుల విరాదరాదుకు గురియైన "అశని సంకేత్" యూరప్రకారంగానే బెర్లిన్, షికాగో, లండన్, వియన్నా మొదలైన చోట్ల బహుమతులు, ప్రశంసలు పొందిందని వేరే చెప్పనక్కరలేదు.

—ఒక ప్రేక్షకుడు

దులీప్ ట్రోఫీ క్రికెట్ పోటీల చరిత్ర

దులీప్ ట్రోఫీ క్రికెట్ ఫైనల్స్‌లో తలపడ్డ వట్టిమ, ఉత్తర మండలం జట్లు ఫైనల్స్‌కు చేరుకున్నాయి. క్రిందటి ఫైనల్ పోటీ బరోడాలో జరిగినప్పుడు వెస్ట్‌జోన్ నార్త్‌జోన్‌పై తొమ్మిది వికెట్ల తేడాతో గెలిచి దులీప్ ట్రోఫీ కైవసం చేసుకొన్నది. ఈసారి జరిగిన పోటీలో సెమీఫైనల్స్‌లో నార్త్‌జోన్-సౌత్‌జోన్‌పై గెలుపు పొందగా, హోల్కర్స్ వెస్ట్‌జోన్-సెంట్రల్ జోన్‌పై విజయం సాధించినది. మొదటి పోటీ బెంగుళూరులో, రెండవ మ్యాచ్ అహమ్మదాబాద్‌లో జరిగాయి.

ఆంగ్లేయ భారతీయ క్రికెట్టు క్రీడాకారుడు దులీప్ సింహ్‌జీ స్మారకార్థం ఈ పోటీలు ఏడహారు సంవత్సరాల క్రింద ప్రారంభం అయినప్పటి నుంచి జరిగిన పోటీలలో ఏడుసార్లు వెస్టుజోన్, ఆరుసార్లు సౌత్ జోన్, సెంట్రల్, నార్త్‌జోన్ ఒక్కొక్కసారి దులీప్ ట్రోఫీ గెలుచుకొన్నవి.

మరొక విశేషం. ఈ పోటీ ఫైనల్స్‌లో తొమ్మిదిసార్లు ఇన్నింగ్ తేడాతో విజయాలు సాధించగా వికెట్ల వలన 13 సార్లు, పరుగుల తేడాతో ఆరుసార్లు మొదటి ఇన్నింగ్ ఆధిక్యం వలన 32 పర్యాయాలు, "స్పిన్ ఆఫ్ కాయిన్" వలన ఆయిదుసార్లు విజేతలు నిర్ణయించాయి. మొత్తం 64 పోటీలు ఈ 64 పోటీలలో 1738 వికెట్లకు 60 616 పరుగులు అయ్యాయి. ఒక ఇన్నింగ్‌లో అత్యధికమైన స్థాయిలో 1964-65లో బొంబాయిలో వెస్ట్, సెంట్రల్ జోన్ పోటీలో వెస్ట్ జోన్ 656 పరుగులు చేయగలిగింది. అత్యల్పమైన పరుగులు

క్రీడాభిరామం

1951-52లో మద్రాసు పోటీలో నార్త్‌జోన్ పోటీలో 45 పరుగులు, తిరిగి 1968-69 కలకత్తా పోటీలో ఈస్ట్, సౌత్‌జోన్ మధ్య మ్యాచ్‌లో 48 పరుగులు అయ్యాయి.

ఒక పోటీలో అత్యధికమైన స్కోర్ 1968-69 ఢిల్లీ వార్షిక పోటీలో సౌత్‌జోన్ పోటీలో 25 వికెట్లకు 1179 పరుగులు అయ్యాయి. అతి తక్కువ 1969-70 నాగపూర్‌లో సెంట్రల్ ఈస్ట్‌జోన్ మధ్య పోటీలో 7 వికెట్లకు 214 పరుగులు జరిగాయి. ఇక ఈ పోటీలలో అరుసార్లు సెంచరీలుచేసి అజిత్‌వాడేకర్ రికార్డు సృష్టించారు. వ్యక్తిగతంగా ఎక్కువ పరుగులు చేసిన కీర్తి కూడా అజిత్‌వాడేకర్‌కే దక్కింది. 1964-65 కలకత్తాలో వట్టిమ మండలం, తూర్పు మండలం మధ్య పోటీలో అజిత్ 229 పరుగులు చేసి రికార్డు స్థాపించారు.

సీజన్‌లో అధికమైన పరుగులు నాలుగు సార్లు కీర్తి వట్టిమ మండలానికి చెందిన సునీల్ గవాస్కర్‌కు కలదు 1976-77లో అడిన మూడు పోటీలలో 366 పరుగులు గవాస్కర్ చేశారు.

దులీప్ ట్రోఫీ పోటీలలో అధికసంఖ్యలో పరుగులు అజిత్ వాడేకర్ చేశారు ఎక్కువమందికి అత్యధికమైన పరుగులు చేసిన ఘనత అజిత్ వాడేకర్ (171). దులీప్ ట్రోఫీ పోటీలలో 1972-73 బొంబాయి పోటీలో జరిగింది.

బౌలింగ్‌లో ప్రతిభ కనబరచిన క్రీడాకారులు వట్టిమ మండలానికి చెందిన బాలు గుప్తా 12కు 12, రాజేంద్ర గోయల్ 10కు 12.

సెలెంబరానీ (సెంట్రల్ జోన్) 1971-72లో మూడు పోటీలలో 150 పరుగులకు 22 వికెట్లు పడగొట్టి రికార్డు నెలకొల్పారు. దులీప్ ట్రోఫీ పోటీలలో 23 మ్యాచ్‌లలో 114 పరుగులకు 94 వికెట్లు నాలుగుసార్లు కీర్తి పశ్చిమ మండలానికి చెందిన చంద్రశేఖర్‌కు దక్కింది.

వికెట్ కీపర్‌లో మదన్ జాఫర్ 17 పోటీలలో 24 "క్యాచ్‌లు" 8 స్టంపింగ్‌లు నాలుగుసార్లు వికెట్ కీపర్ అధిక "క్యాచ్‌లు" అలీఖాన్ 19 పోటీలలో 81 "క్యాచ్‌లు"

—శ్రీ మురళి.

ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్‌లో దొంగతనం

ఎం. పి. శ్రీకృష్ణమూర్తికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ అక్టోబరు 8-ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ ఎం.పి. శ్రీ కునుమ కృష్ణమూర్తి మొన్న రెండవ తేదీన ఇక్కడకు వస్తుండగా ఆయన ప్రయాణం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్‌లోని బోగీలో ప్రవేశించిన దొంగను పట్టుకోవడానికి ప్రయత్నించినపుడు శ్రీ కృష్ణమూర్తి గాయపడ్డారు.

ఈ విషయంపై శ్రీ కృష్ణమూర్తి రైల్వే మంత్రి శ్రీ మధు దండావతేకు ఫిర్యాదు చేస్తూ, తన ప్రివిలేజ్ కేసును ఎత్తుకు పోవడానికి ప్రయత్నిస్తుండగా తాను దొంగను చూశానని, రైల్వే ఉద్యోగుల మద్దతుతోనే దొంగ తన బోగీలోకి ప్రవేశించాడని ఆరోపించారు. దొంగ తప్పించుకు పారిపోయాడు. బోగీ తలుపును విసుంగా మూయడంవల్ల శ్రీ కృష్ణమూర్తి గాయపడ్డారు.

శ్రీ కృష్ణమూర్తి తన ప్రివిలేజ్ కేసును రద్దుచేసుకున్నప్పటికీ అదుపు సహకారాలకు ఒక రిటైర్డు జ్యుడిషియల్ మేజిస్ట్రేటు "హ్యాండ్‌బ్యాగ్" పోయింది. దాంలో వాడాపు 850 రూపాయలు విలువ కల్గిన బట్టలున్నాయి.

తన ప్రివిలేజ్ కేసులో అతి ముఖ్యమయిన పత్రాలున్నట్టు శ్రీ కృష్ణమూర్తి రైల్వే మంత్రికి పంపిన విజ్ఞప్తులలో పేర్కొన్నారు.

ఎయిర్ కండిషన్ స్లీపర్ కోచ్ తలుపులు గాడ్డ తెరచి వుంచినందుకు శ్రీ కృష్ణమూర్తి తన ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు.

నందినీసత్పతికి సమన్లు జారీ

భువనేశ్వర్ అక్టోబర్ 8-అవినీతి నిరోధక దర్శకం, అధికార దుర్వినియోగం నేరాలపై రాష్ట్ర పోలీసు విభాగం దాఖలు చేసిన కేసులో మాజీ ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ సత్పతికి భువనేశ్వర్ స్పెషల్ జడ్జి శ్రీ జీవన్ మోహన్ మహాపాత్రా నిన్న సమన్లు జారీ చేశారు

ముఖ్యమంత్రిగా లంచం తీసుకొన్నట్టు, తన భవన నిర్మాణానికి విలువైన వస్తువులు పొందినందుకు సీవర్‌కోడ్ 161, 165 సెక్షన్ క్రింద కూడా ఆమె పై అభియోగం దాఖలైనది.

కేసు విచారణ వచ్చే నెల అయిదవ తేదీకి వాయిదా పడినది.

సంబంధాల మెరుగుదల విషయంలో చైనా చిత్తశుద్ధి పట్ల అనుమానాలు

న్యూఢిల్లి, అక్టోబరు 8- భారత దేశంలో సంబంధాలు మెరుగుపరిచుకోవాలని తాము కాంక్షిస్తున్నట్టు చైనా నుంచి వస్తున్న సూచనలను భారత ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తున్నది.

భారత దేశంలో చైనా వైఖరిలో మార్పు వచ్చినట్టు మరింతగా స్పష్టం కావాలని భారత ప్రభుత్వం భావిస్తున్నది.

ఉభయ దేశాలు రాయబారుల స్థాయిలో సంబంధాలు కలిగివున్నాయి. దౌత్య స్థాయిలో ఉభయ దేశాలు పరస్పరావిప్రాయాలు తెలుసుకోవచ్చునని పరిశీలకులు పేర్కొంటున్నారు.

యుగోస్లావియా అధ్యక్షుడు టిటో, అమెరికా విదేశాంగ మంత్రి సైరస్ వాన్స్ లతో చర్చలలో, భారత దేశంతో సంబంధాలు పెంపొందించుకోవాలని తాము కాంక్షిస్తున్నట్టు చైనా వారు తెలిపారు.

ఈ చర్చలను గురించి అమెరికా, యుగోస్లావియాలు భారత దేశానికి తెలియపరిచాయి.

బెల్గ్రేడ్‌లోని భారత రాయబారి శ్రీ ఎన్. కృష్ణన్‌ను మాస్కోస్థావిని దేశంలోని కార్యాలయానికి పిలిపించి ఈ విషయం తెలిపారు.

పరదాను అదే సమయంగా "అమెరికా ప్రభుత్వం కూడా చైనీస్ నాయకులతో వాన్స్ చర్చలను గురించి వెలియవరిచింది.

నిజానికి అడ్డు కాంక్షి లేకపోయినా, భారత దేశంలో సంబంధాలను తాము కాంక్షిస్తున్నట్టుగా చిత్తశుద్ధిని చైనా వ్యక్తపరచినట్టు అవి గత అనుభవాల దృష్ట్యా భారత దేశం అనుమానిస్తున్నది.

భారత దేశంపట్ల చైనా వైఖరి మారినట్టుగా గట్టి దాఖలా ఏమైనా వుంటే, సంబంధాల మెరుగుదలను వారు కాంక్షిస్తున్నట్టుగా భావించవచ్చు. ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి దలైలామా లాంటి సాయపైన సమావేశానికి ఒక పైపున అభ్యంతరం తెలుపుతూ మరో పైపున నాలుగు మిత్రులు తమ రాయబారులను తమ దేశంలో శాశ్వత ఇవ్వడాన్ని చైనా కాస్త నాగిస్తూనే వున్నది. భారత దేశంలో పంపాల్సిన రాయబారులను చైనా కాలాన్ని తీసుకుంటున్నది.

న్యూఢిల్లి, అక్టోబరు 8— చైనా దేశాలలో ఏ ప్రజలకు అయినా ఆసక్తి వుంటే ఏమంటా హోమియోపతి వైద్యాన్ని శ్రీప్రముఖులకు విస్తరించి చెయ్యాలనుకుంటే రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న చెప్పారు.

82 వ అంతర్జాతీయ హోమియోపతి మహాసదస్సు ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తూ, అందరి అభివృద్ధి వైద్య పద్ధతులను నానాటికీ సమీకరిస్తున్న అన్నట్లు వస్తున్న ఈ దేశాలలోనే కాక, అభివృద్ధి చెందిన దేశాలలోని నాగరిక ప్రజలు సతమతమవుతున్నారని శ్రీ గిరి తెలిపారు.

20 దేశాలకు చెందిన 1500 మంది హోమియో నిపుణులు ఈ మహాసదస్సు హాజరయ్యారు.

పారిశ్రామిక దేశాల నిర్ణయం

పారిస్, అక్టోబర్ 8— ప్రపంచంలో విచ్ఛిన్నకరమైన ఇంధన సంక్షోభాన్ని నివారించడం కోసం రానున్న పదేళ్ళలో తమ పెట్రోల్ దిగుమతులను తగ్గించుకోవాలని ప్రముఖ పారిశ్రామిక దేశాలు నిర్ణయించాయి.

1985 నాటికి తమ పెట్రోల్ దిగుమతులు రోజుకు 2.8 కోట్ల బ్యారెల్స్‌కు తగ్గించాలన్న లక్ష్యాన్ని అంతర్జాతీయ ఇంధన సంస్థకు చెందిన 19 సభ్యదేశాలు అంగీకరించాయి. సమావేశానంతరం విడుదలైన ప్రకటనను బట్టి తెలుస్తున్నది.

ఒకే ఆహార మండలి మరి మహారాష్ట్ర ముఖ్యమంత్రి హర్షం

బొంబాయి, అక్టోబరు 8 — మొత్తం దేశాన్ని ఒకే ఆహార మండలంగా చేస్తు కేంద్ర ప్రభుత్వం గైకొన్న నిర్ణయంపట్ల మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వసంత్ దాదా పాటిల్ హర్షం వ్యక్తం చేశారు.

"ఇది చాలా ప్రశంసనీయం ఇటీవల కిర్లోస్కర్ వాడిలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో ఒకే ఆహార మండలం వుండాలని నేను కూడా కోరాను" అని ఆయన అన్నారు.

ఇంధన పొదుపు

న్యూఢిల్లి, అక్టోబరు 8 — ఇంధన పొదుపు చర్యలు తీసుకోవడానికి ఆర్థిక మంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ అధ్యక్షతన ఏర్పడిన ఉపసంఘం సోమవారం సమావేశమయింది. ఇంధన పొదుపు చర్యలు ఎలా వుండాలనే విషయమై ఈ సమావేశంలో చర్చలు జరిగాయి.

కాలేజీ టీచర్లకు యు. జి. సి. వేతనాలు పూర్తిగా అమలు

న్యూఢిల్లి అక్టోబరు 8— పశ్చిమబంగా యూనివర్శిటీలు, కాలేజి టీచర్లకు యు. జి. సి. వేతనాలను అమలు పరచాలన్నదే ప్రభుత్వ అభిమతమని కేంద్ర విద్యామంత్రి శ్రీ సి. సి. చందర్ అన్నట్టు అఖిల భారత యూనివర్శిటీ కాలేజీ టీచర్ల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ అమియ దాస్‌గుప్త చెప్పారు.

ఆయన మొన్న ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, తన వాయిదాత్వాన ఒక ప్రకటనను విడుదల చేస్తూ డాక్టర్ చందర్ కలదనుకుని విశ్వవిద్యాలయాలు, కళాశాలల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించినట్టు తెలిపారు.

యు. జి. సి పే స్కేళ్ళ పూర్తి ఖర్చును రాష్ట్ర ప్రభుత్వాలు భరించవలసి వుండగా 1973 జనవరి మొదటి తేదీనుంచి కేంద్రం 80 శాతం, రాష్ట్రాలు 20 శాతం ఖర్చును భరిస్తున్నాయి. ఈ సౌకర్యం 1979 మార్చివరకు అమలులో వుంటుంది. ఎక్కువమంది టీచర్లకు యు జి సి. పే స్కేళ్లు లభించడంలేదు.

విద్య రాష్ట్ర సమస్య అయినందున యు జి సి. పే స్కేళ్ళు ఇవ్వవలసిందిగా తాను రాష్ట్రాలను ఒత్తిడి చేయడానికి వీలులేదని డాక్టరు చందర్ చెప్పారు అయితే తాని విషయం రాష్ట్ర విద్యామంత్రులతో చర్చించగలనని ఆయనహామీ ఇచ్చినట్టు ప్రొఫెసరు శ్రీ అమియదాస్ గుప్త వెల్లడించారు.

పరిశీలన జవాబు పత్రాలను పరిశీలించినందుకు టీచర్లకు ఇచ్చే పారితోషికంపై విధించే దాన్ని యు జి. సి. ఉపసంహరించుకున్నట్టు శ్రీ చందర్ తెలియజేశారు.

కాలేజీలు, విశ్వవిద్యాలయాలకు పంపించిన సంస్థలు ప్రజాస్వామ్య వర్ధతులలో పనిచేయాలని ప్రభుత్వం కోరుకుంటున్నదని ఆయన చెప్పారు. ఆ సందర్భంలో టీచర్లు, ఉపాధ్యాయేతర సిబ్బంది ప్రాతినిధ్యం మరింత ఎక్కువగా వుండాలని ఆయన సూచించారు.

సంగ్రహ వార్తలు

[illegible]

న్యూఢిల్లి, అక్టోబరు 8 — [illegible] ఆధ్వర్యంలో [illegible] ఆధ్వర్యంలో [illegible] ఆధ్వర్యంలో

అఖిలభారత వాలీబాల్ పోటీలో సెంట్రల్ కమాండ్ జట్టు విజయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 8 — ఇక్కడ జరుగుతున్న అఖిలభారత మోహన్ సింగ్ వాలీబాల్ పోటీలలో పైనల్ మ్యాచ్‌లో కోల్ శ్రీరామ్ రేయాన్స్ జట్టుపై సెంట్రల్ కమాండ్ జట్టు 3–2 గేముల అధిక్యతతో విజయం సాధించింది. కోల్ శ్రీరామ్ జట్టుపై 3-15, 13-15, 15-11, 16-14, 15-13 పాయింట్లతో సెంట్రల్ కమాండ్ జట్టు గెలుపొందింది.

శ్రీరామ్ రేయాన్స్ జట్టులోని ప్రధాకర రావు అద్భుతంగా ఆడి మొదటి రెండు గేములను గెలవడానికి దోహదం చేశాడు.

సి. కె. నాయుడు క్రికెట్ పోటీలు

శ్రీనగర్, అక్టోబరు 8— ఇక్కడ జరుగుతున్న జార్జ్‌జోన్ సి. కె. నాయుడు క్రికెట్ పోటీలో నిన్న ఆఖరి రోజు పంజాబ్ జట్టుపై రెండు వికెట్ల అధిక్యతతో ఢిల్లీజట్టు గెలుపొందింది.

హవాయ్ గ్రాండ్ పిక్స్ టెన్నిస్ పోటీలు

కావాలి (హవాయ్) అక్టోబర్ 8— డాలర్ల హవాయ్‌గ్రాండ్ పిక్స్ టెన్నిస్ పోటీలో మూడవ రౌండ్‌లో స్వీడన్‌కు చెందిన డిగ్‌పామ్ ధారన్ అడగాడు విజయ్ అమృతరాజ్‌ను 4-6, 4-6 స్కోరుతో ఓడించాడు.

బ్యాడ్మింటన్ పోటీలు

జబల్‌పూర్, అక్టోబరు 8— అంతర్ విశ్వవిద్యాలయ వెస్ట్‌జోన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలో మహిళల విభాగంలో గత సంవత్సరం విన్నర్స్ రన్నర్స్ అయిన బొంబాయి, పూనా జట్లు, శివాజీ, ఇండోర్ జట్లు సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి.

సెమీఫైనల్స్‌లో బొంబాయి జట్టు ఇండోర్‌తో, పూనా జట్టు శివాజీ జట్టుతో ఆడతాయి.

బరోడాపై బొంబాయి జట్టు, ఎస్. ఎన్. డి. టి. (బొంబాయి)పై శివాజీ, భోపాల్‌పై పూనా జట్లు గెలుపొందాయి.

పురుషుల విభాగంలో గత సంవత్సరం రన్నర్స్ అయిన ఇండోర్, శివాజీ జట్లు సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. క్వార్టర్ ఫైనల్స్‌లో సౌత్ గుజరాత్‌పై ఇండోర్, భోపాల్‌పై శివాజీ జట్లు 3-0 స్కోరుతో గెలుపొందాయి. సెమీఫైనల్స్ మ్యాచ్‌లు రేపు జరుగుతాయి.

నూజివీడులో జూనియర్ బాస్కెట్‌బాల్ సెలక్షన్‌లు

నూజివీడు, అక్టోబరు 8— ఈ నెల 16వ తేదీన పాయంత్రం మూడు గంటలకు స్థానిక డి. ఎ. ఆర్. కాలేజీలో జూనియర్ బాస్కెట్‌బాల్ జట్టుకు బాలబాలికల ఎంపిక జరుగుతుంది.

ఇక్కడ ఎన్నికయినవారు ఈ నెల 20 నుంచి 23 వరకు విశాఖపట్నంలో జరిగే ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల బాస్కెట్‌బాల్ పోటీలలో కృష్ణాజిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారు.

కరీంనగర్‌లో బ్రిడ్జి పోటీలు

జిల్లా కలెక్టర్ చే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కరీంనగర్, అక్టోబరు 8 — జిల్లా బ్రిడ్జి అసోసియేషన్ ఆధ్వర్యంలో 1977 దక్కన్ బ్రిడ్జి టోర్నమెంట్ మూడురోజుల పాటు జరిగే పోటీలకు జిల్లా కలెక్టర్ శ్రీ ఎ. వి. పరేఖ్ నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఈ సంవత్సరం 16 ఉన్నత శ్రేణి జట్లను ఈ పోటీకి ఆహ్వానించడం జరిగింది. మూడవ రౌండు స్విస్ లీగ్‌లో తెనాలి ఎస్. ఆర్. ఎమ్. క్లబ్ 48 పాయింట్లు రాష్ట్ర బ్రిడ్జి అసోసియేషన్ హైదరాబాద్ 41 పాయింట్లు అధిక్యతతో వున్నాయి.

ప్రారంభోత్సవ సభకు హైదరాబాద్ ఆర్. ఆర్. ఎల్. డైరెక్టర్ డాక్టర్ విద్దు అధ్యక్షత వహించారు. అసోసియేషన్ కార్యదర్శి శ్రీ నరసింహారావు స్వాగతం పలికారు.

ఆకాశవాణి

సోమవారం, అక్టోబర్ 10

విజయవాడ

ఉ॥ 8-30 డి. రమాదేవి, ఎ. ఇందిర. గానం. మ॥ 12-40 చిత్రతరంగిణి. 1-30 కల్పలత. సా॥ 7-15 పతులు తుత కాలంలో పాలు చెడిపోకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు—డాక్టరు బి. పూర్ణచంద్రరావు. 8-30 ప్రసంగం సి. తారామ్: వేణువు. టి. ఎస్. కృష్ణన్: వయొలిన్. కె. సీతారామ్: మృదంగం. ఎ. గోపాలం: మృదంగం.

హైదరాబాద్ — బి

ఉ॥ 9-05 శివకుమార్ శర్మ: సంతూర్ రా॥ 8-05 సంధ్యా ముఖర్జీ: ఠుమ్రి 8-35 మగమ్ సంగీత్: వారాయణదాస్ బృందగానం. శాంతి హీరానంద్.

యువవాణి: ఉ॥ 7.10 లక్ష్మీకాంత్ కట్టి: తబ్లా. 7-25 విశ్వవిద్యాలయం విద్యార్థులకు పా॥ 6-15 కె ఉషారాణి: గానం. 6-30 రేణుకా జార్జ్ ఆంగ్ల ప్రసంగం.

కడప

ఉ॥ 8-30 డి. శేషగిరిరావు: గానం మ॥ 12-40 చిత్రలహరి. సా॥ 8-00 యువవాణి—కదంబ కార్యక్రమం-సమర్పణ: తిరుపతి శ్రీ వెంకటేశ్వర ప్రధుత్య పాలిటెక్నిక్ విద్యార్థులు. 8-30 సంగీతామృతం.

మహేంద్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్.
హెచ్.ఎం.టి. బిల్డింగ్ దాడి వద్ద * పుష్పాణ వీధి * విజయవాడ-520001



బహుమతులు ద్వారా రు. 8000/- గెలవండి : ఎంట్రీఫీజు లేదు.

వహాయమునకు మొత్తం 50

5	20	1	8
[illegible]			24
12	15	16	9
18	7	6	19

మొదటి బహుమతి: ఉచితంగా కాట్మాండు (నేపాల్) మరియు తిరుగు యాత్ర, రెండవ బహుమతి ఒక టేప్ రికార్డర్ కన్సోలేషన్ బహుమతులు: 3 బాండ్ ఆల్ వరల్డ్ (జపాన్ మోడల్) ట్రాన్సిస్టర్ ధర వగైరధరపై మా పీడ్డా జాబితా లో వున్న అంకెలతో వరిపోలినవారికి మొదటి బహుమతి ఇవ్వబడును. ఒక తప్పు ఉన్నవారికి రెండవ బహుమతి ఇవ్వబడును. పథకంలో పాల్గొన్న అందరికి కన్సోలేషన్ బహుమతి ఇవ్వబడును. ఇది అమ్మకం అభివృద్ధి పథకం. జడ్జీల తీర్మానం తుది మైనది మరియు చట్టబద్ధమైనది. ఆఖరి పోస్టింగ్ తేదీ 24-10-77

తెల్లకాగితంపై నమూనాలో చూపబడిన విధంగా పదహారు కాళీగడులను తయారు చేసి 6 (ఆరు) నుండి 21 (ఇరవై ఒకటి) వరకుగల అంకెలను ఒకేసారి ఉపయోగించి నిలువుగా, అడ్డముగా అయిదూలగా ఎటు కూడినా మొత్తం 54 వచ్చునట్లు అమర్చాలి. బహుమతి గెలుపొందినవారు ఆయా బహుమతులకు సంబంధించి పోస్టేజి, ప్యాకింగ్ ఫీజు చెల్లించాలి. పైన తెలియపర్చబడిన విధముగా బహుమతులు పంచబడును. ఒక కుటుంబముఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. అన్ని వివాదములు ఢిల్లీ జ్యూరిస్ డిక్షన్‌లో నే మొట్టమొదటగా అందిన ఎంట్రీకు స్పెషల్ బహుమతిగా రు. 101/- (నగదు) ఇవ్వబడును.

SHARDA FABRICS Co. (AJV-54)
Post Box No 9419 DELHI.110051

భీమడోలు కో—ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ

నో టీ సు

ఈ క్రింద తెలియపరచిన పనులు చేయుటకు అనుభవము కలవారి నుండి సీల్డు కొటేషన్లు 28-10-77వ తేదీన తీసుకొనబడును.

1 20-11-77వ తేదీతో ప్రారంభమగు 1977-78 చెరకు సీజనులో మా ఫ్యాక్టరీకి సరఫరా కాబడు సుమారు 1,20,000 టన్నుల చెరకు, లారీలు మరియు ట్రాక్టర్ల నుండి దిగుమతిచేసి పరాపరి కేన్ కెరియర్‌లో వేయుటకు టన్ను ఒక్కంటికి రెటు కోట్ చేయవలయును (అవసరమైన ఎడల ఇండ్లమీద నుండి దిగుమతి కూడా చేయవలెను).

2 సుమారు వాడగువేల ఐదువందల టన్నుల ఉత్పత్తియగు చెరకు సిప్పిచి బగాసీ చూర్‌వద్ద నుండి ఫ్యాక్టరీవారు విర్చియించిన స్థలములో గంపలలో నిల్వ చేయుటకు అవసరమైనపుడు లారీలపై ఎగుమతి చేయుటకు ఎతి షిప్‌కి 20 మంది అనుభవజ్ఞులైన మగ పనివారితో ఎపిచేయించుటకు రేట్ కోట్ చేయవలెను (అవసరమైనప్పుడు పంటచెరకును బాయిలరులో వేయవలెను)

3 సుమారు 1 50,000 బస్తాల పంచదారను 1. డ్రైయరు హౌజ్‌లో క్వింటాలు బస్తాలోనికి పట్టుబడిచేసి కాటావేసి కుట్టుట 2 డ్రైయరు హౌలునుండి బస్తాలు గోదామునకు మోసి గోదాములో నెట్టు కట్టుటకు. ఒక్కొక్క నెట్టు 25 బస్తాలు ఎత్తునుండవలయును. (బస్తాలు నెట్టు కట్టుటకు ఫ్యాక్టరీవారి నెట్లకట్టు మిషను వుపయోగించుకోవచ్చును) 3 పంచదార బస్తాలను గోదాముల నుండి లారీల మీదకు ఎగుమతి చేయుటకు 4 భీమడోలు రైల్వే స్టేషను వద్ద పంచదార బస్తాలను లారీల నుండి దిగుమతి చేసి, వేగనులలోనికి ఎగుమతి చేయుటకు. ఈ పనులకు విడివిడిగా రేట్ కోట్ చేయవలయును. (పురికొస, సూదులు ఫ్యాక్టరీ వారు సప్లయిచేయుదురు)

4 సుమారు 5,200 టన్నులు ఉత్పత్తియగు పిల్లిపుమట్టి ఫ్యాక్టరీలోనుండి తీసి తూకము వేసిన తరువాత ఫ్యాక్టరీవారు విర్చయించిన స్థలములో నిల్వచేసి కొనుటకు లేక తన్నగా అమ్ముకొను హక్కు కొనుగోలు చేయుటకు టన్ను ఒక్కంటికి రేట్‌కోట్ చేయవలయును

5. సుమారు 800 టన్నులు నున్నపురాయి ఫ్యాక్టరీవారి నున్నపు బట్టీలలో కాల్చుటకు టన్ను ఒక్కంటికి రేట్ కోట్ చేయవలయును

6 ఫ్యాక్టరీ ఆవరణలోని గోదాములనుండి 1978 సంవత్సరములో పండ బస్తాలను లారీలపై 1 విశాఖపట్నం పోర్టుకు రవాణా చేసి, విశాఖపట్నంలోని ప్యాక్టరీ కంపెనీవారికి అప్పగించుటకు 2 ఎలూరు రైల్వేగూడ్సుషెడ్‌కు రవాణా చేయుటకు మరియు 3. భీమడోలు రైల్వే స్టేషన్‌కి రవాణాచేయుటకు రేట్ విడివిడిగా కోట్ చేయవలయును

పై పనులలో అనుభవము కలవారినుండి వారి వరకులు తెలియజేస్తూ సీల్డు కొటేషన్లు ఫ్యాక్టరీ ఆఫీసులో 28—10—77 వ తేదీన సాయంత్రము 2 గంటలకు తీసుకొని ఆరోజు 2-30 గంటలకు హాజరైన కొటేషన్‌దారుల సమక్షంలో తెరవబడును

భీమడోలు—534 425 మేనేజింగ్ డైరెక్టర్.
తేదీ 1—10—1977.

మరి ఇప్పుడు... కృష్ణా

బంగారు భవిష్యత్తు గల సంపన్నమైన జిల్లా

పుష్కలమైన ముడి పదార్థాలు
నైపుణ్యంగల మనుష్య శక్తి
సంపూర్ణమైన అవస్థాపనా సదుపాయాలు అంతేగాకుండా
హెచ్చుకొనుగోలు శక్తితో కూడిన మార్కెట్



అవును. కృష్ణానది ప్రవహించే కృష్ణాజిల్లాలోని మిలియన్ల కొద్దీ ప్రజలకు ఆహారం సమృద్ధిగా లభిస్తోంది. ఫలప్రదమైన మార్కెట్ ఉంది. మీలాంటి ఉత్సాహవంతులైన నూతన పరిశ్రమదార్ల పూర్తి కోసం ఆ మార్కెట్ ఎదురు చూస్తోంది.

పరిశ్రమను పెడదామని మీరు ఆలోచిస్తూ ఉంటే, అది ఖనిజాలతో కూడుకున్నదైనా, వ్యవసాయ ప్రాతిపదికగలదైనా, ఏ తరహాకు చెందినదైనా, దాన్ని ప్రారంభించడానికి ఇదే మంచి తరుణం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థ మీకు అన్ని విధాలా తోడ్పడుతుంది. కృష్ణాజిల్లా అందించే వనరుల సంపదను గురించి సూక్ష్మంగా పరిశీలించండి.

ఖనిజ సంపదలు

కృష్ణాజిల్లాలో పొదాగ్యవంతమైన నున్నపుకంకర, నున్నపురాయి మొదలైన ఖనిజాల డెపాజిట్లు కోకొల్లలుగా ఉన్నాయి.

కాల్షియమ్ సిలికేట్, మెగ్నీషియమ్ సైలికేట్, పొటాషియమ్ సిలికేట్, సోడియమ్ క్లోరేట్, సోడియమ్ సైనైడ్ మొదలైన పరిశ్రమల స్థాపనకు మంచి అవకాశాలున్నాయి.

సముద్ర సంపదలు

కృష్ణాజిల్లాకు దీర్ఘమైన కోస్తాతీరముంది. అన్ని వ్యవహారాలకూ మచిలీపట్నం కేంద్రస్థానం. అవును. ఆంధ్రుల ప్రాచీన చరిత్రలో ఆ రేవు పట్టణం సుప్రసిద్ధమైంది. చేపలు పట్టడంలోనూ, సముద్రంలో లభించే వస్తువులను దబ్బాలలో అమర్చడంలోనూ ఆధునిక పద్ధతులను అవలంబిస్తోంది.

బందరు కోటలో సీఫుడ్ కానింగ్‌నుగానీ, డీప్ ఫ్రీజింగ్ యూనిట్‌నుగానీ, డీప్‌సీఫ్రీజర్ కోల్డ్ స్టోరేజ్‌నుగానీ, అసెంబ్లింగ్ యూనిట్‌నుగానీ, సార్టింగ్ యూనిట్‌నుగానీ నెలకొల్పవచ్చు.

పశుసంపద

కృష్ణాజిల్లాలో పది లక్షలకు పైగా పశువులు, రెండు లక్షలకు పైగా మేకలు, గొర్రెలు ఉన్నాయి. దీని వల్ల తోళ్ళ పరిశ్రమకు అవకాశాలు పెంపుగా ఉన్నాయి. చర్మాలను క్యూర్ చేయడం, టానింగ్, ఆటవస్తువులు, పాదరక్షల తయారీ మొదలైన యునిట్లు, గ్లూ, బోన్‌మీల్ మొదలైన ఉపవస్తువుల యూనిట్లు స్థాపించవచ్చు

అవస్థాపన

ఆలోనగర్‌లు, విజయవాడ లోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో, చిలకలూరిపేటలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో పారిశ్రామిక పదుపాయాలను కృష్ణాజిల్లా మీకు సమకూరుస్తుంది.

ముందుకు రండి. ఈ జిల్లా అభ్యుదయంలో మీరు భాగస్వాములై, పారిశ్రామికి వేత్తలుగా మారండి. ఆం. ప్ర. రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థ మీకు అన్ని రకాలుగా సహాయం అందజేస్తుంది.

మేము అక్టోబరు 10న గుడివాడలో స్టేటు బ్యాంకు హాలులో, అక్టోబరు 11న నూజివీడులో పంచాయితీ సమితి ఆఫీసులో, అక్టోబరు 12న విజయవాడలో రోటరీ క్లబ్బు హాలులో మకాం పెడుతున్నాం. మీరు వచ్చి, మీ పారిశ్రామిక పథకాలను మాతో సంప్రదించండి. ఆ పథకాల అమలుకు మేము తోడ్పడతాం.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థ
చిరాగ్‌అలీ లేన్, హైదరాబాద్-500001.
29-19-20, దోర్నకల్, మిషన్‌రోడ్,
సూర్యారావు పేట్, విజయవాడ-520002.
ఫోన్: 77762

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా పురోగమిస్తోంది.

Kiran APSFC

ఢిల్లీ కాంగ్రెసు కార్యకర్తలపై బాష్పవాయు ప్రయోగం

న్యూఢిల్లీ, అక్టోబర్ 8— నేటి ఉదయం ఢిల్లీ ఆకాశవాణి, దూరదర్శన్ కేంద్రం గేటు ఎదుట పోలీసు వలయాన్ని ఛేదించుకుని గేటువద్దకు వెళ్ళడానికి ప్రయత్నించిన 200 మంది కాంగ్రెస్ యూత్‌పోరం కార్యకర్తలను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు తూటాలను ప్రయోగించారు. న్యూఢిల్లీ జిల్లా అంతటా అమలులోవున్న నిషేధాజ్ఞలను తిక్కరించినందుకు వారిలో 90 మందిని కస్టడీలోనికి తీసుకున్నారు.

గత శుక్రవారంనాడు శ్రీమతి గాంధిని మేజిస్ట్రేట్ ఎదుట తీసుకు వచ్చినవుడు న్యూఢిల్లీకోర్టు వెలువల కాంగ్రెస్ జరపిన నిరసన ప్రదర్శన గురించి ఢిల్లీ దూరదర్శన్ వక్రంగా చిత్రించినందుకు నిరసనగా శ్రీ లలిత్ మికన్ నాయకత్వంలో కాంగ్రెసు యూత్‌పోరం కార్యకర్తలు నేడు ప్రదర్శన జరిపారు.

ప్రదర్శకులు దూరదర్శన్, ఆకాశవాణిల పాడికపై తిరిగి నిరసిస్తూ నినాదాలు చేశారు.

నిషేధపు ఉత్తర్వులున్న ప్రాంతంలో ప్రవేశించ ప్రయత్నించినవారిని చెదరగొట్టడంకోసం ఏడు బాష్పవాయువు తూటాలను ప్రయోగించినట్టు పోలీసులు చెప్పారు.

శ్రీమతి గాంధిని కోర్టుకుహాజరుపరచినవారు దూరదర్శన్ ఆమెకు వ్యతిరేకంగా వివాదాలు చేసిన కొద్దిమంది జనతా పార్టీ కార్యకర్తలనే చిత్రీకరించిందిగాని, ఆమెకు మద్దతునిస్తున్న వేలాదిమంది కాంగ్రెసు కార్యకర్తలను విస్మరించిందని ప్రదర్శకులు తమ నివేదికలో పేర్కొన్నారు.

ఢిల్లీ రైల్వేస్టేషన్లలో నిషేధాజ్ఞలు

ఢిల్లీ మెయిన్, న్యూఢిల్లీ, నిజాముద్దీన్ రైల్వేస్టేషన్లలో 144వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలను ప్రభుత్వం విధించింది.

నిన్న రాత్రి నుంచి అమలులోనికి వచ్చిన ఈ ఉత్తర్వులు వారంరోజులు కొనసాగుతాయని జిల్లా అధికారులు చెప్పారు.

మాజీ ప్రధాని శ్రీమతి గాంధి, హోంమంత్రి శ్రీ చరణ్‌సింగ్‌లు రైలులో ప్రయాణం చేస్తున్న దృష్ట్యా, ఈ వర్యగైకొన్నట్టు తెలిసింది.

గుంటూరులో అంతర్ జిల్లా వాలిబాల్ పోటీలు ప్రారంభం

("ఆంధ్రజ్యోతి"ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 7— రెండవ ఆంధ్రప్రదేశ్ ఇంటర్ డిస్ట్రిక్ వాలీబాల్ జూనియర్ బాలబాలికల చాంపియన్‌షిప్ పోటీలకు నేడు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ శ్రీ కేశవన్నాయర్ ప్రారంభోత్సవం చేశారు.

ప్రారంభోత్సవ సభకు ఎండోమెంట్స్ డిప్యూటీ కమిషనర్ శ్రీ టి. ఎస్. ఎస్. ఎన్. రాజు అధ్యక్షత వహించారు.

ఆంధ్ర వాలిబాల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పి. హనుమాచారి శ్రీకాకుళానికు స్వాగతం చెప్పారు.

ఈ పోటీలలో పాల్గొంటున్న 16జిల్లాల జట్టులను నాలుగు గ్రూపులుగాచేసి ప్రతిమంలో లీగ్‌గాను, తరువాత నాకౌట్ ప్రాతిపదికపై ఈ పోటీ వచ్చే తొమ్మిదవతేదీ వరకు జరుగుతుంది.

ఈ రోజు జరిగిన పోటీ వివరాలు:

బాలుర పోటీల వివరాలు:

కృష్ణాజిల్లా జట్టు శ్రీకాకుళం జట్టును ఓడించింది. 17-15, 14-16, 15-10.

గుంటూరు జిల్లా జట్టు కడప జిల్లా జట్టుపై 15-11, 16-13 పాయింట్లతో గెలుపొందింది.

హైదరాబాద్ సిటీజట్టు తూర్పుగోదావరి జిల్లా జట్టుపై 15-2, 15-3.

హైదరాబాద్‌జిల్లా జట్టు, హైదరాబాద్ సిటీ జట్టుపై 15-16, 15-9, 15-3.

పశ్చిమగోదావరి జిల్లా జట్టు, తూర్పుగోదావరిజిల్లా జట్టుపై 15-5, 15-8.

కార్టర్ ప్రకటన

[1వ పేజీ తరువాయి]

శ్రీ పాత్రికేయులు రాయబారి అధికారాలను స్వీకరిస్తూ మానవ హక్కులు, రాజ్యాంగబద్ధమైన స్వేచ్ఛలకు, వ్యక్తిగత సాహచర్యంలో మీరుచేసిన కృషి ప్రశంసనీయమైనదనీ ఇక్కడికి చేరుకొన్నవి. మీకు నేను స్వాగతం చెబుతున్నాను" అని కార్టర్ అన్నారు.

రాయబారిగా ఆయన కృషి పరిపూర్ణమవుతుందని, తరతరాల మధ్య సంబంధాల వ్యాప్తికి దోహదకారి కావాలని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

ఇరుదేశాలు కలుసుకొని అధికారాలు సమర్పించడానికి ఇదివరకు రాయబారులు ఎన్నో వారాల పాటు వేచి వుండి వలసివస్తుండేది శ్రీ పాత్రికేయులకు అట్టి అవకాశం రెండువారాలలోనే లభించడం విశేషం శ్రీ కార్టర్, శ్రీ దేశాయి నాయకత్వాన క్రింద ఉభయదేశాలసంబంధాలు పెంపొందుతుండడానికి అది నిదర్శనం

శ్రీ పాత్రికేయులు వెంట ఆయన పత్నీ కూడా వైట్‌హౌస్‌కు వెళ్ళారు. ఆయన భారతీయ దుస్తులు ధరించి వున్నారు.

అమెరికాలో భారత రాయబారిగా తన నిధిపిర్యహణకు విశ్వాసపాత్రతో, ఉత్సాహంతో ఎదురుచూస్తున్నానని, రెండు దేశాల మధ్య "ధృఢమైన, శాశ్వతమైన మైత్రిని" నిర్మించడానికి దోహదం చేయగలనని ఆశిస్తున్నానని శ్రీ పాత్రికేయులు అమెరికా అధ్యక్షునికి తెలిపారు.

అమెరికా, ఇండియాలు రెండూ ఇటీవలి కాలంలో అంతర్గతమైన ఒత్తిడులకు గురయినాయనీ, అయినా, రెండు దేశాలు వాటి మౌలిక సంస్థలు చెక్కు చెదరకుండా, స్వేచ్ఛకు పునరంకితమౌతూ అవిర్భవించాయనీ కార్టర్ అన్నారు.

ప్రజాస్వామ్య ప్రభుత్వవ్యవస్థకు భారత ప్రజల నిబద్ధత పునరుద్ఘాటించడం కూడా అమెరికన్లందరికీ మహత్తరమైన సంతృప్తి కలిగించిందని ఆయన అన్నారు

ఉభయ దేశాల మధ్య సంబంధాలలో ఒకానొక ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పెంపొందించడానికి జరిగిన కృషిని ప్రస్తావిస్తూ సమావేశం అనుకూలిస్తున్న సూచన పట్ల తాను ఆనందిస్తున్నానని ఆయన అన్నారు.

ఇరు దేశాలు ఉమ్మడిగా పారిశ్రామిక సంస్థలు నెలకొల్పే అవకాశాలను పరిశీలించాలని ఆయన అన్నారు.

[illegible] గ్రుట్లు ధరలు

హైదరాబాద్, [illegible] చెందిన హెచ్[illegible] వారి నేటి ధరలు [illegible]

కొనుగోలు [illegible] 100 రు 31

అమ్మకం [illegible] రు 33

కోడ్: [illegible]

విజయవాడ ఇన్నర్ వీల్ క్లబ్ [illegible] ఫోటోలో క్లబ్ కార్యదర్శి శ్రీమతి మైత్రిమంగరాజు, ఉపాధ్యక్షురాలు శ్రీమతి నూకరత్నం గోవర్ధనరావు.

గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారంలో స్వచ్ఛంద సేవా సంస్థల తోడ్పాటు

—విజయవాడ సభలో గవర్నరు శ్రీమతి ముఖర్జీ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 7— — అత్యధిక సంఖ్యాక ప్రజలు నివసిస్తున్న గ్రామ ప్రాంతాల సమస్యలను అవగాహన చేసుకొని, వాటి పరిష్కారంలో గ్రామ ప్రజలకు తోడ్పడినవలసిందిగా స్వచ్ఛంద సేవా సంస్థలకు గవర్నరు శ్రీమతి శారదాముఖర్జీ విజ్ఞప్తి చేశారు

నేడు సాయంత్రం ఇక్కడి రోటరీ ఆడిటోరియంలో ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు నుద్దేశించి గవర్నరు ప్రసంగించారు పలకు క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి నూకరత్నం గోవర్ధనరావు అధ్యక్షత వహించారు.

వెనుకటి తరంతో పోలిస్తే ఈ తరం యువతులకు సంఘ సేవ చేయడానికి అపారమైన అవకాశాలు విద్య, పనిరుచి వున్నాయని, అనిపించేనుకోగల సమాజం వున్నదని గవర్నరు అన్నారు.

బొంబాయివంటి పెద్ద నగరాలకంటే, విజయవాడవంటి పట్టణాలలోని పరిస్థితి ఎక్కువగా గ్రామీణ ప్రజలకు సేవ చేయగలవని, అందువల్ల ఏదో ఒక గ్రామాన్ని దత్తత చేసుకోవడంద్వారా ఈ కృషిని ప్రారంభించవలసిందిని ఇన్నర్ వీల్ మహిళలకు ఆమె ఉద్బోధించారు.

వారానికి ఒకసారియినా ఆ గ్రామపు వెళ్ళి అవసరాలు, భూమి తగాదాలు పిల్లల పెళ్ళిళ్ళు తదితర సమస్యల పరిష్కారంలో వారికి సహాయం చేయాలని శ్రీమతి ముఖర్జీ సలహా ఇచ్చారు

కుల, మత మౌఢ్యాన్ని చేదించగలిగితే శ్రీలను మాత్రమే వున్నవని, అందుకు కృషి చేయాలని మహిళలకు ఆమె విజ్ఞప్తి చేశారు.

సామాన్య కుటుంబాలలోని స్త్రీలలో పొదుపు అలవాటును పెంపొందించడానికి ఇన్నర్ వీల్ మహిళలు చేపట్టాలని, చిన్న మొత్తం పొదుపు కింద ఇప్పటికి 16వేల రూపాయలు వడ్డీ కూడా లభిస్తున్నదనీ, ఈ కృషి ద్వారా వారు ఏదైనా పనికి సేవ చేసినట్టు అవుతుందని గవర్నరు అన్నారు.

అంతకుముందు ఇన్నర్ వీల్ క్లబ్ కార్యదర్శి శ్రీమతి జి. మైత్రి మంగరాజు నివేదిక సమర్పించారు. క్లబ్ చేపట్టిన సేవా కార్యక్రమాలను ఆమె వివరించారు. శ్రీమతి నూకరత్నం గోవర్ధనరావు గవర్నరుకు పరిచయం చేశారు క్లబ్ తరఫున గవర్నరుకు ఆమె మెమెంటో అందజేశారు. అంతకుముందు ఆమె బొమ్మల మ్యూజియం, హెల్త్ క్లినిక్‌ను సందర్శించారు. క్లబ్ కార్యకలాపాలను మెచ్చుకున్నారు. ముగ్గురు మహిళకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

శ్రీమతి రాధామురళీధర్ మరియు సమర్పణ అనంతరం, శ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ కూచిపూడి నాట్య ప్రదర్శన జరిగింది.

చినటంగిరాల పాఠశాలకు శంకుస్థాపన

గవర్నరు శ్రీమతి శారదాముఖర్జీ నేడు సాయంత్రం విజయవాడ సమీపంలోని చినటంగిరాల గ్రామం సందర్శించారు అక్కడి అస్పృశ్యతా నిర్మూలన మహాసభలో ప్రసంగించారు.

అక్కడి హరిజనవాడలో సమితి వారి కాలనీ ఆమె శంకుస్థాపనచేశారు. ఇటీవల అక్కడి జరిగిన సంఘటనలో హరిజన మహిళ పుట్టా [illegible] తమ భూములను, ఇళ్ళస్థలాలను [illegible] గవర్నరు అడిగితెలుసుకున్నారు. వారిసమస్యలను పరిష్కరించారు.

గాంధి జయంతి సందర్భంగా అస్పృశ్యతా నిర్మూలనకు ఏర్పాటు చేయబడిన పంతొమ్మిదవ సభకు గవర్నరు అన్నారు ప్రజలలో చేయవలసిన పనులు చాలా వున్నాయి. సంఘాలు పేదలను చేయూతనిచ్చి ఉన్నతి కలుగజేయడానికి [illegible] ఉపయోగించాలి. మానవ [illegible] తో, [illegible] పేదలకు [illegible] అవకాశాలు [illegible]

హరిజనోద్యమం, చదివిన విద్యార్థులు [illegible] హరిజనవాడలో ఏర్పాటు చేసిన ఆటల పోటీలు [illegible] విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

"శ్రీమతి గాంధిపై ప్రత్యేక ట్రిబ్యునల్ విచారణకు వాజ్‌పాయి సుముఖత"

న్యూయార్క్, అక్టోబర్ 7—రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడం. తన మంత్రివర్గపరంగా పరిపాలనను శాశ్వతం కావించాలని ప్రయత్నించినందుకు శ్రీమతి ఇందిరాగాంధిపై ఒక ప్రత్యేకమైన ట్రిబ్యునల్‌ద్వారా విచారణ జరపడానికి తాను వ్యతిరేకతగా సుముఖుడనేనని ఇండియా విదేశ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ ఎ. బి. వాజ్‌పాయి అన్నారు.

"న్యూయార్క్ టైమ్స్" పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీ వాజ్‌పాయి పై విధంగా పేర్కొన్నారు. శ్రీ వాజ్‌పాయిగారు జరిపిన ఇంటర్వ్యూను "న్యూయార్క్ టైమ్స్" నేడు ప్రచురించింది

జనతా ప్రభుత్వం కాంగ్రెస్ సహకారం స్వీకరించడం లేదు: బరోడాలో శ్రీమతి గాంధి విచారం

బరోడా, అక్టోబరు 8— పేద ప్రజల అభ్యున్నతికి, వారి స్థితిగతులు మెరుగు పరచే క్రమంలో జనతా ప్రభుత్వానికి పూర్తి సహకారం ఇవ్వడానికి కాంగ్రెస్ సంసిద్ధతను తెలిపిందని, అయితే, ఆమె సహకారం గురించి వారు పట్టించుకోవడం లేదని శ్రీమతి గాంధి విన్న ఇక్కడ ఆరోపించారు.

కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో ఆమె ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించామన్న జనతా పార్టీ నాయకుల ప్రకటనలను అపహాస్యం చేశారు. అత్యయిక స్థితిని రద్దుచేసి, ఎన్నికలు జరిపించిందితామేనని ఆమె చెప్పారు. అధికారం నాదించడం కాంగ్రెస్ లక్ష్యం కాదని ప్రజలకు సేవచేయడమే లక్ష్యమని, అందుచేతనే ప్రజలు ఇటీవల ఇచ్చిన తీర్పును కాంగ్రెస్ వారుల్లో ధైర్యంతో అంగీకరించారని శ్రీమతి గాంధి అన్నారు.

తొలుత కొందరు "నియంత వెనుదిరిగిపో", "ఇందిరా గాంధి ముర్దాబాద్" అంటూ వివాదాలు చేశారు

చెప్పులు, రాళ్ళు విసిరిన సంఘటన కూడా జరిగింది. పోలీసులు లాఠీలతో దుండగులను తరిమివేశారు.

బ్రోచ్‌లో అరంతరంగా ఉపన్యాసం ముగింపు

బ్రోచ్, అక్టోబరు 8—స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రజలు శ్రీమతి గాంధికి స్వాగతం చెబుతూ హర్షధ్వానాలు. కేకలు వేయడంతో ఆమె తన ప్రసంగాన్ని అర్ధంతరంగా, పది నిమిషాలలోనే ముగించవలసి వచ్చింది. శ్రీమతి గాంధి ఉపన్యాసం పత్రికల వారికి కూడా పరిగా వినిపించలేదు. శ్రీమతి తారకేశ్వరి సిన్హా కూడా ఈ సభలో ప్రసంగించారు.

శ్రీమతి గాంధి ఆదివాసీల సభలో ప్రసంగించే నిమిత్తం ఇక్కడి నుంచి సభలియాపట్టణం చేశారు.

జనతా పార్టీలో జనసంఘ్ ప్రాబల్యం

బరోడా, అక్టోబరు 8 — జనతా పార్టీలో క్రమ క్రమంగా జనసంఘ్ ప్రాబల్యం పెరిగిపోతున్నదని, సాయుధ దళాలు ఇతర ముఖ్యమైన రంగాలలో ఆర్. ఎస్. ఎస్. పౌరాణికం ప్రారంభమైందని, ఇది ప్రమాదకరమైన పరిణామమని, ప్రజలు ఈ విషయంలో అప్రమత్తంగా వుండాలని శ్రీమతి గాంధి ఉద్బోధించారు.

బరోడాకు 80 కిలోమీటర్ల దూరంలో నిసిపాడిలో ఆదివాసులు, భూమి లేని పేదలు సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగిస్తూ ఈ హెచ్చరిక చేశారు.

జనతా పార్టీలో వివిధ సిద్ధాంతాలుగల మంత్రులున్నందువల్ల వారు దేశాన్ని వివిధ దిశలలో మళ్ళించేందుకు ప్రయత్నించడంతో దేశ భవిష్యత్తే ప్రమాదంలో పడిందని ఆమె అన్నారు.

"శ్రీమతి గాంధి హత్యకు కేంద్ర ప్రభుత్వం కుట్ర"

కాంగ్రెస్ ఎం. పి. ఆరోపణ

బరోడా, అక్టోబర్ 8— కాంగ్రెస్ పరిపాలనలో వున్న మహారాష్ట్రలో పర్యటిస్తున్న సమయంలో శ్రీమతి గాంధిని హత్యచేయడానికి కేంద్ర ప్రభుత్వం "దురదృష్టమైన కుట్ర" పన్నినదని కాంగ్రెస్ పార్టికి చెందిన పార్లమెంటు సభ్యుడు శ్రీ పవన్ పాతే విన్న ఇక్కడ బహిరంగ సభలో ఆరోపించారు.

గుజరాత్‌లో పర్యటిస్తున్న శ్రీమతి ఇందిరా గాంధి వెంట ఆయన ఇక్కడికు వచ్చారు.

గుజరాత్‌లో పర్యటనకు వెళ్ళడానికి బొంబాయి రాగానే శ్రీమతి గాంధిని హత్య చేయడానికి ఢిల్లీలో ఉన్నతస్థాయిలో కుట్ర జరిగిందని మహారాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఒక ఉన్నతాధికారి తనకు తెలిపినట్టు శ్రీ పాతే వెల్లడించారు.

"పెళ్ళికాని పెళ్ళి" నిర్మాతతో ఇష్టాగోష్ఠి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 8—అదిరాజు ప్రొడక్షన్స్ వారి "పెళ్ళికాని పెళ్ళి" చిత్రం విజయవంతమైతే అదే చిత్రాన్ని హిందీలో నిర్మించాలని సంకల్పించబడ్డ చిత్ర నిర్మాత, కథకుడు, ప్రముఖ వాస్తుశిల్పి శ్రీ టి. ఎస్. రెడ్డి తెలియజేశారు.

మగవాడెన్నడు శ్రీ అనుకునేంత చెడ్డవాడు కాదని, మంచిచెడ్డ లనేవి స్త్రీ పురుషులలో వారి వారి ప్రకృతినిబట్టి వుంటుందనే అభిప్రాయానికి తమ చిత్రం దృష్టాంతం నిలిచిందని కూడా ఆయన అన్నారు.

మొన్న సాయంత్రం ఆహ్వానితులకు అన్నపూర్ణి స్టూడియోస్‌లో "పెళ్ళికాని పెళ్ళి" చిత్రం చూపిన తర్వాత ఏర్పాటు చేసిన గోష్ఠిలో ఆయన ఈ విషయం చెప్పారు. గోష్ఠికి నగరంలోని పలువురు రచయితలు, చిత్రకారులు హాజరయ్యారు. సమావేశానికి రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎస్. గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు.

చిత్రం గురించి డాక్టరు సి. ఆనందరామం, శ్రీమతి పరిమళా సోమేశ్వర్, శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి శ్రీగోవాల కృష్ణ, శ్రీమతి కొలిపాక రమామణి, శ్రీమతి ఎం. లక్ష్మీరమణ, శ్రీ సోమేశ్వర్, శ్రీ వీరరాజు, శ్రీ పార్థసారథి ప్రభృతులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

"పంజాబ్ కేసరి" దినపత్రికపై నిషేధం తొలగింపు

న్యూఢిల్లి, అక్టోబర్ 8— జలంధర్ నుంచి ప్రకటితమయ్యే ఉర్దూ దినపత్రిక "హింద్ సమాచార్", హిందీ దినపత్రిక "పంజాబ్ కేసరి"లపై నిషేధాన్ని జమ్మూ-కాశ్మీర్ ప్రభుత్వం తొలగించింది.

హైదరాబాద్‌లో పౌరసంబంధాలపై గోష్ఠి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 8— పౌరసంబంధాల కార్యాలయం అవసరమైనప్పటికీ, భారతదేశంలో ఒక వ్యక్తిగా అది ఇంకా గుర్తింపు పొందవలసి వున్నదని నేడిక్కడ "ప్రభుత్వం పరిక్రమలలో పౌరసంబంధాల పాత్ర" అనే అంశంపై గోష్ఠికి ప్రారంభోత్సవంచేస్తూ రాష్ట్ర పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ మాణిక్‌రావు అన్నారు.

సమావేశంలో శాసనమండలి అధ్యక్షుడు శ్రీ పవర్తి వెంకటనుబ్బయ్య ప్రధానోపన్యాసం చేస్తూ, పౌరసంబంధాల అధికారి మార్గదర్శకుడుగా వుండాలన్నారు. గ్రామీణ సమస్యలకు వార్తా పత్రికలు ఎక్కువ ప్రాధాన్యత నివ్వవలసిందిగా ఆయన సూచించారు.

ప్రజాభ్యుదయ జాతీయ సంస్థ డీన్ డాక్టరు బి. వి. ముత్తయ్య ప్రసంగిస్తూ, పౌరసంబంధాల శాఖ రెండు విధానాలుగా వుండాలని, ఒక విధానం ప్రజలకు ఉపయోగపడే కొత్తదనాన్ని కనిపెట్టాలని అన్నారు.

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కళాశాల డైరెక్టరు డాక్టరుఅక్బర్ అహ్మద్, శ్రీసత్యేంద్ర లూథర్, పౌరసంబంధాల డైరెక్టర్ శ్రీమతి శ్రీ రాజ్యం సిన్హా, తదితరులు ప్రసంగించారు.

అంతర శత్రుత్వాలకు స్వస్తిచెప్పి పారిశ్రామిక అభివృద్ధికి కృ[illegible]

శాస్త్రవేత్తలకు కేంద్ర మంత్రి విజ్ఞప్తి

గౌహతి, అక్టోబర్ 8—దేశంలో వ్యవసాయాభివృద్ధి సాధన విషయంలో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు వహించవలసిన పాత్ర నిర్వహించడంలేదని కేంద్ర ఉక్కు, పరిశ్రమలు, గనులశాఖ మంత్రి శ్రీ బిజూ పట్నాయక్ మొన్న విమర్శించారు. శాస్త్రవేత్తలు, [illegible] ఈర్ష్యాసూయలతో, అంతర్విభేదాలు లేకుండా స్వస్తిచెప్పి ప్రజలతో వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చెరకు మిల్లులు

(1వ పేజీ తరువాయి)

క్రమంతో సంబంధం వున్న ఆహార శాఖ అధికారులను కూడా ఆయన ఎన్నుకున్నారు.

పిఠాపురంలోని కిర్లంపూడి చక్కెర ఫ్యాక్టరీ, కృష్ణా జిల్లా పల్లమల్ల చక్కెర ఫ్యాక్టరీ, శ్రీకాకుళం జిల్లాలోని బొబ్బిలి, విశాఖపట్నం ఫ్యాక్టరీలు రోజుకు మొత్తం 3,700 టన్నుల చెరకు అడే వాటివలన కలిగి వున్నాయని, అయితే, అవి ఈ పంట కాలంలో చెరకు అడాన్ని పూర్తిగా నిలిపివేశాయని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

శ్రీకాకుళం జిల్లాలోని రెండు ఫ్యాక్టరీలలోనే చెరకు ఉత్పత్తిదారులకు ప్రత్యామ్నాయ కార్మికులకు, ద్వారకికి చెల్లించవలసిన మొత్తం బకాయిలు 1.75 కోట్ల రూపాయలు మేరకు ఉన్నాయని, మిగతా రెండు ఫ్యాక్టరీలలో కూడా ఒక్కొక్కదానిలో మొత్తం జీతాలు, బకాయిలు యాభై లక్షల మేరకు ఉన్నట్టు శ్రీ రెడ్డి తెలియజేశారు. బ్యాంకులకు బాకీ ఉండడం వల్ల తగిన కాలంగా నిర్వహణ పెట్టుబడులు సమకూరుచేయడం లేదని, అందువల్ల ఫ్యాక్టరీలు మూతపడవలసి వచ్చిందని ఆయన అన్నారు. చెరకు పంట కోతకు రావడంవల్ల ఉత్పత్తిదారులు తాము పండించిన చెరకును వినియోగపరిచే మార్గం కానరాక అయోమయస్థితిలో వున్నారు. బెల్లంధర పడిపోవడంతోనూ వారి కష్టాలను మరింత పెంచింది అని శ్రీ నారాయణరెడ్డి పేర్కొన్నారు

ఈ ఫ్యాక్టరీలను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నందువల్ల మూతపడిన ఈ ఫ్యాక్టరీలు తెరిగి కొనుసాగేవరకు అన్ని రకాల బకాయిలను ప్రభుత్వం చెల్లించే సౌకర్యం వున్నది. ఫ్యాక్టరీల ప్రస్తుత యాజమాన్యానికి ఈ సౌకర్యం లేదు.

ఈ చెరకు మిల్లులను స్వాధీనం చేసుకోవాలన్న సూచనను పరిశీలించడానికి కేంద్రం సంసిద్ధంగానే వున్నట్టు తెలుస్తున్నది. అయితే, ఈ విధంగా స్వాధీనం చేసుకునే సందర్భాలలో యాజమాన్యం వహించవలసిన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇంతవరకు ఈ విషయమై ఎలాంటి అనుకూల పైనిలి చూపించలేదు

రామ ఇటీవల విజయవాడలో ప్రారంభోత్సవం చేసిన చెరకు ఉత్పత్తిదారుల సహకార సంఘాలు, చెరకు మిల్లులు స్వాధీనం చేసుకోవాలన్న ప్రతిపాదనను అందరి మద్దతు లభించడం తనను ముగ్ధుణ్ణి చేసిందని శ్రీ రామప్రతాపసింగ్ పేర్కొన్నట్టు తెలుస్తున్నది.

రాష్ట్రంలో మణుగూరువద్దమరొకసూపర్ థర్మల్ కేంద్రం ఏర్పాటు: ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

[illegible] అక్టోబరు 7— [illegible] మణుగూరు [illegible] సూపర్ థర్మల్ కేంద్రాన్ని [illegible] మాన్యులు ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య వెల్లడించారు.

ఈ సూపర్ థర్మల్ కేంద్రానికి అవసరమైన ప్రణాళికాంతాన్ని [illegible] జరుగుతుందని ఆయన వెల్లడించారు. రాష్ట్ర సంబంధిత కేంద్ర ప్రభుత్వ రంగంలో [illegible] సూపర్ థర్మల్ కేంద్రం [illegible] అవసరం [illegible] నెలకొల్పుతున్నట్టు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

శ్రీ వెంగళరావు నేతృత్వంలో పనిచేస్తున్న కొత్తగూడెం థర్మల్ కేంద్రంలో 110 మెగావాట్ల ఉత్పత్తికి 3 కిగల ఎనిమిదవ యూనిట్ నిర్మాణపనులు ప్రారంభోత్సవం జరిగిన సందర్భంలో జరిగిన సభలో ప్రసంగించిన పై ప్రకటన చేశారు.

రామగుండం పెద్దపల్లి తాలూకాలో [illegible] ఎన్టీపీసీ సంస్థ [illegible] ఎన్టీపీసీ [illegible] ఆధ్వర్యంలో [illegible] ఎన్టీపీసీ [illegible] ఎన్టీపీసీ [illegible] ఎన్టీపీసీ

వర్గీకృత ప్రకటనలు

కావలెను

ప్రవిష్ట పొందిన మా కార్పెట్లు, బెడ్ షీట్లు మరియు టవల్స్ అంతర్జాతీయమైన కమీషన్ మరియు సంస్థల బోనస్సుపై ఆర్డర్లు బుకింగ్ చేయుటకు ఏజంట్లు కావలెను కాంటాక్టు అవుచుంది.

Siva kumar Industrials
P. B. No. 38, Bhiwani-638301

కనబడుటలేదు

హరిబాబు నీవు పెళ్లిన వద్ది నుండి మీ అమ్మ మంచమునపట్టినది. మీ నాన్న అన్నలు చింతపడుచున్నారు. బాబూ! నీవు ఎక్కడ వున్నా తిరిగివచ్చుట. యీ హరిబాబు 4½ అడుగుల ఎతు ఎర్రగా వుండును కోలముఖం ఎడమకంటిలో ఎర్ర పుట్టమచ్చవున్నది. ఆచూకీ తెలిసిన వారు క్రింది చిరునామాకు తెలియపరచవలెను.

కాటూరి చినపీరయ్య
కొండాపాటూరు
బాపట్ల తాలూకా
గుంటూరు జిల్లా

అమ్మబడును

గుంటూరు, బ్రాడీపేట, 2వ లైను 10 అక్టోబర్లోని వెయ్యి గజముల స్థలం లోని మేడ అమ్మబడును.

వివరములకు :
ఎం. వి రామమూర్తి
9 ఎమ్ బి. & హెచ్ కాలనీ
హైదరాబాద్-500028 ఫోన్: 81428

ఫలితాలు

విజయసాహితి-మండపేట: ఆర్.గో॥ జిల్లా పోటీ నెం-24 కీసోల్యూషన

1. సీతారామకళ్యాణం 2. రాజశ్రీ 3. బుద్ధిమంతుడు. 4. పంగిత. 5. బంగారు కలలు. 6. రామారావు-నాపత్రి 7. విరి సరి మువ్వ 8. అంజలి. 9. రాజశ్రీ. 10. జ్యోతిలక్ష్మి. 11. అదర్శిని. 12. ఎవి వి రంగారావు

కోర్టు నోటీసు

జిల్లా జడ్జి కోర్టు కరీంనగర్‌లో
A.S. No (12) Of 77

రాజేశ్వరరావు వాది
మధ్య
మధ్య

శ్రీమతి వి. రంగమ్మ భర్త రాజేశ్వరరావు సంకటి గృహిణి, పెద్దపల్లి నివాసి ప్రస్తుతం సుద్దాల గ్రామంలో నివసిస్తున్నారు పెద్దపల్లి తాలూకా వారికి

డిస్ట్రిక్టు మున్సిఫ్ కోర్టు సుల్తానాబాద్ వారి పైలుపై O.S No 74/75 లో డిక్రీ పొందిన దావాపై ఇట్టి అపీలుపై 11 అక్టోబరు, 1977 న మహజరుకు నిర్ణయించబడినదని తెలియజేయుచున్నది.

మీరు ఆ రోజు ఉ॥ గం. 11-00 లకు స్వయంగా లేదా ప్లీడరు ద్వారా కోర్టులో హాజరుకావాలి

పై నివ్వబడిన విధంగా హాజరుకాని పక్షంలో ఈ కేసు మీ పరోక్షంలో విచారించబడి నిర్ణయం తీసుకోబడుతుంది

"కోర్టువారి ఉత్తర్వులతో"
యస్. శంకరరావు
అప్పీలేటు.
కరీంనగర్.

ప్రకటన

రాజమండ్రి గ్రామ కాపులిస్తులు కాపు మూరి శాంతారావు నిన్నటి వ్యాపారం వారు అందుమూలముగా అందరికి తెలియజేయునది ఏమనగా :-

మొదటి అనగా 1) కాపుమూరి మార్కండేయులు S/O లేటు శాంతారావు 2) కాపుమూరి సుబ్బారావు S/O లేటు శాంతారావు 3) కాపుమూరి విజయకుమారి S/O లేటు శాంతారావు మా పరమ్ రిజిస్ట్రేషన్ నెం. R V కృష్ణారావు స్టాంపు వెండుగారి నుండి మాలో కాపుమూరి విజయ కుమార్ రూ 20/- రూ 20/- రూ. 10/- లు విలువగల మూడు దస్తావేజు స్టాంపులు తెచ్చి యున్నారు. తి. 31-3-76 న తేదీన రిజిస్ట్రేషన్ వ్రాసుకొనుటకు మాలో మూడవ వారైన కాపుమూరి విజయ కుమార్ వూరిలో లేనందున మాలో రెండవ వారైన కాపుమూరి సుబ్బారావుగారు సంతకము చేయుటకు వీలుపడినందున పైచెప్పబడిన మూడు దస్తావేజు స్టాంపులపై 1, 2 వ పార్టీలు అనగా కాపుమూరి మార్కండేయులు, కాపుమూరి సుబ్బారావు సంతకములు చేసిన దస్తావేజు కాగితములు పోయినందున ఎవరైనా వాటిని అపహరించిన లేక ఎవ్వరికైనా దొరికినా, ఎవరికైనా దస్తావేజుల క్రింద నాకు వ్యతిరేకముగా వ్రాయించినను అని నన్ను ఎవ్వరైనా బెదిరించు చెయ్యనవసరం. ఆ విధముగా ఎవ్వరైనా ఏ పక్షమైన దస్తావేజు క్రిందగాని ఎగ్రిమెంటు క్రిందగాని సృష్టించినను నేను తీసుకొను క్రిమినల్ సివిల్ చర్యలకు అర్హులతో బాధ్యులగుదురని ఇందు మూలముగా తెలియపర్చుచున్నాను.

ఇట్లు
కాపుమూరి మార్కండేయులు వ్రాలు
తేది. 6 10 77

"ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక స్కేలు ఇవ్వాలి"

శాసనమండలి సభ్యుల ప్రకటన

విజయవాడ, అక్టోబరు 8— రాష్ట్రంలోని సెకండరీ పాఠశాలలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక స్కేలు 700 – 1000 రూపాయలు అమలుజరపవలసిన అవసరం ఎంతైనా వున్నదని, అనేక సందర్భాలలో ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని ఇప్పటికైనా ప్రధానోపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావాలని, లేనిపక్షంలో ప్రత్యక్ష చర్యకు పూనుకొనవలసివస్తుందని శాసనమండలి సభ్యులు శ్రీ ఏ. భుజంగరావు శ్రీకొల్లూరి కోటేశ్వరరావు ప్రకటించారు వారు సంయుక్త ప్రకటనలో ఇంకా ఇలా తెలియచేశారు:

"1969 సంవత్సరంలో ప్రభుత్వం అంగీకరించిన ప్రధానోపాధ్యాయులకు అదనపు అలవెన్సు ఇంతవరకు ఇవ్వకపోవడం శోచనీయం. పేపరు సెలవులలో కూడా పాఠశాల నిర్వహణ కార్యక్రమాలను చూస్తున్న ప్రధానోపాధ్యాయులను నాన్ టీచింగ్‌గా గుర్తించాలి ఉపాధ్యాయులలో సెలక్షన్ గ్రేడ్ ఇచ్చిన విధంగా ప్రధానోపాధ్యాయులకు కూడా సెలక్షన్ గ్రేడ్ 1-4-1974 నుంచి అమలుజరపాలి నూతన పాఠ్యప్రణాళిక ప్రకారం 9వ తరగతి గల సెకండరీ పాఠశాలలకు కూడా "పాసర్ హెడ్‌మాస్టర్లు" ను నియమించాలి. అనేక అర్హతలు కలిగిన ప్రధానోపాధ్యాయులకు అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వాలి.

చేపల పెంపకందార్ల అభివృద్ధి సంస్థ

చేపల పెంపకందార్లుగా శిక్షణ పొందడానికి, తరువాత సాంద్ర మత్స్య పరిశ్రమ అభివృద్ధి పథకంలో పాల్గొనడానికి కరీంనగర్ జిల్లా మెట్‌పల్లి, జగిత్యాల తాలూకాలకు చెందిన అర్హతగల అభ్యర్థుల నుంచి చేపల పెంపకందార్ల అభివృద్ధిసంస్థ, కరీంనగర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు దరఖాస్తులను కోరుతున్నారు. అవసరమైన పత్రాలతో ఆ దరఖాస్తులు 15-10-1977 తేదీ సాయంత్రం 4-30 గంటలకుగాని, అంతకుముందుగాని ఈ కార్యాలయానికి చేరాలి.

ఈ క్రింది గ్రామాల అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును

మెట్‌పల్లి తాలూకా		జగిత్యాల తాలూకా	
1. మెట్‌పల్లి.	2 ముత్యంపేట	1 మోరపల్లి	2. అరిపూర్
3. రామన్నపేట	4. చిట్టాపూర్	3 చెర్లగడ్	4. రైకల్
5 చేలమడ్డి	6 మోహనరావుపేట	5 రామోజిపేట	
7 మాదాపూర్	8. కోరట్ల		

1. అర్హతలు : దరఖాస్తుచేయడానికి ఈ క్రింది అర్హతలు కలిగివుండాలి.

అభ్యర్థుల వయస్సు 35 సంవత్సరాలకు మించి వుండకూడదు కనీస విద్యార్హత (8వ స్టాండర్డు పూర్తిచేయాలి) కలిగి, అందుకు సంబంధించిన ప్రాంతీయ భాషలో చదవడం, వ్రాయడం చేయగలిగి వుండాలి

లేదా

స్వంత దోరువు కలిగి, మత్స్య పరిశ్రమ చేపట్టడానికి వుద్దేశించి, స్థానిక భాషలో వ్రాయడం, చదవడం చేయగలిగిన అభ్యర్థులు

లేదా

మత్స్య పరిశ్రమను గురించి కొంత పరిజ్ఞానం కలిగి స్థానిక భాషలో చదవడం, వ్రాయడం శక్తి గల ప్రభుత్వ సీటి పనులలో చేపలు పట్టడానికి లీజుకు తీసుకొన్నవారు

లేదా

మత్స్య పరిశ్రమ చేపట్టాలని నిర్ణయించుకొని, స్థానిక భాషలో చదవడం వ్రాయడం శక్తి కలిగిన మత్స్య కార్మికుల సహకార సంఘాలు నామినేట్ చేసిన అభ్యర్థులు.

2. శిక్షణ :

మత్స్య పరిశ్రమ గురించి పరిజ్ఞానం లేని ఎన్నిక చేసిన అభ్యర్థులకు, మూడు నెలలకు మించకుండా శిక్షణ యివ్వడం జరుగుతుంది అన్ని తరగతుల వారికి వరంగల్లులోని మత్స్య పరిశ్రమ శిక్షణ కేంద్రంలో శిక్షణ యిస్తారు. శిక్షణ కాలంలో నెలకు 135 రూపాయలు స్టైపెండ్ ఇస్తారు.

3. షరతులు:—

(1) సంస్థ తమకు కేటాయించిన నీటివనరుల అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులు పెట్టడానికి ఎన్నికైన అభ్యర్థులు అంగీకరించాలి సంస్థ అదేశాలు సలహా ప్రకారం వాటిలో మత్స్య పరిశ్రమ ప్రారంభించడానికి అంగీకరించాలి. శిక్షణను పంపించడానికి ముందు అభ్యర్థి పరస్పరతో, అవసరమైతే ప్రభుత్వంతో / స్థానిక సంస్థతో చేపలపట్టే లీజుకు సంబంధించి ఒప్పందం కుదుర్చుకోవాలి. నిధులు పెట్టుబడిపెట్టి గల స్థితిలో తమను లేనట్లయితే, నీటి ప్రాంతం అభివృద్ధికి అవసరమైన ఋణం కోసం, అందుకు సంస్థ చేసిన ఆర్థిక సహాయ సంస్థకుకూడా తమను దరఖాస్తు చేయవలసి వుంటుంది సంస్థ అజమాయిషీ క్రింద. ఆచేపల ప్రకారం ఆ ఋణాన్ని ఉపయోగించాలి సంస్థ ఆదేశించిన విధంగా మత్స్య పరిశ్రమ కొనసాగించాలి. చేపలుపట్టడం, మార్కెటింగ్ ఏర్పాటు చేయాలి. అభ్యర్థులు పట్టిన చేపల వివరాలను, సంస్థ నిర్ణయించిన చేపలు పట్టే కూపన్లలో నమోదించడానికి కూడా అంగీకరించాలి.

(2) సంస్థ నిర్ణయించిన రిజిస్టర్లలో తమ పనికి సంబంధించి రికార్డుల నిర్వహణకు అభ్యర్థులు అంగీకరించాలి, అవసరమైనప్పుడు వాటిని దాఖలు చేయాలి

4. సంస్థ చేసే సేవ :—

(1) సాంద్ర మత్స్య పరిశ్రమ చేపట్టడానికి సొంతంగా చేపల కుంటలేని అభ్యర్థులకు, పల్లపు భూములను సొంత చేపల కుంటలుగా మార్చడానికి, ప్రభుత్వ నీటి వనరులు దీర్ఘకాలం చేపలపాట లీజుకు ఇవ్వడానికి సంస్థ ఏర్పాటు చేస్తుంది

(2) కుంటలను మెరుగు పరచడానికి, కొత్త కుంటలను త్రవ్వడానికి ప్లానులను అంచనాలను అభ్యర్థులకు సంస్థ కల్పిస్తుంది

(3) మూలధనం పెట్టుబడిగాను ఆర్థిక సహాయ సంస్థ నుంచిగాని, ప్రభుత్వం నుంచిగాని అవసరమైన ఋణాలను సంస్థ ఏర్పాటు చేస్తుంది

(4) చేపల పెంపకం దారులకు ఈ క్రింది సబ్సిడీలను ఇవ్వాలని సంకల్పించారు కుంట త్రవ్వకానికి అయ్యే ఖర్చులో 25 శాతం. భూమి విలువలో 50 శాతం, ప్రొత్సాహాలకు 25 శాతం, శిక్షణకు నూటికి నూరు శాతం

(5) ఎగ్ స్టైనన్ సర్వీసులను కల్పిస్తారు

(6) చేప పిత్తనాలతో సహా ప్రొత్సాహకాలు సప్లయి చేస్తారు.

(7) చేపలు పట్టడం, మార్కెటింగ్ ఏర్పాటు చేస్తారు

(8) ఆర్థిక సహాయ సంస్థల నుంచి గాని, ప్రభుత్వం వద్ద నుంచి గాని తీసుకొన్న ఋణాలను వాయిదాల ప్రకారం ధనాన్ని సంస్థ వసూలు చేస్తుంది. బెల్లింపులకు ఏర్పాటు చేస్తుంది.

5 దరఖాస్తు:

ఈ క్రింది వివరాలను తెల్ల కాగితంపై వ్రాసి 15-10-1977 తేదినాడు గాని, అంతకుముందుగాని చేపల పెంపకం దార్ల అభివృద్ధిసంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు చేరునట్లుగా అభ్యర్థులు దరఖాస్తులు పంపవచ్చు.

(1) పూర్తి పేరు, వయస్సు.
(2) తండ్రి పూర్తి పేరు, వయస్సు.
(3) అభ్యర్థి పూర్తి తపాలా చిరునామా.
(4) నామినేట్ చేసిన అభ్యర్థి అయితే ఆ అభ్యర్థిని నామినేట్ చేసిన మత్స్య కార్మికుల సహకారసంస్థ గాని, సంఘంగాని పేరు.
(5) సాంద్ర మత్స్యపరిశ్రమ శిక్షణపొందడానికి అభ్యర్థి ఇష్టపడితే అవసరమైన పద్ధతిలో సంస్థతోను, ఆర్థిక సహాయసంస్థలతో, ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవాలి
(6) అభ్యర్థికి గనుక సొంత కుంట గాని, దీర్ఘ కాల లీజుకు చేపల కుంట గాని వున్నట్లయితే, వాట కొలతలు, ప్రస్తుత పరిస్థితి, ప్రస్తుతం మత్స్య పరిశ్రమ కార్యక్రమాల వివరాలను సమర్పించవచ్చు.
(7) (5), (6), (8) కాలములలోని వాటికి అవును అని సమాధానం అయితే, సంస్థ ఆదేశం ప్రకారం, అజమాయిషీ క్రింద మత్స్య పరిశ్రమ అభివృద్ధి చేయడానికి అభ్యర్థి ఇష్టపడుతున్నాడా ?
(8) చేపల కుంటగా మార్చడానికి తగిన పల్లపుభూమి అభ్యర్థికి వున్నట్లయితే వివరాలు ఇవ్వవచ్చు
(10) మీకు తెలిసిన ఇద్దరు పెద్దమనుష్యుల పేర్లు చిరునామాలు.
(11) శిక్షణకు అయిన ఖర్చును తిరిగి చెల్లించడానికి, తీసుకొనే ఋణాలకు గాను ఆ వివరాలలో ఏవి వివరమైతే హామీ లేక గాని, ఇతర హామీలనుగాని. దరఖాస్తుకు జతపర్చాలి.

సయ్యద్ జైనులాబ్దీన్.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
చేపల పెంపకందార్ల అభివృద్ధిసంస్థ, కరీంనగర్.

92[illegible]/Advt/77/4.10.77

కరీంనగర్‌లో గ్రామీణ ఆరోగ్యసంక్షేమఉత్సవాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కరీంనగర్, అక్టోబర్ 8— కేంద్ర ప్రభుత్వంయాపొందించిన గ్రామీణ ఆరోగ్య కుటుంబ సంక్షేమ పక్షోత్సవాలు ఈ నెల రెండవ తేదీన ఇక్కడి ముచినిపర్తి లోని హాలులో శాసన సభ్యురాలు శ్రీమతి పి. హెచ్. హేమలతదేవి ప్రారంభించారు.

సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

ఖైదీల సంక్షేమ దినోత్సవం

కరీంనగర్ జిల్లా జైలులో గాంధి జయంతి రోజున ఖైదీల సంక్షేమ దినాన్ని లయన్సు క్లబ్ అధ్యక్షులు శ్రీ జి రంగారావు ప్రారంభించారు.

జిల్లా పౌరసంబంధాల శాఖ శ్రీ యస్. డి. పట్నాయక్ విజేతలకు బహుమతి ప్రదానం చేశారు

జైలు సూపరింటెండెంటు శ్రీ ఆర్. ఎస్. కర్మ స్వాగతం పలుకగా శ్రీ ఎస్. వి. ప్రభుస్వామి వందనసమర్పణ చేశారు.

ఓటర్ల లిస్టు

గూడూరు, అక్టోబరు 8— గూడూరు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఓటర్ల లిస్టు గూడూరు తాలూకా ఆఫీసు, సబ్ కలెక్టరు ఆఫీసులలో ప్రజలు తనిఖీచేయడానికి వీలుగా వుంచినట్లు గూడూరు తహశీల్దారు శ్రీ బి. భూపతిరాయుడు తెలియజేశారు ఎవైనా అభ్యంతరాలువుంటే దరఖాస్తులను అక్టోబరు 14 వ తేదీ లోపల సబ్‌కలెక్టరుకు గాని, తహశీల్దారుకు గాని అందజేయవచ్చును.

జంట నగరాలలో ధరవరలు

హైదరాబాద్, అక్టోబరు 8— జంటనగరాలలోని చిల్లర దాన్యం, కిరాణా వర్తకుల సంఘం వారి నేటి లోకు ధరలివి (క్వింటాళ్ళలో):

బియ్యం మసూరి 210--50 అమ్మకపు 175-180, హంసలు: 170-190.

తొన్నలు: తెల్లవి: 120-125 పచ్చవి: 140-00 బ్రైజ్రీ: 125-120

గోధుమలు: సర్బతి: 165-00, బన్సీలు: 170-175

కందిపప్పు : 430-460, మినపపప్పు: 350-360, పెసరపప్పు: 260-275, పెసగపప్పు: 245-250. బెల్లం:150-00-200-00 మిర్చి. 100-900. వేరుసెనగ పప్పు: 375-380 చింతపండు: 375-400

వెండి, బంగారం ధరలు

హైదరాబాద్, అక్టోబరు8— పదిగ్రాముల బంగారం కొనుగోలు ధర: 615-00 అమ్మకం ధర: 619-00.

కిలో వెండి కొనుగోలు ధర: 1215-00, అమ్మకం ధర: 1220-00

నెల్లూరుజిల్లాలో జాతీయాభివృద్ధి బాండ్లు కొనుగోలు

ప్రాంతీయ డైరెక్టరు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు అక్టోబరు 8 — జాతీయ అభివృద్ధి బాండ్లు పది రూపాయలు. వంద రూపాయలు. అయిదు వందల రూపాయలు విలువైనవి లభ్యం కాగలవని. వాటిపై 13 శాతం వడ్డీ లభించగలదని ఇక్కడి మొన్న జిల్లా పరిషత్ హాలులో జరిగిన అధికారుల, బ్యాంకర్ల సమావేశంలో జాతీయ పొదుపు పథకం శాఖ ప్రాంతీయ డైరెక్టరు శ్రీ టి. ఎస్. ముత్తు తెలియ చేశారు.

ఈ బాండ్లు కొనుగోలు వల్ల ద్రవ్యోల్బణం తగ్గగలదని. కొనుగోలు చేసిన బాండ్లనొమ్ము అయిదు సంవత్సరాల వ్యవధిలో తిరిగి కొనుగోలు చేసిన వ్యక్తులకు ఇవ్వనున్నట్లు ఆయన తెలియచేశారు

జిల్లా కలెక్టరు శ్రీ సి. అప్పారావు మాటాడుతూ. జాతీయ అభివృద్ధి బాండ్ల కొనుగోలుకు అధికారులు, వాణిజ్య బ్యాంకి అధికారులు, పోస్టల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.

జిల్లా చిన్న మొత్తాల పొదుపు శాఖ అధికారి శ్రీ ఎ. సత్యనారాయణ స్వాగతం చెప్పారు.

నెల్లూరు, గూడూరు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ ఎ. భాస్కరం. వెంకటరిత్నం. నెల్లూరు స్టేట్ బ్యాంకి మేనేజరు శ్రీ సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ, బాండ్లు కొనుగోలు విషయంలో తగు విధంగా తోడ్పడగలమని అన్నారు.

పోలీసు సూపరింటెండెంటు శ్రీ జస్వాల్ సింగ్ విద్యుచ్ఛక్తి శాఖ సూపరింటెండెంట్ ఇంజనీరు శ్రీ వి. వి రెడ్డి, జిల్లా ఎరియస్ కార్యదర్శి శ్రీ కె సూర్యనారాయణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ అప్పలనాయుడు, అడిషనల్ వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీ గోవిందస్వామి ప్రభృతులు ప్రసంగించారు

కొలతలు, తూకాల అధికార్ల దాడులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కరీంనగర్, అక్టోబరు 8— కరీంనగర్ జిల్లాకు చెందిన నిర్మల కిషన్‌దాసుపేట లింగన్నపేట ముస్తాబాద్, గంధీర్రావుపేట, తంగళ్ళపల్లి, రుద్రారం గ్రామాలలో తూకాలు కొలతల అధికార్లు పందొమ్మిది వర్తకులు తప్పుడు తూనికలను వాడుతున్నారనే నేరారోపణపై 7,200 రూపాయల జరిమానాను విధించారు.

అసిస్టెంట్ కంట్రోలరు శ్రీ కె. శంకరయ్య ఆధ్వర్యంలో ఈదాడులు జరిగాయి.

రాష్ట్రంలో మాఫిజొన్న పంటకు అనువైన పరిస్థితులు

హైదరాబాద్, అక్టోబరు 8— ఈనెలరంతంలో కొన్ని ప్రాంతాలలో బాగా వర్షాలు పడినందున మాఫి జొన్న, రబీ జొన్న వేసే రైతులు ఈనెల 15వ తేదీ వరకు వేయవచ్చునని మొన్న ఒక ప్రకటనలో తెలియచేశారు.

మాఫి జొన్న కార్యక్రమం కింద విత్తనాల సరఫరా, ఎరువుల పంపిణీ, ఋణ పదుపాయం. పప్పు రక్షిణ పంట కార్యక్రమాలు ఇరోదికంగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.

అమ్మం. వరంగల్, కృష్ణ, కర్నూలు నల్లగొండ. మహబూబ్‌నగర్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలను మాఫి జొన్న, రబీ జొన్న వేయడానికి ఎన్నిక చేశారు మాఫి జొన్న వేసే కార్యక్రమాన్ని ఆగస్టు నెలలో ప్రారంభించి సెప్టెంబరు నెలలో పూర్తి చేయవలసి వున్నదని, వర్షాభావంవల్ల ఆలస్యమయినందున రైతులు ఇప్పటికైనా తొందరపడి విత్తనాలను వేయాలని ప్రకటనలో పేర్కొన్నారు.

చిత్ర నిర్మాత శ్రీ రెడ్డితో ఇష్టాగోష్ఠి

హైదరాబాద్, అక్టోబరు 8— చిత్రం నిర్మించడం ఒక ఎత్తు అయితే, ఆ చిత్రానికి మంచి థియేటర్లు చూడడం మరొక ఎత్తుగా పరిణమించిందనే విచారాన్ని ప్రముఖ వాస్తు శిల్పి నిర్మాత శ్రీ బి ఎన్. రెడ్డి వ్యక్తపరిచారు.

అదిరాజు ప్రొడక్షన్స్ పేరుతో "పెళ్ళికాని పెళ్ళి" చిత్రాన్ని నిర్మించిన శ్రీ బి ఎన్. రెడ్డి తమ చిత్రానికి రాష్ట్రప్రభుత్వం 1976వ సంవత్సరపు ఉత్తమ కథా అవార్డు లభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ఈ విషయం చెప్పారు.

ఈ చిత్రాన్ని రాష్ట్రంలో ఈ నెల 9వ తేదీన విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఈ చిత్రానికి కథను శ్రీమతి రాజరాజేశ్వరి, శ్రీ బి. ఎన్. రెడ్డి వ్రాశారు. దర్శకుడు శ్రీ అదిరాజు ఆనంద్ మోహన్.

ఉచితము! ఉచితము!
తెల్లమచ్చలు
అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రత్యేక మందు అయిదు రోజులలో మాస్తును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రకారం నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు.
Bharat Ayurvedashram
P.O. Katri Sarai (Gaya)

కరీంనగర్‌లో సామాజికాభివృద్ధి వారోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కరీంనగర్, అక్టోబరు 8— సామాజికాభివృద్ధి వారోత్సవాలను పురస్కరించుకొని తిమరేపల్లి సమితికి చెందిన మల్లంపల్లిలో ఏర్పాటు చేసిన సభకు మాజీ సమితి అధ్యక్షుడు శ్రీ రెడి వెంకట్రావు అధ్యక్షత వహిస్తూ ఋణాలను సన్నకారు రైతులు, మధ్యతరగతి రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ప్రొబేషన్ ఆఫీసర్ శ్రీ హిమాయత్ అలీ జిల్లా రైతుల శిక్షణ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ పెంటయ్య ప్రసంగించారు గ్రామ సర్పంచ్ శ్రీ కె. రాజమల్లు గ్రామాభివృద్ధి నివేదికను సమర్పించారు.

శ్రీ వి సింహాచలం వందన సమర్పణ చేశారు.

జూనియర్ కళాశాల అధ్యాపకుల నిరాహారదీక్ష

కరీంనగర్ జిల్లాలోవున్న ఆరు జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న 100 మంది అధ్యాపకులు గాంధిజయంతివారు వారి కోర్కెల సాధనకు నిరాహారదీక్షను సాగించారు

మాజీ ప్రధాని అరెస్టుపై శ్రీమతి అమ్మన్నరాజా వ్యాఖ్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 8— మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని విడుదల చేయడం న్యాయ సంబంధమైన వ్యత్యాసాలవల్లనే జరిగిందికాదు. అసెంబ్లీపై సత్యం, అన్యాయంపై న్యాయం విజయం సాధించినట్లు కాంగ్రెసువాదులు ఉత్సవాలు జరపడం సముచితంగాలేదని మాజీ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి పి. అమ్మన్న రాజా మొన్న ఒకప్రకటన చేశారు.

గత ఎన్నికల సందర్భంలో దేశ ప్రజలందరూ శ్రీమతి ఇందిరా గాంధిని త్రోసివేసినప్పుడు ఇప్పుడామెను మళ్ళీ పట్టం కడుతున్నారు వ్యవహరించడం సమంజసం కాదని శ్రీమతి అమ్మన్న రాజా తన ప్రకటనలో పేర్కొన్నారు

సిల్వర్ ప్రిన్స్
IS 7311
ISI
సరియైన బ్లేడ్
SILVER PRINCE
STAINLESS
సరసమైన ధరలో
SILVER PRINCE STAINLESS

లాటరీ టికెట్లు కొని ఆలాడబ్బు తగలెయ్యకపోతే విజయవాడ సేవింగ్స్‌వారి విజయ్ గ్రూపులో చేరండి. మీ డబ్బు సురక్షితం, అనేక లక్షల బహుమతులు పొందవచ్చు!

మీ సొమ్ముకు బోనస్‌తో సహా
వైశ్యా బ్యాంక్‌వారి ఫిక్సెడ్ డిపాజిట్ రశీదు ఇచ్చే
"విజయ" గ్రూపులో చేరండి
VIJAYAWADA SAVINGS PRIVATE LTD
విజయవాడ సేవింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్.
ప్రకాశం రోడ్డు. విజయవాడ-520 002.

ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు : 11-5-171/1, రెడ్‌హిల్స్,
హైదరాబాదు-500 004

వర్జి పై చేయబడిన విత్తనములు పేకింగ్ కొరకు క్లాత్ బ్యాగ్స్ వివిధ రకములలో సరఫరాకు టెండరు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

		సుమారు సంఖ్య
1 క్లాత్ బ్యాగ్స్: సైజు	(1) 27×43 సెం. మీ.	4,500
	(2) 27×61 సెం. మీ.	52,000
	(3) 43×66 సెం. మీ.	11,200

టెండర్లు నీలువేయబడిన కవర్లలో నిర్ణీతమైన టెండరు ఫారంలో దాఖలు పరచాలి ఇవి కార్పొరేషన్ రిజిస్టర్డు కార్యాలయం నుండి 7-10-77 నుండి 13-10-77 వరకు ఏదినమందైనా పెట్టు ఒకటికి రు 10/-లు చెల్లించి పొందవచ్చును టెండరు ఫారాలు పోస్టు ద్వారా పొందకోరువారు మేనేజింగ్ డైరక్టరు వారి పేరున రు 10/- పోస్టల్ ఆర్డరు/డి డి ద్వారా పంపవచ్చును

ధరావతు రు. 2000/- డి డి రూపంలో మేనేజింగ్ డైరెక్టర్ వారి పేర బ్యాంక్ ఆఫ్ ఇండియా, రెడ్‌హిల్స్, హైదరాబాదు వద్ద చెల్లింపబడునట్లు పంపాలి మరియు డి డి నెంబరు కవరు పై భాగమున పేర్కొనాలి. ఇ.ఎం.డి లేని టెండర్లు అంగీకరించబడవు.

టెండర్లు 17-10-1977 సా॥ గం 3-00 ల వరకు అంగీకరించబడును. మరియు అదేరోజు సా॥ గం. 4-00 లకు హాజరయిన టెండరు దార్లు లేదా వారి ఏజెంట్ల సమక్షమున తెరువబడును.

స్పెషల్ ఆఫీసర్.

ఎక్కువ సంఖ్యలో,
ఎక్కువ కాలం గ్రుడ్లు లభించాలంటే
నేడే HH 260 లేయర్ చిక్‌ను
ఎన్నుకోండి !

మీ క్రింది వారికి 'అసోసియేట్స్'గా నియమింపబడినామని తెలుపుటకు సంతోషిస్తున్నాము—
సెంట్రల్ పౌల్ట్రీ బ్రీడింగ్ ఫారం
పాస్పర్‌గట్టు, బెంగుళూరు

HH 260 ఉత్పత్తిదారులు
భారతదేశపు అత్యుత్తమ 'లేయర్ చిక్'

సుదర్శన్ హేచరీస్
చిక్కడపల్లి,
హైదరాబాద్-500 020.
ఫోన్ : 63773
గ్రామ్స్ :
CHICKS KING

మా డిస్ట్రిబ్యూటర్లు : 1) సుదర్శన్ ఎంటర్‌ప్రైజెస్
15/188, ఎస్ ఎస్. పురం,
నందిగామ, (కృష్ణా జిల్లా)
2) గాయత్రి ఏజెన్సీస్
[illegible] ([illegible] జిల్లా)



"కేబరే డాన్సులు"
3 ఏసెస్ బార్ & రెస్టారెంట్
విజయవాడ-2. ఫోన్ 73042
ఈ రాత్రి-ప్రతి రాత్రి
ఫిల్మ్ నగర్‌కి మంచి 'కుమారి షర్బత్' మరియు బొంబాయి నర్తకి మణి కుమారి రేణుక, లచే ప్రతి రాత్రి గం. 9-00 నుండి 11-00 గం.ల వరకు మిరుమిట్లు గొలిపే కేబరే డాన్సులు జరుపబడును.
ప్రతి శని, ఆదివారం మధ్యాహ్నం 12.00 నుండి 2-30 గం.ల వరకు "జామ్ సెషన్" ప్రోగ్రాము కలదు మరియు మిగిలినరోజులలో లంచ్ టైములో వల్లని ఈగరీలీ రు6-50. MBL రు. 5-50 మీకు సప్లయి చేయబడును.



సెక్సు హాస్పటల్*
మరబ్బాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే సంప్రతించండి!
డా. A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U.(CEYLON) R.A.H.P
గవర్నరుపేట, మిల్లుకియంరోడ్, విజయవాడ-2 (A.P)
సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స కలదు.





Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-520 010. Editor : Nanduri Ramamohana Rao.

[illegible] ఎయిర్‌ఫోర్స్ అకాడమీ

దేశ రక్షణకు శిక్షణలో కీలకమైన పాత్ర

[నిన్న అక్టోబర్ 8వ తేదీ నాటికి భారత వైమానికదళ [illegible] 27 సంవత్సరాలు పూర్తి అయినవి. ఈ సందర్భంలో హైదరాబాదు సమీపాన గల [illegible] శిక్షణ కేంద్రం [illegible]చిన విశేషాలు పాఠకులకు [illegible] తెలియచేయగలనని ఆశిస్తున్నాము.]

పారుతీరి నిలబడిన "కిరణ్" విమానాలు

హైదరాబాద్ నగరం కేవలం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని మాత్రమే కాదు. భారతీయ రక్షణ దళాలకు ముఖ్యంగా - వైమానిక, నౌకాదళాలకు- అతిముఖ్యమైన శిక్షణ కేంద్రం.

నగరానికి 40 కిలోమీటర్ల దూరంలో వున్న దుండిగల్ గ్రామంలో వైమానికదళ శిక్షణ కేంద్రం - ఎయిర్‌ఫోర్స్ అకాడమీ- వుంది. ఇక్కడ యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు నడపడంలోను, విమానం నుంచి బాంబులు కురిపించడంలోను శిక్షణనిస్తారు.

అక్టోబర్ 8వ తేదీ నాటికి భారతీయ వైమానిక దళానికి 27 సంవత్సరాలు నిండాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, వైమానిక రంగంలో మనదేశం సాధించిన ప్రగతిని సమీక్షించడానికి, దేశంలో అక్కడక్కడ వున్న వైమానిక కేంద్రాలను ఆయా ప్రాంతాలకు చెందిన పాత్రికేయులు సందర్శించే అవకాశం ఇటీవల కల్పించడం జరిగింది.

అందులో భాగంగా హైదరాబాద్ నగరంలోని అయిదుగురు పాత్రికేయులను, బెంగుళూరు నుంచి వస్తోండు మంది పాత్రికేయులను పెద్దేంబరు 12,13 తేదీలలో దుండిగల్‌లోని అకాడమీని, హకీంపేటలోని వైమానిక కేంద్రాన్ని సందర్శించే అవకాశం కల్పించారు.

అకాడమీకి అప్పటి రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ 1967 అక్టోబరు 11న శంకుస్థాపన జరపగా, 1971 జనవరి 16న అప్పటి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

భారతీయ రక్షణ దళాల వైమానిక విభాగానికి సంబంధించిన శిక్షణ అన్నింటిని జోధ్‌పూర్‌లో వున్న ఫ్లయింగ్ కాలేజీ 1971 లోను, సాంకేతికరమైన పరిపాలనా వ్యవహారాలలో, లా జస్టిస్, అకౌంట్స్, మెటీరియాలజీ మొదలైన అంశాలలో శిక్షణ ఇస్తున్న అడ్మినిస్ట్రేటివ్ కాలేజీని కోయంబత్తూర్ నుంచి 1976 జనవరిలోను ఇక్కడికి తరలించారు. ఈ సంవత్సరాంతంలోగా బ్రాంచిక్ కంట్రోలు ఆఫీసర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చే కేంద్రాన్ని కూడా ఇక్కడ ప్రారంభిస్తారు.

అకాడమీలో విమాన చోదక శిక్షణతో పాటు, నావిక విమానయానం, ఆయుధాలు వాడడం, లాగోశిక పరిస్థితులు మున్నగు అంశాలతోపాటు, వైమానిక ప్రముఖుల జీవితచరిత్రలు, వారి అనుభవాలు, యుద్ధ తంత్రశాస్త్రం బోధించడం జరుగుతుంది.

ఆరు మాసాలపాటు ప్రాథమికవిమాన యాన శిక్షణముగిసిన తరువాత, వారి శక్తిసామర్థ్యాలను బట్టి మూడు తరగతులుగా విభజించడం జరుగుతుంది యుద్ధవిమానాలు నడిపే పైలట్‌గాను, హెలికాప్టర్ పైలట్‌గాను, ప్రయాణ విమానాల పైలట్‌గాను ఆ విభజన వుంటుంది.

మొదటి రెండు తరగతుల శిక్షణ వరుసగా ఎయిర్‌ఫోర్స్ అకాడమీలోను, హకీంపేట విమానాశ్రయంలోను, మూడవది బెంగుళూరు సమీపంలోవున్న ఎలహంకలోను ఇవ్వడం జరుగుతున్నది

యుద్ధ విమానాలు ముఖ్యంగా జెట్ విమానాలు నడపడానికి ప్రాథమికగా "కిరణ్", "ఇస్కార్" విమానాల ద్వారా శిక్షణ ఇస్తున్నారు. వాటిలో మొదటిది బెంగుళూరులోని విమానోత్పత్తి కర్మాగారంలో తయారు కాగా, రెండవది పోలెండునుంచి దిగుమతి చేసుకుంటున్నారు.

శిక్షణపొందేయువకులకు ఉదయం 5-30 నుంచి రాత్రి 9-00 గంటలవరకు మధ్యలో తగు విరామంతో, సమున్నత సాయిలో శిక్షణ ఇస్తున్నారు.

యుద్ధ తంత్రానికి సంబంధించిన ఏరోబాటిక్స్, వ్యూహరచన, భూమికి లతి సమీపంలోను, ఆకాశంలో కనబడని ఎత్తులోను, రాత్రింబవళ్ళు విమానం నడిపే పద్ధతులు నావికాదళానికి అనుబంధంగా వున్న విమానాలు నడపడంలోను, శత్రుస్థావరాలపై దాడిచేసే పద్ధతులపై శిక్షణ ఇస్తున్నారు

మన వైమానిక దళంలో శిక్షణకు అయ్యే ఖర్చు- ఇతర దేశాలతో పోల్చుకున్నప్పుడు అతి స్వల్పం యుద్ధతంత్ర రీత్యా మన దేశ లాగోశిక పరిస్థితులు, ప్రకృత్య విధానాలు, ఆర్థిక విధానాలకు అనుగుణంగా. ప్రాధాన్యత అనుసరించి శిక్షణ ఇచ్చు తీరించడం జరుగుతున్నది. అయితే శక్తి సామర్థ్యాలలోను, పాటవంలోను ఏ మాత్రం లోటు రాదు చైనా, అమెరికా, రష్యాల వంటి దేశాలలో అత్యాధునికంగా శిక్షణ ఇవ్వబడిన వైమానికదళ సభ్యులతో మనవారు ఏ మాత్రం తీసిపోరు కొన్ని అంశాలలో మనవారికి దీటుగా ఎవ్వరూ పాటిరారు అని అకాడమీ ఉన్నతాధికారి ఒకరు సగర్వంగా తెలియజేశారు.

ఎప్పటికప్పుడు మారిపోయే యుద్ధ తంత్రం అత్యాధునికమైన యుద్ధ విమానాలు నడపడం, ఆయుధాలను వినియోగించడంలో మనవారి కిస్తున్న శిక్షణ ముఖ్యమైనదని ఆయన పేర్కొన్నారు.

1971 లో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో మన వైమానికదళం చూపిన ప్రజ్ఞాపాటవాలు ప్రపంచంలో యుద్ధ విపణులను ఆశ్చర్యపరిచాయి. అత్యాధునికమైన పాక్ సోవిరీ జెట్ విమానాలను మన "వాట్" విమానాలు కూల్చిన విధం అత్యద్భుతం. విమాన శక్తికన్నా వైమానికుని ప్రజ్ఞాపాటవాలు, మేధకువ, సమయస్ఫూర్తి అతి ముఖ్యమని నిరూపణ జరిగింది.

ఆ పద్ధతిలోనే శిక్షణ యివ్వడం జరుగుతున్నదని ఆయన తెలియజేస్తూ "నిర్ణయం తీసుకొనడంలో ఒక్క క్షణం ఆలస్యమైనా, విమానం నష్టం, వైమానికుని నష్టం తప్పదు. అత్యవసరంగా దేశానికి నష్టం వాటిల్లుతుం'దని ఆయన చెప్పి ముగించారు. మనకు వున్న వనరులను గరిష్ఠస్థాయిలో ఉపయోగించుకొనడమే మన ప్రజ్ఞ అని ఆయన అన్నారు.

యుద్ధ సమయంలో అత్యావసరంగా ప్రత్యేక శిక్షణ పొందిన 20 మంది అధికారులు, 276 మంది వైమానికులు- ఆ యుద్ధంలో పాల్గొన్నారు వారిలో 2 మందికి గౌరవం గుర్తింపులు రాగా. ఇద్దరికి వీరచక్ర బిరుదులు లభించిన వారి అధికారులు చెప్పారు

అప్పటికన్నా. ఇప్పుడు శిక్షణస్థాయి ఎన్నోరెట్లు మెరుగు అయిందని వారు చెప్పారు.

మనదేశంలో వైమానికదళ శిక్షణ స్థాయి ప్రపంచ దేశాలన్నీ గుర్తించాయి. మిత్రదేశాలైన ఘనా, సూడాన్, కీన్యా, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్‌నుంచి ప్రత్యేక శిక్షణకై—ప్రతి సంవత్సరం వస్తున్నారు.

అకాడమీలోని వైమానిక సిబ్బందికి, తదితర ఉద్యోగులందరికి గృహవసతి కల్పించడం జరిగింది సిబ్బంది పిల్లలకు ప్రాథమిక, మాధ్యమిక విద్యాస్థాయివరకు పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయం-అక్కడ వున్నాయి ఎప్పుడినుంచో, కూరగాయల దుకాణాలు సహకార పద్ధతిలో నిర్వహిస్తున్నారు. బ్యాంకింగ్, తపాలాసౌకర్యం వుంది. ఒలింపిక్‌స్థాయిలో ఈతకొలను నిర్మాణంలో వుంది. ఆధునికమైన వినోదాలతో ఆడుపత్రి నిర్మాణం ఈ సంవత్సరాంతంలోగా పూర్తిఅవుతుంది. "మిస్టక్" పేరుతో ఒక సినిమా తీయబడుతుంది. గత 26 సంవత్సరాల కాలంలో వైమానికదళం ఉపయోగించిన అటు యుద్ధ విమానాలపేర్లు మొదటి అక్షరాలుకలిపి "MISTAK" పేరును పొందింది.

కేవలం ఏడు సంవత్సరాల కాలంలో ఈ ఎయిర్‌ఫోర్స్ అకాడమీ సర్వసమగ్రమైన శిక్షణకేంద్రంగా రూపురేఖలు దిద్దుకొనడం ముదావహం.



కేడెట్లకు నిరంతర వ్యాయామంపట్ల అకాడమీలో హెచ్చుగా శ్రద్ధచూపిస్తారు. విన్యాసాలుచేస్తున్న కేడెట్లను ఫొటోలో తిలకించవచ్చు.



వైమానిక శిక్షణ పొందుతున్న వారికి సాంకేతిక విషయాలపై శిక్షణ యిస్తున్న దృశ్యం



విమానం బయలుదేరేముందు అన్ని విధాల సక్రమ స్థితిలోవున్నదని రూఢిచేసుకోవడం ప్రయాణపు భద్రతకు ముఖ్యం. ఒక విమానాన్ని తనిఖీచేస్తున్న సాంకేతిక సిబ్బంది

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి
హైదరాబాద్

ఒకే ఛత్రచ్ఛాయలలోకి తీసుకురావాలన్న చిరకాల వాంఛతం ఈ అకాడమీ ఏర్పాటు వల్ల నెరవేరింది.

[illegible]

దాసు వామనరావు, రావూరి, పురాణం, భానుమతి, లత.....

[illegible] వ్యాసాంగంలో ప్రవీణులు: ఒక పేజీ

అణువులో అనంత విశ్వాన్ని దర్శించగలవారు మాత్రమే "ఫీచర్" వ్రాసి నెగ్గగలరు. అల్పవిషయంపై అనల్పంగా చర్చించగల చతురత వుండాలి తెలుగు దేశంలో అలాంటివారు ఎందరో వున్నారు. వారిలో కొందరి ఫీచర్ రచనలను అనుకరిస్తున్నాను నేటి పేరడీలో—

(కృష్ణా నదికి పుష్కరాలు వచ్చినపుడు ఒక్కొక్కరి కలం కదిలకలు ఎలా వుంటాయో ఊహించి ఈ పేరడీ వ్రాయడం జరిగింది)

రాలక్షేపం బఠాయిలు

పాతికేళ్ళ క్రితం దాసు వామనరావుగారి "కాలక్షేపం" శీర్షిక తెలుగు పాఠకులను యింతగానో అలరించింది. వామనరావు సాక్షి ఏకేక సంపదన్ మానిత యీదమాన జన మానవ వృత్తుల్లిబ్బాత్తి బుద్ధి దువ్వాసికి లే దొంటెలుమను, వా డొక రుంగు దరంబు ధాత్రికిని గానలుగాన్ పైలుబుగాపు వయోధులు గాపు ధారముల్.

"పేరాలటంకాల తీర్థ మాడించితి దక్షిణాదీశు ముఖ్యాలాలం" అని చెప్పుకున్న శ్రీవారుడు శృంగార ప్రదేశంలో నలువిధి చెప్పించిన నీతివాక్యం ఇది.

అర్థులకు దానం చెయ్యనివాడు భూమికి బరువుచేటు. నిజంగా భూమికి అదివులు, కొండలు, సముద్రాలు వానికంటే భారం కావేవు. మన దేశం కర్మక్షేత్రం కనుక దానధర్మాలు చేయండనే ప్రచారం ఎప్పుడు ఒక పండగ్గం, పన్నివేశం కల్పిస్తే కాని కొందరు చేయి వదలరు. కనుక తీర్థాలు, క్షార్థాలు కల్పించబడి వారికి పెడమీద కతులుగా వుంచబడినవి. ద్వాదశవర్షాలకొక మారైనా ఖండ జనమంతా పవిత్ర నదీ తీరాన పరస్పరం పలకరించుకుంటూ రసేది కూడా ఈ పుష్కరాల అంతర్యం కావచ్చు

కర్మణ్యా దేశంలో మూడ నమ్మకాలు అగ్ర సింహాసనం వుండడం సహజం. పుష్కర తీర్థానికి వచ్చిన ఒక బ్రాహ్మణుడు నదిలోకి స్నానానికి దిగుతూ తన రాగి చెంబును నది ఒడ్డున ఇసుకలో జాగ్రత్తగా నిక్షిప్తం చేశాడు. గుర్తుకోసం పైన ఒక ఇసుకతో లింగాకారాన్ని తయారు చేశాడు. ఆయన వీరశైవుడు కూడా: "అయ్యవారు చేశారు- మనమూ చెయ్యాల్సిందే" నని తీర్థానికి వచ్చిన వారంతా తమ ఇసుకతో లింగాకారాలను తయారుచేసి నదిలోకి దిగడం మొదలుపెట్టారు. వీరశైవుడు స్నానం ముగించి ఒడ్డుకు వచ్చేసరికి ఏముందిః వేల సంఖ్యలో చవలింగాలు నాపైక్కారించినై. తన రాగి చెంబు ఏ లింగంక్రింద వున్నదో గుర్తింపలేక పోయాడు. కేవలం ప్రజల వేలం పెర్రి వలన బంగారం లాంటి రాగి పాత్ర పోయింది....."

అషామాషీ పడగట్లు

అసలు పడగళ్ళకు, రావూరివారి పడగళ్ళకువ్యత్యాసవ్యత్యాసాల్లోపారావ్యంలేదు. ఇవి తరిగిపోని రుచిగల పడగన్లు. ఆనాడు "కృష్ణావత్రిక"లోఅందినమసాలాగుగ్గిళ్ళు. తర్వాత అవే "అషామాషీ" లోకి పరకాయ ప్రవేశం చేసినై. రెండు పుష్కరాలకుపైగా వ్రాస్తున్నా శ్రీరావూరు వెంకట సత్యనారాయణగారి పాళీ నిస్సులేరేందే గాని రవ్వంతైనా అరిగిపోలేదు. వారి సుస్థిత హాస్యధోరణి చిరులాస్యానికి ప్రాణదాత.

కొంప కొల్లేటి సంత....

"ముందుగా చెప్పివస్తేది తీరి. చెప్పకనే ఏగితే అతిథి తిథి అయినా కూడా ఆదరించడం గృహస్థు విధి"— అని మల్లినాథ సూరిగారు అంటే "తిరుగూ విధులూ ఏమోగాని ఈ అకాలపుష్కరం వాపాలిట అధిక మాసమై కూర్చుంది. సరిగంగ స్నానాలకోసం సకుటుంబంగా చుట్టపక్కాలంతా దిగితే కొంప కొల్లేటి సంతకాక ఏమౌతుంది?" అని వాపోయాడు బందులోకం ప్రాప్తించిన ఒక పెద్దమనిషి-

ఒక బ్రతక నేర్చినవాడు తీర్థంసాకుతో పిల్లామేకారోపహా ఒక గృహస్తుయింట తిష్ట వేశాట్ట. పిన్నిగారూ, బాబాయిగారూ అని వరసలు పెట్టి పిలుస్తుంటే, కాళ్ళు నంటే కాళ్ళులనని చాలామర్యాదచేశారట. విడిది దిగిన దంపతులు శ్రావణభాద్రపదాల దాపరతని లేలేసరికి కొంపగుండ్రైందిట. "తీర్థానికి వచ్చిన వారికి యింత ప్రసాదం పెట్టాపన్న తృప్తికంటె రుణభారం అధికమైందని" ఏంపిల్లాడాడు ఆ గేస్తు.

హనేవాడు.... మేసేవాడు....

పుష్కరం పర్వదినం కదా ప్రేత తృప్తి లోపం లర్వజులు విడుద్దామండే-పురోహితులు గిరికి పెరిగిపోగా, వాళ్ళంతా చెల్లెక్కి కూర్చున్నారట "కూసేవాడికి పని. మేసేవాడికి అయిదు ఇక్కువోవాల్సి వచ్చిందని ఒక మిత్రుడండే నాకు బోధపడింది కాదు. తర్వాత చెప్పాడు భావ్యం కూసేవాడండే మంత్రం చెప్పేవాడని, మేసేవాడండే భోక్త అని. పోనీ అంత కష్టంగా వుంటే మానెయ్యక పోయారా అంటే "పిన్న దేవతలు నక నక లాడతుటంటే! మళ్ళీ వస్తాండేళ్ళకు గదా! పాపం."అని జాలిని ప్రదర్శించాడు.

పుష్కరాలు- శుష్కప్రియాలు

ఎప్పుడూ ఉత్తరం వ్రాయని మా దూరపు బంధువొకాయన నన్ను తెగబొగిడేస్తూ ఉత్తరం వ్రాస్తే నా మనసు వెల్లువై పోయింది. ముగింపులో "పుష్కరాలలో పుష్కలంగా దొరుకుతాయి కనుక అరడజను విబూదివస్త్రం, వాడగు యజ్ఞోపవీతాలు, ధూపహారతి, కుందులజత-ద్రావణం, గంధపు చెక్క కొని వుంచితే తనకు తీరివపుడు వచ్చి తీసుకు వెళ్తానని ముక్కలు వ్రాశాడు. వా గుండె స్నానపట్టై పోయింది.

అత్తగారూ—భానుమతి

శ్రీమతి భానుమతి రామకృష్ణగారి అత్తగారి కథలు ఒక ఫీచర్ లాంటివే! వినోదాన్ని కలిగించే ఈ కథలు తెలుగునాట బాగా పాప్యులర్ అయినాయి. వీటి సాహిత్య స్థాయిని కొందరు పాహితీ వేత్తలు అతిగా ప్రశంసించారు. కాని, అది కేవలం ముఖ ప్రీతికి చేసిన పనే! (కథ క్లుప్తంగా ఇలా వుంటుంది.

అత్తగారూ — పుష్కరాలూ

నిద్రలేచి బాల్కనీలోనుంచి చూసేసరికి పెరట్లో ఒక ఇక్కచిక్కిన ఆవూ-హారతి వెళ్ళాంతో అత్తగారూ కన్పించారు దిగి వచ్చి ఆరాచేస్తే- "పుష్కర తీర్థంవాడు నది వొడ్డున గోదానమిస్తే రేపు దాని తోక పట్టుకుని తేలిగ్గా వైతరిణి దాటచ్చు. అందుకే యీ తతంగమంతా. పాపం మన తంగవేలు పూరంతా తిరిగి కొనుక్కొచ్చాడు అయిదు వందలు చొక్కకదూ?" అన్నారు అత్తగారు.

ఇది విని ఆదిలిపోవ్వా పైకి "దానాను బాలా చొక" అన్నాను

తంగవేలు అతి వినయంగా "పెద్దక్కగారి పక్కిన నిలబడి వున్నాడు. ఆవుకి పసుపూ కుంకుమా అలంకారం చెయ్యాలని అత్తగారి [illegible] అతడు



చూపుతో అత్తగారిని కుమ్మడానికి ప్రయత్నిస్తోంది. ఇంతలో మా పని కుర్రాడు రెడ్డి రావడంతో అత్తగారికి ఆ గండం తప్పింది

"దీనితోపాటు బంగారుకొమ్ము. పెండిగిట్టి కూడా దానం ఇవ్వాలి. లేకపోతే ఫలితం వుండదట" అన్నారు అత్తగారు.

"దానికేం భాగ్యం అలాగే ఇద్దాం" అన్నాను.

ఈ ఆవుని నదివొడ్డుకి చేర్చడం ఎట్లాగా అనేది పెద్ద సమస్య అసలే పోట్లగొడ్డులా కన్పిస్తోంది. పూరంతా తిర్థప్రజతో కిటకిటలాడిపోతోంది. జనంమీద విరుచుకుపడితే పుణ్యంమాట ఎట్లా వున్నా కాళవనాథాలు మాత్రం తప్పవు ఇంతలో నాకు మెరుపులాంటి ఆలోచన వచ్చింది. వెంటనే పైర్ స్టేషన్‌కి ఫోన్ చేసి విషయమంతా చెప్పి

[మిగతా III వ పేజీలో]

శ్రీ రమణ

శ్రీ రబీరాయ్

స్నేహలత వారు 1957నుంచి తెలుగు మధ్యప్రదేశ్‌లోని సిహోరాలో జరిగిన అఖిలభారత సోషలిస్టు పార్టీ మహాసభల సందర్భంగా డాక్టర్ రామమనోహర్ లోహియా మొట్టమొదటిసారిగా ఆమెను వారికి పరిచయం చేశారు ఆమెలో గొప్ప కళాకారిణి లక్షణాలు దాగి వున్నాయని తొలి పరిచయంలోనే అనిపించాయి. ఆమె సౌజన్యం, వ్యాఖ్యానం కొపియాడ దగినవి. అన్నిటికి మించి ఆమె గొప్పసంభాషణ చతురతను ప్రదర్శించేది ఒక రాజకీయ కార్యకర్తగా సోషలిస్టు ఉద్యమంలో పాలుపంచుకొంటివా, మానవతావాదిగా బారతావనిలోని ప్రజా సముదాయాన్ని పెదరికం నుంచి విముక్తిచేయడం పట్ల ఆమె ఎక్కువ శ్రద్ధ చూపేది.

వతాని. స్నేహలతకి ఆదర్శదాంపత్యం బహుదొడ్డది ఆయనలో ని ప్రశాంతత, ఆమెలోని మధురమైన అవగాహనల మేలు కలయిక వారిని ఆనందమయ దాంపత్యం నెరపే జంటగా తీర్చిదిద్దాయి.

మద్రాసులోని వారి గృహం సోషలిస్టు మిత్రుల, మానవతావాదుల, కళాకారుల త్రివేణీ సంగమంలాంటిది. డాక్టర్ లోహియా మిత్రులకు అది కూడలి

ఒకసారి సోషలిస్టువారి జాతీయ కార్యవర్గ సమావేశం కూడా మద్రాసులో అక్కడే జరిగింది సోషలిజంలోని మానవతావాదం, సమానత్వాలంటే ఆమె ప్రాణాలు విడిచేది. అందువల్లనే "హారిస్ టవర్డ్" రచించిన "లోహియా అండ్ అమెరికా" అనే ప్రఖ్యాత గ్రంథాన్ని పునర్ముద్రించే సమయంలో డాక్టర్ లోహియా ఆ బాధ్యతను ఆమెకు అప్పగించారు.

హారిస్ టవర్డ్ ఒకప్పుడు ప్రెసిడెంట్ కెనెడీ సలహాదారులలో ఒకరు. అమెరికాలో కొందరు డాక్టర్ లోహియాకు, ఆయన అదర్శాలకు తమ జీవితాలనే అంకితం చేసుకున్నవారున్నారు అలాంటి అభిమానుల కోవకు చెందినవాడే హారిస్ టవర్డ్. డాక్టర్ లోహియా అమెరికా పరిచయమును గురించి హారిస్ టవర్డ్ తన ప్రత్యేకమైన శైలిలో ఈ రచన కొనసాగించాడు. శైలిలోని ఆకర్షణ ఆమెను అంతగా ఆకట్టుకొని వుండవచ్చు అప్పటి సోషలిస్టుపార్టీకి విదేశీ వ్యవహారాల కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ లోహియా పెట్టుబడిదారీ విధానం కమ్యూనిజాల మేలు కలయిక ప్రాతిపదికగా ఆవిర్భవించనున్న వినూత్న వాగితికతను గురించి అనర్గళంగా ఉపన్యసించి అమెరికావారి మనస్సులో గొప్ప పందనం రేకెత్తించారు. ఆ గ్రంథం యాత్రా విశేషాలతో కూడిన ఒక నవలగా రూపురేఖలు దిద్దుకున్న కారణంగా ఆ పుస్తకాన్ని ప్రచురించే బాధ్యత ప్రత్యేకించి డాక్టర్ లోహియా ఆమెకు అప్పగించారు

పరిమాణంలోని నవీనత దృక్పథాన్ని, అందరావితన్నా అంత మొందించడానికి ఒక నూతన పంథాలో స్నేహలత పోరాటం సాగించింది ఇప్పుడు ఉపయోగించడం అవసరమనుకుంటాను. మానవ విలువలు, మానవ దృష్టిపైపు సమాజంలో పరిణామాన్ని తెచ్చేందుకు సినిమా కళను ఒక మహోన్నత సాధనంగా ప్రయోగించవచ్చునే సత్యాన్ని "సంస్కార్" అనే కన్నడ చిత్రంలో తన పాత్ర ద్వారా స్నేహలత రుజువుచేసిన విషయం ముంగు తరాల సంస్కర్తలు పదేపదే గుర్తుచేసుకోవలసిన విషయం.

ఆమె ఇహలోకయాత్ర చాలించిందన్న వాస్తవం నమ్మశక్యం కాకున్నా, వాస్తవం వాస్తవం కాకుండా పోదుకదా! అత్యయిక పరిస్థితి దినాలలో బెంగుళూరు జైలులో బంధించబడి, శ్రీమతి గాంధి నియంతృత్వ పాలనలో చిత్రహింసలకు గురయిన కారణంగా స్నేహలత మరణించింది. మానవ హక్కులను, ప్రజాస్వామ్యపు స్వేచ్ఛను పరిరక్షించడానికి ప్రాణాలొడ్డిన వీరవనితలో ఆమెను [illegible] "కాడి

శ్రీమతి స్నేహలతారెడ్డి

గట్టిన నిస్తేజపు జీవితం మనకు వద్దు; మంటలా మండుదాం మనం" అన్న డాక్టర్ లోహియా సూక్తికి అనుగుణంగా స్నేహలత చేసినట్టుగా ఆమె వున్నంతకాలం అమోఘంగా ప్రజ్వలించింది. నేటి యువరాలకి భవిష్యత్తులో కాంతిని ప్రసాదించడానికి తన గ్రంథమే బలంగా కాగలదనిపిస్తుంది. ఆ గ్రంథం యాత్రా విశేషాలతో కూడిన ఒక నవలగా రూపురేఖలు దిద్దుకున్న కారణంగా ఆ పుస్తకాన్ని ప్రచురిస్తే బాగుంటుందని కొందరు సలహా ఇచ్చారు. ఆమెను మానవతావాది అంటారు పరిగణిస్తారు.

కన్నుల్లో నుండి ఓ సముద్రాన్ని పోగొట్టుకొని
చుక్కలను కోల్పోయిన ఆకాశంలా మిగిలిపోయాను
నిర్మలంగా
సరాల్లోనుండి రక్తం అడవులకోసం గర్జిస్తోంది
మోళ్ళలోనుండి మోదుగుపూలను సృష్టించడానికి
కురియని మేఘాలు ఆకాశంలో ఉండడానికి వీల్లేదు
తరిమేస్తున్నాను గాలి కొరడాలతో

—రామా చంద్రమౌళి

'తిండికలిగితె కండ కలదోయ్, కండ కలవాడేను మనిషోయ్'

డాక్టర్ కె. హరీష్

బ్రిందెవ్వంటివే బకాసురుడి దగ్గరనుంచి కంటికి అగుపించిన "ఏమిదా" వరకు జీవనానికి ఏదీ ఆహారం లేకుండా బ్రతుకలేదు. అణుగారిన అన్నపానాలు తరుగుగానూ యుదాలుగానూ, చిత్రమైన అర్థాలుగానూ నిర్వచించే రాజకీయవేదాంతులు వున్నారు "తిండి కలిగితే కండకలదోయ్" అన్నాడు మహాకవి గురజాడ.

శరీరదార్ఢ్యం కలిగిన జాతి మాత్రమే ఆత్మ విశ్వాసంతో మనగలుగుతుంది. సహజబలానికి మాత్రమే కాక బుద్ధిబలానికి, మేధోవికాసానికి కూడా సమగ్రమైనఆహారంఅవసరమని నొక్కి చెబుతున్నారు శాస్త్రజ్ఞులు. పోషకాహారంలో పంపలన సంభవించే వ్యాధులకు అటవట్టు ఆసియా ఖండం.

యాంత్రిక నాగరికత వ్యక్తివెందినంతగా మానవత్వం వికాసం జరగలేదు. తిండిగింజలు ఎక్కువగా సముద్రాలలో పారలోసే దేశాలు కొన్నివుంటే పరిపడాతిండిలేక జనవృద్ధాల్లా ప్రజలు కొనసూపారలో బతుకుతున్నదేశాలు మరి కొన్ని వున్నాయి. షుమారు నూటికి దువ్వయిదుమంది రెండుపూట తిండికి నోచుకోని దేశం మనది. అసలి దావులు వార్తగా పేపరుకెక్కే అంతగజనియాంగా లేకపోవచ్చు. ఎల్లె ప్రాంతాలలో అరవై శాతం వ్యాధులు ఆహారలోపంవల్ల వచ్చినవిగా ఏ వైద్యుడ యినా అంచనా వేయగలుగుతాడు. ఆహార లోపానికి దారిద్ర్యం ప్రధాన కారణమైతె అజ్ఞానం, కొన్ని వదులుకోలేని నమ్మకాలు మరొక కారణంగా చెప్పవచ్చు. డాక్టర్ యిచ్చిన టానిక్కుని భక్తిగా సేవిస్తారు కాని, తాము తినుటనే ఆహారం పట్లమాత్రం ఏమాత్రం శ్రద్ధ వహించరు.

పథ్యాలైనా కోరగుడ్డు పిరెయలే ప్రాయశ్చిత్తంగా గంగిలో మునగక తప్పదని భావించేవారు మరికొందరు పాలు మొదలైన పుష్టికరమైన ఆహారం తినుకుంటే కడుపులో శిశువు బలంగా పెరిగి కాన్పు కష్టమవుతుందని భావించే గర్భిణీస్త్రీలు మరికొందరు. చిక్కటిపాలు పంచేవారు హాయిగుచుకోలేదని, ఎండగట్టి దాచ్చిన తుట్టా తప్పేవారు కొందరు మరికొందరికి అన్నం తెల్లగా, స్వచ్ఛంగా వుండే తప్ప నయించదు పాలిష్ చేసిన బియ్యంలో పోషక పదార్థాలను పోగొట్టుకున్న వ్యవహారం వీరికి వుండదు

పైన చెప్పినవన్నీ సంప్రదాయంగాపాటుకు పోయిన అలవాట్లకు కొన్ని ఉదాహరణలు మాత్రమే ఉదయింపూడు జెజవాపవందులో కన్పించిన పెద్దమనిషి రాత్రికి బొంబాయిలో హోటల్లో గుజరాతి భోజనం అరమాత్రమే అది సమగ్రమైన ఆహారం అవగిస్తూ వుంటుంది. ప్రపంచంలో చేపలను కప్పలను, పీతలను, వత్తలను, రొయ్యలను పాములను భుజించేవారు వున్నారు. అలాగే కందమూలాలను, కాయాకనువున సేవించి కడుపు నింపుకునే వారూ వున్నారు.

భుజించిన ఆహారం ఏదయినప్పటికి, జీర్ణాశయం దాన్ని హంపలా విడగొట్టి అణురూపంలో స్వీకరిస్తుంది, పంచలాది రూపాంతరాలున్న ఆహార పదార్థాలను అయిదు ప్రధాన భాగాలుగా విభజించవచ్చు. అవి పిండిపదార్థాలు, క్రొవ్వులు, మాంసకృత్తులు, విటమిన్లు, అకిజ లవణాలు.

వీటిలో పిండిపదార్థాలు కొవ్వులు శరీరంలో ఇంధనంగా మారి తాము మండి మనిషికి శక్తిని యిస్తాయి మాంసకృత్తులు శరీరవిర్మాణానికి ఇటుకల్లా తోడ్పడతాయి. దారుణ్యానికి పెరుగుదలకు, రోగనిరోధకశక్తికి అకిజ అత్యవసరం

ఇక శరీరంలో విరంతర రసాయనిక కార్యకలాపాలకు అత్యవసరమైన సేంద్రియ పదార్థాలు విటమిన్లు అనిజాలు. తినుకున్నది ఏ ఆహారమైనా ఈ అయిదు పదార్థాలు. ఇంతో అంతో వుండవచ్చు. అయితే ఇవి తగుపాళ్ళలో వున్నప్పుడు మాత్రమే అది సమగ్రమైన ఆహారం అవుతుంది. ఇంతకీ ఆ తగుపాళ్ళు ఎంత అనేగదా మీ సందేహం.

ఆరోగ్య చంద్రిక

పోషకాహార లోపంవలన సంభవించే దుష్ఫలితాలు

ఆహారం అసలే తీసుకోకుండా కొన్ని వారాలు మించి మనిషి బ్రతుకలేడన్న విషయం అందరూ ఎరిగినదే అయితే తీసుకున్న ఆహారంలో కొన్ని పోషకపదార్థాలు లోపించినపుడు వలితాలు వెంటనే కన్పించక పోవచ్చు. దాదాపుకింద చెప్పిన వ్యాధులు వ్యాపించి శరీరాన్ని బలహీనంచేసి క్రమేణా రోగగ్రస్తం చేస్తాయి. పెట్రోలును రీబర్లలో కొలిచినట్టు, ఆహారం యిచ్చే శక్తిని కేలరీలు అంటారు. మనిషి నిద్రిస్తున్నా కూర్చుని వేరు పని చేసినా, కొన్ని కేలరీల శక్తి అవసరమవుతుంది. అంటే మనిషి ఏ అవస్థలో వున్నా, ఎంతో కొంత శక్తి ఖర్చవుతుంటుంది. ఒక మనిషి శరీరానికి కావలసిన కేలరీల ప్రమాణం అతని వృత్తిని బట్టి శారీరక శ్రమనుబట్టి, దేహదారుఢ్యాన్నిబట్టి, వయసును బట్టి వుంటుంది. అలాగే స్త్రీ పురుషులకు అవసరమైన కేలరీల ప్రమాణంలో కూడా భేదం వుంటుంది. తినుకున్న ఆహారంలో అవసరమైన కేలరీలు అందకపోతే శరీరం నీరసించిపోతుంది. పనిలో వుత్సాహం, నైపుణ్యం కొరవడతాయి ఆరోగ్యవంతుడిలో కన్పించే కాంతి తేజస్సు కోల్పోతాడు. ఆహారంలో పిండి పదార్థాలు, కొవ్వులు వలన ప్రధానంగా ఈ కేలరీలు సమకూరితాయి. ఆహారంలో మాంసకృత్తులు లోపిస్తే పెరుగుదల సక్రమంగా వుండదు సరొదుకశక్తిని కోల్పోయి ఎదే పదే అంటువ్యాధులకు లోనయ్యే అవకాశం ఎక్కువగా వుంటుంది. పనిపాపలో ఈ ప్రొటీన్ కేలరీల లోపంవల్ల సంభవించే వ్యాధినే "కంజు వ్యాధి" (క్వాషియార్కర్) అంటారు.

స్వల్పదాయ వర్గాలలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. వ్యాధికి లోనైన శిశువుకు వయసుకుతగ్గ ఎత్తు బరువు వుండదు జుట్టు రాగి రంగులోకి మారి పలుచబడి రాలిపోతుంది ముఖానికి వీరుచేరి మెరుపువస్తుంది. క్రమంగా వీరు వొళ్ళంతా వ్యాపించి వాపుగా మారుతుంది. బానకడుపు, వీరు కిమ్మి నిగనిగలాడుతున్న కాళ్ళు, చేతులు, గడుకుదేలి మచ్చలు దారిన దర్మం, మంద గొండితనం, ఆకలి కోల్పోవటం విరేచనాలు, ఈ వ్యాధికి మిగతా లక్షణాలు ఏటా లక్షిలాది పసిపాపలు, తుపానులో పిట్టల్లా రాలిపోతున్నారు ఈ వ్యాధితో. స్పష్టమైన లక్షణాలు. ఏపీకన్పించనప్పటికి, అయిదు సంవత్సరాలలోపు పిల్లలకు సరయిన ప్రొటీన్లతో కూడిన ఆహారంలేకపోతే మేధాశక్తిలో పిస్తుందని అభిప్రాయపడిన నిర్ధారణవుంది శారీరక, మానసిక శక్తిని కోల్పోయిన ఈ పాపలే రేపటి భావిపౌరులని వూహించుకుంటే ఎవ లేని బాధకలుగుతుంది పోషకాహార లోపం వలన సంభవించే మరొక ప్రధానమైన వ్యాధి రక్తహీనత. శరీరంలో రక్తకణాలు నాలుగు నెలల కొకసారి నశిస్తూ, కొత్తకణాలు పుట్టిస్తూ వుంటాయి. ఈ రక్తకణాల ఉత్పత్తికి ఆహారంలో ప్రొటీన్లు, ఇనుము మొదలైన ధాతువులు, బి. సి విటమిన్లు అత్యవసరం. వీటిలో ఏ ఒక్కటి లోపించినా పాండు రోగం (ఎనీమియా) సంభవిస్తుంది. పునాదిలేని భవనంలా రక్తహీనత అనేక దుష్ఫలితాలకు దారితీస్తుంది

ప్రపంచంలో అందుల శాతం అత్యధికంగావున్న దేశంమనది దీనికి ప్రధానకారణం ఎనీకనంలో "ఎ" విటమిన్ లోపించటం ఈ విటమిన్ లోపం వలన కంటిలోని తెల్లని భాగం కాంతి విహీనమవుతుంది. మనకవేద్యులు దీన్ని చూపు అందకపోవటం ఈవ్యాధికి మొదటిలక్షణం. క్రమేణా ఈ లోపం కంటిలోని సున్నితమైన పొరలకు వ్యాపించి అంధత్వానికి దారి తీస్తుంది

పోషకాహారలోపం వలన కన్పించే మరో ప్రధానమైన వ్యాధి రికెట్సు. కాల్షియం డి విటమిన్ లోపించటంవలన ఈ వ్యాధి సంభవిస్తుంది. ఎముకలలో ఎదుగుదల లోపించి వైకల్యం ఏర్పడుతుంది ముందుకు వచ్చిన ఎదురు రొమ్ము, బానపొట్ట, సొట్టకాళ్లు, వుల్లల్లా మెలికలు తిరిగిన కాళ్లు, గం పల్లలను మనం తరచు చూస్తూనే వుంటాం.

అనేక విటమిన్ల సముదాయాన్ని "బి" కాంప్లెక్సు అంటారు. దీనిలో భాగాలను B1, B2 B6, B12 ఇలా పిలుస్తారు. ఈ విటమిన్ లోపం వల్ల పెరుగుదల లేకపోవడం, ఆకలి మందగించడం, నరాల జబ్బులు, నంజు వ్యాధి, గుండెజబ్బు సంభవించవచ్చు. నాలుకవాపు, పేదాల అంచుల ఎగుళ్ళు, చర్మం, పొట్టురాలడం, చర్మం కాంతిహీనమై, రాగిరంగు పొడలు వ్యాపించటం, విరేచనాలు, మానసికంగా కుంగిపోవటం శక్తిహీనత కాళ్ళు చేతులు మంటలు మొదలగు దుష్ఫలితాలు సంభవిస్తాయి.

'సి' విటమిన లోపంవల్ల చిగుళ్ళ ఆరోగ్యాన్ని కోల్పోతాయి, శరీరాభివృద్ధి నిర్మాణానికి ఈ విటమిన్ అత్యవసరం 'కె' విటమిన్ లోపంవల్ల రక్తం గడ్డకట్టడంలో అవసరతక లెర్పరుతాయి. రక్తకణాల ఉత్పత్తికి యినుము, ఎముకల ఎదుగుదలకు కాల్షియం అవసరం. అలాగే ఫోలిక్ ధాతువు లోపంవలన దంతవ్యాధులు. ఐడిన్ లోపంవల్ల థైరాయిడ్ వ్యాధులు సంభవిస్తాయి. (ఆహార పదార్థాల్లో పోషక శక్తిని గురించి, ఆరోగ్యాన్ని యిచ్చే సమగ్రమైన ఆహారం గురించి వచ్చే వారం తెలుసుకుందాం)

సీరియల్
సీత కలలు
పి.వి.యస్. అచ్యుతవల్లి

(గత ఆదివారం తరువాయి)

3

"అబ్బ! చేయి మరీ అంత గట్టిగా పట్టుకుంటాడేమిటి! అగ్నికి ప్రదక్షిణం చేసేప్పుడు! చేయి అతని చేతిలో నలిగిపోతోంది.

"అబ్బ! నవ్వుతున్నాడే! చిలిపిగా! ఇప్పుడు ధైర్యం వచ్చిందన్నమాట! పరవాలేదు".

"అమ్మో! రాత్రికే ముహూర్తంట! అప్పుడే అంత తొందర ఎందుకూ? తనతో మాట్లాడాలని తహతహగా వుండీవుండుంది.

ఊహలు గుసగుసగా సీత మనసు, శరీరం పరవశింపచేశాయి. ఒకప్పుడు మహా సరికి అవునా అనుకుంటుంది తనలేదు మధురగాయని అవునా అనుకుంది. అసలేదు ఎం. ఎ. ప్యాసయి ఉద్యోగపి హోదాలో వుండాలనుకుంది ఆ కోరిక తీర్చుకోనీయకుండా పెళ్లి చేశారు ఏమో! అతనేమంటాడో!

రాత్రిపదిహారేళ్ళు ఇంకా నిండని పసిదీ బొమ్మకి! మోకాలి మడతవరకూ రెండు పవరాలు పెట్టి జడవేసి పట్టుగా పూలకుట్టారు తెల్లని జరిదీర జరదకి సీత గదిలోకి వచ్చేవరికి రామయ్య ముచ్చెమటలుపోశాయి. అసలే బక్కగా వుంటాడు అందులో శోభనం పెళ్ళికొడుకు వేషంలో ఎల్చని తెల్లని లాల్చీ వేసుకుంటే ముళ్లల ఎత్తుగావుండి కొంగిలా వున్నాడు.

సీతకు సినిమా హీరోలు జ్ఞాపకానికి వచ్చారు చక్కగా, పచ్చగా, పొడుగ్గా దృఢంగా వుంటారు సినిమా హీరోలు పందిరిమంచానికి పూలహారాలు వ్రేలాడుగుతాయి చంద్రుణ్ణి చూస్తూ ఇద్దరూ

జరిగిన కథ:

ఎస్.ఎస్.ఎల్.సి. చదివిన సీతకు ఎం ఏ చదివి లెక్చరర్ ఉద్యోగం చేయాలని కోరిక అయితే సీత తల్లి తండ్రులు ఆ మెకు వివాహం చేయాలనుకొంటారు. ఎల్.టి సిగా పనిచేస్తున్న రామంతో ఆమె వివాహం కూడా నిశ్చయం చేస్తారు. పెళ్లి రోజు దగ్గరకొస్తుంది ఇల్లంతా చుట్టాలతో నిండిపోతుంది. కాబోయే భర్త గురించి సీత కలలుకంటుంది.

—ఇక చదవండి

వుంది ఏమిటో సిగ్గు! లేచుకు! సీతకు కళ్ళమీదకు నిద్రముంచుకువస్తోంది. కాని, గదిలో ఒక్కటే పెద్ద పట్టెమంచం వేశారు. పెద్ద పడిన తీర్చుకున్న రెండు తలగడలూ, డబ్బలపై వేశారు క్రీడి తవసి పరిచివుంది. సీతకు చిలిబిలి చిలిబిలి కాస్త లాక్కువచ్చాయి నెమ్మదిగా తలుపు పట్టు నుంచి కదిలి లచిపిడిపడు వచ్చింది

"ఇలారా!" అన్నాడు రామం. గొంతులో ఏదో గుగురమన్నట్టంది. తలెత్తి ఓరగా చూసింది ఎరిదయింగా నవ్వాడు. అమ్మయ్య. రామం నవ్వితే బాగానే వుంటాడు పళ్ళు తళతళలాడతాయి. కళ్ళు దగదగ మెరుస్తాయి

"రా సీతా! ఎం తియమా!" అన్నాడు మంచం దిగకుండానే!

"కాళ్లు లాగుతున్నాయి!" అంది సీత.

"మరి అంత సేపు వించున్నావు?" మృదువుగా చేయిపట్టి తీసుకు వచ్చాడు.

"అబ్బ! ఇంకేం! సంగీతం. నృత్యం. చదువు. అంటం, అన్ని వున్నాయన్న మాట అమ్మాయిగారికి!"

"అసలు నేను కాలేజీలో చేరదామను కున్నాను."

"చేరలేకపోయావా!"

"మరి మీ కిష్టమవుతో కాదో!"

"నా కిష్టం లేకుంటే ఇంక చదివావా?"

"మా మామ్మ చెప్పింది పెళ్ళి అయి నాక అతనికి పరవగా వుంటే చదువుకో వచ్చునని"

"మనకి కుదిరదు సీతా....." అన్నాడు రామం

"నేను యం, ఎ. దాకా చదివాలని వుంది మా స్నేహితురాళ్ళలో పందెం వేశాను చదివితీరతానని."

"మరి మీ నాన్నగారితో చెప్పలేక పోయావా!"

"ఏమని?

"నేను యం. ఎ. వ్యామ అయితే కాని పెళ్ళి చేసుకోను అని.

"చెప్పాను...." అంది సీత

"మరి ఎందుకు పెళ్ళి చేసేశారు?"

"మీరు చేసుకుంటానన్నారు కదావి!"

"నేను చేసుకోకపోతే?"

"నన్ను కాలేజీలో జేర్పించుదురు"

నేను కాకపోతే ఇంకో తలకుమానిన వాడికెంకిలయినా ఇచ్చివేద్దురు. పెద్దవాళ్ళకి పెళ్ళిచేయాలని ముద్దిపుట్టినాక ఇంకా పాయకుంటారేంటావా!"

"పోనిలెండి! ఎల్లాగో జరిగి పోయింది కదా! మరి మీరు మావాన్నతో చెప్పండి. మీ అమ్మాయిని కాలేజీలో చేర్పించమని!"

"బాగానే వుంది. ఆ మాత్రం దానికి పెళ్ళెందుకు చేసుకున్నావు! అని అడగరా?

"అయితే, మనం హైదరాబాదులో సంసారం పెట్టాక కాలేజీలో చేరనా!"

"చూద్దాం లే! అన్నీకుదరాలికదా!"

"ఓ! పట్టుచీరలు ఎవరు కొన్నారు?"

"ఏం! చదువు అయింది. ఇంక భార్య హోదాలో ఆలాలు మొదలుపెట్టావా! అప్పుడే!"

"అప్పుడే ఏమిటండీ! నాకప్పుడే మిమ్మల్ని నేను పుట్టినప్పటినుంచి చూస్తున్నట్లు, మాట్లాడుతున్నట్లు అనిపించసాగింది"

"నిజంగానా! అన్నాడు రామం నిజమే అంది సీత, దగ్గరికి తీసుకున్నాడు.

ఆకు సంపెంగపువ్వు గుప్పెడులో ఘుమఘుమలాడినట్టు అతని పరిమళం సీత ఒడిగిపోయింది సీత

4

"చిన్నపిల్ల నాయనా! అదింకా సంసారం అది స్వంతంగా నిర్వహించుకుతగలేదు." అన్నాడు సీత తల్లి తండ్రులు, బామ్మ.

"పరవాలేదండీ! నాకు వోలలు అన్నం పడటంలేదు" అన్నాడు రామం సీత పెళ్ళయి రెండు నెలలకే హైదరాబాదు కాపురమురాక అయింది.

"అంతా బదాయి: నాలుగేళ్ళాయి ఉద్యోగం చేస్తున్నాడు ఇన్నాళ్ళు హోటళ్ళ అన్నం పడగలేంది, ఇప్పుడు హఠాత్తుగా కొత్త ఎమి వచ్చింది?" అంది బిడ్డతో నవ్వుతూ సీత.

"అబ్బబ్బబ్బ! నీకు మటుకు ఎప్పుడు హైదరాబాదులో కాపురం వుందామా అని తహతహగాలేదూ!" అంటూ రొక్కించాడు రామం.

"పోండి!" అంది సిగ్గుగా.

"ఇంకెక్కడికి వెళ్ళగలను? కాశీకి పోతానంటే బ్రహ్మమాలి బామాలి మరీ కట్టబెట్టాడు నిన్ను! అగ్నిసాక్షిగా ప్రమాణం చేశాను. ఇంకేలా వదిలి పెట్టగలనమా!" అన్నాడు రామం.

మహానగరంలో సీత సంసారం మొదలైంది సీత ఆడపడుచు కొడుకు, తాతగారి కొడుకు కూడా రామం ఇంట్లోవేవుంటున్నారు ఇద్దరు వాతకేవి ఎక్కువన్న యువకులు. అనదాపి యూనివర్శిటీలో ఎం ఏ. చదువుతున్నారు. తర్కికి ఏదో చిన్న ఉద్యోగం వుంది. ఉద్యోగం చేస్తూ నైటు కాలేజీలో చదువుకొంటున్నాడు. ఒక గది. వంటల్లు, చిన్న బాత్ యాము. వెస్టిక్ రెట్రీనికి చిక్కుడవల్లిలో 120 రూపాయలు అద్దె ఇస్తున్నారు.

తర్క అనదాపి పేయింగ్ గెస్టులు. ముందు గది విశాలమైనదే! గదిమధ్యగా కర్టెన్ కట్టి చిన్నప్రయివేటు రూంలు మార్చారు రామం. అక్కడొక [illegible] తన టాయిలెట్ [illegible] సీత. పడ్డెయి [illegible] మంచం క్రింద రెండు ట్రంకుపెట్టెలు ఒకటి రామాదిది, ఒకటి సీతది. ఉదయానే లేవటం కాపిలు తాగటం, మువాళ్ళకి స్నానాలు అయిన తర్వాత మళ్ళీ కాపిలు ఇవ్వటం తొమ్మిదియ్యేవరికి ఏదో ఒకకూర తరతో అన్నం అయిందనిపించి వాళ్ళకి టోపనాలు పెట్టేయటం. వాళ్ళు ముగ్గురూ బయటకు వెళ్ళిపోగానే తన ఇల్లని వుతుక్కోవటం, మళ్ళీ పాయంకాలం వంట్రయిత్నం చేయటం. నుంచాత రెండు మూడుసార్లు వాళ్ళాయనతో మాట్లాడుతుంటే సీతవాళ్ళ ఇంటికి వచ్చింది.

(సశేషం)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు రహదారులు మరియు భవనముల శాఖ

పెనోరు నంబరు:—1075 నెల్లూరు సర్కిలు:—నెల్లూరు

చిన్న టెండరు నోటీసు నంబరు 16/77—78 తేదీ 28-9-77

నీలు చేసిన పెండ్లు లమినమ్ కంట్రాక్టు పద్ధతిపై నెల్లూరు రహదారులు మరియు భవనముల శాఖ. నెల్లూరు సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరువారిచే ఈ క్రింద ఉదహరించిన పనులకు ఎదురుగా సూచించిన ప్రకారము రిజిస్టరైన కంట్రాక్టర్ల నుండితేది 28-9-77 మధ్యాహ్నము 3 గంటల వరకు కార్యాలయములో తీసుకోబడును. అదే రోజు మధ్యాహ్నము 3.30 గంటలకు (ఐ.ఎస్.టి) నెల్లూరు వారి సూపరింటెండింగు ఇంజనీరువారిచేగాని వారి ద్వారా అధికారము పొందిన వారిచేగాని తెరవబడును. అర్హతగల టెండరు పత్రములు మాత్రమే పరిగణింపబడవు.

టెండరు పెడ్యూలు కొరువారు తాము వీనిలు పనులకు సరియగు క్లాసులో కంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రజాపనుల శాఖలో రిజిస్టరైనట్లు దాఖలా చూపవలయును.

పని సంఖ్య	పనియొక్క పేరు	ప్రథమ దరావత్తు సొమ్ము: టెండరు ఫారం వెల	టెండరు దరావత్తు సొమ్ము: బ్యాంకు గ్యారంటీ ద్వారా	టెండరు పెట్టుటకు కాలపరిమితి	టెండరు పెట్టుటకు కాలపరిమితి	పని పూర్తి చేయుటకు కాలపరిమితి	టెండరు పెట్టుటకు అర్హత
		రు.	రు.		రు.		
1.	పొదిలి – నందవరం రోడ్డు కి మీ 71/00 నుండి 77-00 వరకు ప్రత్యేక మరమత్తులు చేయుట	1650/-	1100/-	నెల్లూరు	103-00	6 నెలలు	I నుండి III
2.	ధర్శి – అద్దంకి రోడ్డు కి మీ. 18-40 నుండి 22-40 వరకు ప్రత్యేక మరామత్తులు చేయుట	2700/-	1800/-	ఒంగోలు	103-00	6 నెలలు	I నుండి III
3.	దర్శి – అద్దంకి రోడ్డు కి. మీ. 22-40 నుండి 26-40 వరకు ప్రత్యేకము మరామత్తులు చేయుట	2700/-	1800/-	ఒంగోలు	103-00	6 నెలలు	I నుండి III
4	ఒంగోలు – నంద్యాల రోడ్డు కి మీ. 11-00 నుండి 81-70 వరకు ప్రత్యేకము మరామత్తులు చేయుట	1800/-	1200/-	ఒంగోలు	103-00	6 నెలలు	I నుండి III
5.	మద్రాసు-కలకత్తా రోడు మైలు 114/3 వద్దనున్న బ్రిడ్జి పునర్నిర్మాణము	5400/-	3,604/-	నేవసల్ హైవేస్ గూడూరు	103-00	4 నెలలు	I నుండి III
6	మద్రాసు – కలకత్తా రోడ్డు మైలు 80/3 వద్దనున్న బ్రిడ్జికి అప్రోచ్ రోడ్లు వేయుట	3000/-	2,000/-	నేవసల్ హైవేస్ గూడూరు	103-00	4 నెలలు	I నుండి III
7.	కర్నూలు – గుంటూరు రోడ్డు కి మీ 148-00 నుండి 182-00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట	3000/-	2000/-	ఒంగోలు	103-00	6 నెలలు	I నుండి III
8	కొమరోలు- సింగరపల్లి రోడ్డు కి.మీ. 0-00 నుండి 7-00 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట	3000/-	2000/-	ఒంగోలు	103-00	6 నెలలు	I నుండి III
9.	వెన్నవారిపేట – తోకవల్లి రోడ్డు కి. మీ. 31-40 నుండి 43-00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట	2100/-	1400/-	ఒంగోలు	103-00	6 నెలలు	I నుండి III
10	నెల్లూరు బజారు – బాంబే రోడ్డు కి. మీ 66 నుండి 72-00 వరకు ప్రత్యేక మరమ్మతులు	2400/-	1800/-	నెల్లూరు	103-00	7 నెలలు	I నుండి III

టెండరు పెడ్యూలు కోరువారు పెడ్యూలు కొరకు సూపరింటెండింగు ఇంజనీరు రహదారులు మరియు భవనముల శాఖ, నెల్లూరు సర్కిలువారికి 15-10-77 సాయంత్రము 5 గంటల లోగా చేరునట్లు దరఖాస్తులు పంపవలెను. దరఖాస్తులతో పెడ్యూలు అందు తరువాత కాలములో సూచించిన విధముగా ఆ ఎనికి పంపబడించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రహదారులు మరియు భవనముల శాఖ వారి భాగానికి 882 పి. డబ్లు. ఆఫర్ రెమిటెన్సీ పిని ఎడ్డునకు ఏ గవర్నమెంటు ట్రెజరీలోనైనా జమచేసి చలానా జతచేసి పంపవలెను. టెండరు పెడ్యూలు విడు ఏ పరిస్థితులయందును వాపసు యివ్వబడదు.

పైన ఉదహరించిన ప్రకారము ప్రథమ దరావత్తునొమ్ము పనిని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరురహదార్లు మరియు భవనములశాఖ వారిశాఖలో "843 పనిలు డిపాజిట్సు-I రెవెన్యూ డిపాజిట్లకు చెల్లించిన చలానాల పద్దు పెండరుతో జతపరచవలెను. అట్లు ప్రథమ దరావత్తు సొమ్ము చెల్లించిన చలానాలు జతపరచలేని పెండర్లు పరిగణింపబడవు. బ్యాంకు గ్యారంటీ దాఖలా జతపరచలేని పక్షాలు అ మొత్తము కూడా చలానాగా కట్టి పెండరులో జతపరచవలయును. అదాయపు పన్ను శాఖ వారిచే పరిశీలింపబడిన పూర్తి పన్ను చెల్లించిన దాఖలా వర్తి పికేటును పెండరుతో జతపరచవలయును. ప్రథమ ధరావత్తు సొమ్ము రు 10,000/- పంచిన మొత్తమునకు చలానా బదులు బ్యాంకు గ్యారంటీ ఇచ్చుటకు అనుమతింపబడినది.

పెండరు పెడ్యూలు తేది 22-10-77 నుండి 24-10-77వరకు పైన ఉదహరించిన పనులకు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయమునుండి ఆఫీసు పనిచేయు కాలపరిమితులలో పొందవలెను. పోస్టుద్వారా పెండరు పెడ్యూలులు పంపబడవు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము నందుకు స్వయముగా వచ్చి తీసుకొనవలెను.

సూపరింటెండింగు ఇంజనీరు ఏ పెండర్లనైనను లేదా మొత్తం పెండర్లనైననూ ఏకారణము తెలుపకయే తిరస్కరించు అధికారము కల్గియున్నారు.

యస్. గోవిందస్వామి,
సూపరింటెండింగు ఇంజనీరు,
ప్రజాపనులు రహదారులు మరియు భవనముల శాఖ,
నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

రాశిఫలం

9-10-77 మొదలు 15-10-77 వరకు

గ్రహస్థితి: మిథునంలో గురువు; శుక్రుడు 12వ తేదీ రాత్రి 1.00 గంటవరకు మిథునంలో, తరువాత కర్కాటకంలో; సింహంలో శని; శుక్రుడు 11వ తేదీ రాత్రి 2-00 గంటల వరకు సింహంలో తరువాత కన్యలో; కన్యలో సూర్య, బుధ, రాహువులు; మీనంలో కేతువు; చంద్రుడు సింహ, కన్య, తుల, వృశ్చికాలలో.

పేరుతగ్గవన్నూ నూనె ధరలు ఈ వారమంతా తేడాగా వుంటవి

10వ తేది ఉదయం 5-00 పైన, 6-30 లోగా జన్మించిన శిశువులు ప్రజ్ఞ వుండిన్నీ రాణించరు. సుఖపడలేరు.

మేషం: (అశ్వని, భరణి, కృత్తిక, 1 వ పాదం)

తృప్తిగా నిర్వహిద్దామనుకొన్న పనులలో అసంతృప్తి, విసుగు కలుగుతవి. మీరు ఉపయోగించే సాధనాలు చిక్కులు పెట్టవచ్చు. వాటిని తిరిగి సరిదిద్దుకోడానికి విలు కలుగదు. సర్కారుకు చెల్లించవలసిన పన్నులు మొదలైన వాటి పంపంలో నివాదాలు వస్తవి. మనస్సు దైవకార్యాల మీద ఎక్కువ శ్రద్ధ చూపుతుంది 13, 14 తేదీలలో ఆనారోగ్యం. వృత్తిలో పనదాయం.

వృషభం: కృత్తిక 2, 3, 4, రోహిణి మృగశిర 1, 2 పా

మీరు చేపట్టిన పనులకు అవసరమయిన ఎనపు మొత్తాలు సమయంలో సమకూరి పేమోనన్న భయం కలుగుతుంది. వృత్తి వ్యాపారాలలో మీతో చేరుతామన్నవారు మీతో చేరరు. కుటుంబంలో ఉత్సాహంతో సకార్యాలు జరుగుతవి ఉద్యోగంలో బాధ్యతలు భారం యెక్కువ అవుతవి. ఆస్తి కొనేందుకు ప్రయత్నిస్తారు. నగలు కొంటారు. ఈ రాశి విద్యార్థులు గొప్ప విజయం పొందుతారు. 14,16 తేదీలలో ముందు మొదలైన వాటివల్ల బాధలు: నగలు కొంటారు.

మిథునం: మృగశిర 3,4పా; ఆర్ద్ర పునర్వసు 1,2,3 పా

మనస్సుకు ప్రశాంతత కలుగుతుంది ఏవో స్వభావంగల వారు మీ చర్చిస్తారు. మీ పనులు మీరు చేస్తారు. ఉద్యోగ వ్యాపారాలలో ఆదాయం బాగా వుంటుంది. ఉద్యోగంలో వృద్ధి స్థానం మార్పు వుంటవి వస్తవి ప్రతివారం లేకుండా పంపుకోర్టులు నిర్వహిస్తారు అందువల్ల మీకు మనస్సుపై తృప్తి ఉంటుంది. నెలలో బలహీనత వస్తుంది. తలనొప్పి వంటి బాధిస్తున్న వస్తవి. 12, 13 తేదీలలో త్రివ్వట దినహాని.

కర్కాటకం: (పునర్వసు 4 పా) పుష్యమి, ఆశ్లేష.

ఎప్పుడు ప్రాముఖ్యమివ్వటంతా, గౌరవ మర్యాదలనే ప్రధానంగా ఆలోచిస్తారు. వంశంలో గౌరవం పెంచుకొంటారు. డబ్బు సంపాదించుకొంటారు బంధుల బాధ్యతలు భయభక్తులతో నిర్వర్తించుకొంటారు మీ ధనం ఖర్చుకొని మీకు పనిచేసే వారు మిమ్మల్ని మోసంచేసేటట్లు కనిపిస్తుంది వ్యాపార, ఉద్యోగాలలో శ్రమ యెక్కువ అవుతుంది. 11, 12 తేదీలలో వ్యవహారాలు; ప్రయాణాలు

సింహం: (మఘ, పుబ్బ, ఉత్తర 1 పా.)

శ్రమవహించి, హోదా కాపాడుకొంటారు మీరు నిర్వహిస్తూ వున్న వ్యవహారాలలో విజయం సమకూరుతుంది ప్రస్తుతంగా ప్రశంసలు పొందుతారు వృత్తి, వ్యాపారాలలో మంచి సలహాలతో చాలా మందికి సహాయం చేస్తారు. కుటుంబానికి పెద్ద మొత్తాలలో డబ్బు వస్తుంది సూటి మాటలతో వాటివారిలో పలుకుబడి సంపాదించుకొంటారు. ఉద్యోగంలో హోదా పెరుగుతుంది. 10, 11 తేదీలలో ఆలోచారం చేలాయింపు; కుటుంబకార్యాల అనుకూలత.

కన్య: ఉత్తర 2, 3, 4; హస్త చిత్త 1, 2 పా

మీరు డబ్బు బాగా సంపాదిస్తారు, పని మీద ఏకాగ్రతతో పనిచేస్తారు. ఉద్యోగ వ్యాపారాలలో ఆదాయం బాగా వుంటుంది. ఉద్యోగంలో వృద్ధి స్థానం మార్పు వుంటవి వస్తవి ప్రతివారం లేకుండా పంపుకోర్టులు నిర్వహిస్తారు అందువల్ల మీకు మనస్సుపై తృప్తి ఉంటుంది నెలలో బలహీనత వస్తుంది. తలనొప్పి వంటి బాధిస్తున్న వస్తవి. 12, 13 తేదీలలో త్రివ్వట దినహాని.

తులా: (చిత్త 3, 4 పా. స్వాతి; విశాఖ 1, 2, 3 పా)

జీవితగమనంలో పొరపాట్లు, వ్రతి పాలతలు సర్వసాధారణం. జీవితపు రుచి పిల్లలోనే వుంచిగదా! అయితే, కొందరు పీటవి అనగా తినికొని మిమ్మల్ని అవహేళన చేయటం, నిందించటం చేస్తారు మీరు మీ పొరపాట్లను సవరించుకొంటారు. ఆ మంచికాలం కోసం ఓర్పుతో ఎదురు చూడాలి. ఈ వారం మీ ధనాదాయం బాగా ప్రోత్సాహదాయకంగా వుం

కాకతీయుల కాలంలో తెలంగాణా రాజధాని

ఎలగందుల ఖిల్లా ప్రాచీన చరిత్ర

కరీంనగర్ మండలాన్ని పూర్వం "వర్గాల్ ఎలిగందల్" అని పేరుతో పిలిచేవారు. ఎలగందుల ప్రస్తుత కరీంనగర్ పట్టణానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉత్తరదిశగా కరీంనగర్-సిరిసిల్లాకు వెళ్ళే రోడ్డుమధ్యన వున్నది. కాకతీయుల కాలంలో తెలంగాణా రాజధానిగా ఉండేది. కరీంనగరం అనే వూరు మధ్య వున్న ఈ దుర్గం కాకతీయులకు బలమైన రాజధాని వుండేది.

ఎలగందుల ఖిల్లా ఎత్తయిన కొండపై నిర్మించబడి వుంది. దాని చుట్టు ఆరు గజాల ఎత్తులో 18 గజాలు వెడల్పుగల అగడ్త వుంది. అగడ్త పైనుండి ఎత్తుపై గిజాల ఎత్తులో కొన్ని 14 గజాలు ఎత్తు వున్నవి. కిలోమీటర్ ఆకారంలో వున్నదీ ఒకే ముఖద్వారం గుండా కోట లోపలికి వెళ్ళడానికి సూటిగా సన్నని మార్గం రాజధానిలోకి వెడుతుంది. కొండపైకి వెళ్ళడానికి మెట్లు వున్నవి.

కోట నిర్మాణంలో ఒక విశిష్టతవుంది. కోటపైకి వెళ్ళడానికి నేరుగా ఒక మార్గం లేకుండా చక్రచరియల ద్వారా పోయేటట్లు కట్టబడి వున్నవి "బరాదరి" (రాజ సౌధం) రెండు చతురస్రాకారపు గదులున్నాయి; అందులో ఒక్కొక్క గదిలో మూడు ఆర్చీలున్నాయి దాని ఎగువ భాగాన ఒక గదిని నిర్మించారు. ఈ రెండు గదులూ రాజులు కొలువులు కట్టడాలు కలిగి వున్నాయి.

కాకతీయులకు ప్రధాన స్థావరంగా వున్న ఎలగందుల కోటను యాదవరాజులలో ఒకరైన [illegible] తొలుగా" తన రాజ్య విస్తరణకు 1189 [illegible] సంవత్సరంలో దండెత్తి వశపరచుకున్నాడు. [illegible] వాడు సంవత్సరాల మేరకు [illegible] దేవగిరి యాదవరాజుల ఆధీనంలో వున్నది. తరిగి కాకతీయ రాజైన ప్రతాపరుద్రుడు 1295 లో కోటను హస్తగతం చేసుకున్నాడు. 1310 లో అలావుద్దీన్ ఖిల్జీ సైన్యాలు స్వాధీనత అయిన మాలిక్ కఫూర్ ఎండయాత్ర తదుపరి ఉయగల్లు కోటపైయుంది. దేవగిరి యాదవులు



ఎలగందుల ఖిల్లాలో మసీదు

తిరిగి సుల్తానుకు సామంతులుగా వున్నారు. 1338 లో ఎలగందులకోట వరుసగా మహమ్మద్ బిన్ తుగ్లక్‌కు. 1445లో బహమనీ సుల్తానులకు వశమైనది బహమనీ రాజుల పాలనలో ఓరుగల్లు కళ్యపనాయకరాజులు స్వతంత్రులుగా వున్నప్పటికీ కుతుబ్ షాహీల కాలంలో బహమనీ రాజధానిలోని రాజమండ్రి సుబేదార్ అయిన భీమ్-ఉల్-ముల్క్ సాగిర్, కుతుబ్‌షాహీ వంశ స్థాపకుడైన గోల్కొండ సుబేదార్ కుతుబ్-ముల్క్‌కు జాగీరుగా ఇచ్చాడు.

180 సంవత్సరాలపాటు దుర్గం వారి ఆధీనంలో వుంది.

1687 లో మొగలాయి చక్రవర్తి ఔరంగజేబు గోల్కొండను స్వాధీనపరచుకోవడంతో ఈ దుర్గం కూడా వారి రాజ్యవరిధిలోకి వచ్చింది. ఇరవటకు ఔరంగజేబు అప్పుడప్పుడు ముస్లిం మౌల్వీల దర్శనానికి వచ్చేవాడట. [illegible] అనే తటాకాన్ని, ఒక మసీదును (ఆలంగిర్ మసీద్) నిర్మించాడు. ఇవి ఇప్పటికీ మనకు కానవస్తాయి.

మొగలుల తర్వాత ఈ దుర్గం అసఫ్ జాహీ వంశస్థుల (నిజాం ప్రభువుల) వశమైంది నవాబ్ అమీర్ ఖాన్ ఎలగందుల జాగీర్దార్ అయ్యాడు. అతడు చనిపోయిన తర్వాత పోదుడైన ముకరమ్‌ఖాన్ నవాబ్ భార్యను మోసగించి జాగీర్దారు అయ్యాడు. జరిగిన అన్యాయాన్ని ఆమె నైజాం ప్రభువుల దర్బారులో నివేదించుకోగా, నిజాం ముల్ముల్క్ ఆసఫ్ జా స్వయంగా బాల్ఖాంద వరకు సైన్యాలను పంపి జాగీరును వశపరచుకుని, ఆమె కుమారుడైన మునవర్ ఖాన్ కిచ్చివేశాడు. జాగీరు స్థితిగతులను మెరుగుపరచడానికి ముబారుల్ ముల్క్, మీర్జా ఇబ్రాహీం ఖాన్ రోహ అనే అతడిని నియమించగా, 1754లో ప్రస్తుతం మనం చూస్తున్న ఈ దుర్గాన్ని నిర్మించాడు.

ఎలగందుల అనే ఈ ప్రాంతానికి పేరు రావడానికి ఒక చిన్న కిట్టుకథ వుంది. కాకతీయుల కాలంలో చౌకీగా వున్న రోజులలో చుట్టూవున్న దట్టమైన అడవిలో ఒక ముస్లిం మౌలీ నివసించేవాడు. ఒక రోజు కొందరు పథికులు ఆ దారిగుండా పోతుండగా, మౌల్వీ వారిని పలకరించి, సంచులలో ఏమి వున్నాయని ప్రశ్నించగా, వారు భయపడి "కందులు"న్నాయని చెప్పగా, అప్పుడు మౌల్వీ తప్పుడు సమాధానం ఇచ్చారని, "అవన్నీ తెల్ల కందులే" అగుగాక!" అన్నాడట.

వర్తకులు వారి గిమ్మం చేరాక చూసేసరికి సంచులన్నింటిలో తెల్ల కందులు చూచి, కంగారుపడి త్వరగా మౌల్వీవద్దకు వచ్చి వేడుకున్నారు. ఆయన వారిని క్షమించి, "మీ పథికులను జాగ్రత్తగా వుంచుకోండి" అన్నాడట. తిరిగి వారు తమ గ్రామం చేరుకొని చూచుకోగా, ఆ సంచుల నిండా పథికులు వున్నాయి అప్పటినుంచి ఈ ప్రాంతానికి "తెల్ల కందులు" పేరు వచ్చింది. కాలక్రమేణా, భాషా పరిణామ పద్ధతిలో అదియే ఎలగందులగా మారిందని ప్రతీతి.

నవాబ్ సికిందర్ కాలంలో ఖిలేదార్ (దుర్గాధిపతి)గా సయ్యద్ కరీముద్దీన్‌ను నియమించగా, ఎలగందులకు మూడుమైళ్ళ దూరంలో ఒక గ్రామాన్ని ఏర్పాటుచేసి తన పేరు దానికి "కరీంనగర్" అని పేరు పెట్టాడు. క్రమంగా ఆ గ్రామమే అభివృద్ధిచెంది జిల్లా ముఖ్యపట్టణంగా మారింది. పూర్వం కరీంనగర్ మండలానికి ఎలగందులయే ముఖ్య పట్టణంగా వుండేది.

జిల్లా కేంద్రం మారిన పిదప ఎలగందుల కోట తగ్గింది తెలంగాణ ముఖ్య కేంద్రంగా దాపిల్లిన ఎలగందులలో ప్రస్తుతం ప్రాచీన చారిత్రాత్మక వైభవ అవశేషాల వాసనలు మాత్రమే మనకు మిగిలాయి.

—సుమనశ్రీ



ఎలగందుల ఖిల్లా దృశ్యం

ఫీచర్ వ్యాస వ్యాసంగంలో ప్రవీణులు

[Iవ పేజీ తరువాయి]

హెల్ప్ కావాలని అడిగాను. "అది మా డ్యూటీ కాదండీ" అని అచ్చితంగా చెప్పడమే కాకుండా నేను వాళ్ళనేదో న్యూనపరచడానికి ఫోన్ చేశానని వీళ్ళు, అనరాని మాటలూ ఫోన్‌లో అనేశారు పైర్‌స్టేషన్ వాళ్ళు.

ఏమీ పాలుపోక మావారికి సంగతంతా ఫోన్‌చేసి చెప్పాను. ఓగంట కల్లా సూడియోలోవున్న అంబులెన్స్ వాన్‌తోసహా హాజరైనారు. నా ప్రాణం కుదుటపడింది

డ్రైవర్ సింగూ, మేనేజరు రెడ్డి, తంగవేలూ దాలా హైరానపడి ఆ పోర్టు ఆవుని వానిలోకి నెట్టేసి పోర్టులాక్ చేశారు. మేమంతా కాబిన్‌లో కూర్చున్నాం. దారి పొడుగునా హటారి పిక్చర్ చూస్తున్నట్టు ఏరీ అయాం. కొమ్ము పోటకు వాన్ అధాలు రెండు పగిలిపోయి పెంకులు రోడ్డంతా పడ్డాయి వాన్ గొడగుడంతా పునీతమైంది. దానం పుచ్చుకునే బ్రాహ్మణ్ణి కూడా తంగవేలే మాట్లాడి నది దగ్గరకు తెచ్చాడు. ఎట్లాగో క్రతువు అయిందని ఎందాం అతి కష్టంమీద.

ఏజంగా వైతరణి దాటవల్లే సంతృప్తి చెందారు అత్తగారు వెయ్యి రూపాయలు అర్పయినా ఆమె తృప్తిని చూచి సంతోషించాం నేనూ, వాళ్ళు అబ్బాయి.

మర్నాడు తెలిసిందేమంటే— వీరుల్లో కాయితాలు సినిమాపోస్టర్లు, ఫిలిమ్ ముక్కలూ తింటూ తిరిగే ఆవుని తింగవేలు పట్టుకొచ్చి ఈ కథ నడిపాడని, దానం పుచ్చుకొన్న బ్రాహ్మణుడు తంగవేలు తిమ్మరేనని అయితే యిప్పటికీ ఈ విజ్ఞప్తిని మా అత్తగారి చెవిని చెయ్యలేదు నేను, గోదానంలో కలిగిన ఆమె సంతృప్తిని పోగొట్టడం యిష్టంలేక-

రాజహంసలు

చిత్ర సమీక్షకులు ఎందరువున్నా అందరిదీ ఒకే వాణి- ఒకే బాణి. వీరు టాకీల్లోని గుణాలను మాత్రమే స్వీకరించే మాన్యులు. వీరి మానసరోవరంలో యీదులాడే రాయంచలు- వారి సమీక్ష యిలా సాగుతుంది—

అశేష ప్రజానీకం ఎన్నాళ్ళుగానో ఎదురు చూస్తున్న "కృష్ణ పుష్కరాలు" ఆంధ్రుల అభిమాన నగరమైన విజయవాడలో భారీ యెత్తున ప్రారంభమైనాయి. ఈ పుష్కరాలు భారతీయ సాంప్రదాయాలకు అద్దం పట్టే తీరులో జరుగుతున్నాయి. భక్తి ముక్తి, భక్తి మేళవించుకున్న ఈ పన్నెండేళ్ళ కృష్ణానదీ చరిత్రలో ఒక మైలురాయికాగలదనినిండి సందేహంలేదు కిక్కిరిసిన యాత్రికులతో నగరం మనోహర దృశ్యకావ్యం ఇలా వున్నది

ఆరోగ్య సిబ్బంది పోలీసుడాళ్లు. హోం గార్డులు తమ అవధులమేరకు కృషి చేస్తున్నారు. ఇతర వ్యవస్థితులు కూడా తమితమ ధ్యేయాలకు న్యాయం చేకూర్చినవి

పన్నెండేళ్ళ తర్వాతి వచ్చిన ఈ తీర్థం అందరూ సకుటుంబంగా సేవించ తగినది-

పురాణం ముచ్చట్లు

బ్రహ్మణ్యశర్మగారి ఇంటిపేరు "పురాణం". అయినా మనం భయపడాల్సిన పనిలేదు రచనలో ఆ ఛాయ లేవీ కన్పించక "ఇది కేవలం నేతి బిరకాయలాంటి దేస్మీ" అని హాయిగా గాలి పీల్చుకుంటాడు ఆసాంతం చదివిన పిదప. తెలుగు జనం "నే నేది వ్రాసినా చదివేస్తారోచ్" అనుకొని వ్రాసినవి ఒహోకొద్దీ-అయినా వాటల్లో కూడా కొన మెరుపు వుండనే వుంటుంది. వీరి శైలి మాచెప్పి సరదాగా వుంటుంది-

"అసలు వింటర్‌లో తీర్థాలు. నేపథ్యలో ఆడనాళ్ళు రావడం ఏమీ బాగోదు. తాడు మారైతే లజ్జగా వుంటుందని మంటూ పథకం చెప్పగలను

దీనికి కారణాలు తీర్థ ప్రజలగా అనేకం అవన్నీ చెప్పాలంటే పుష్కర కాలం పట్టుతుంది.

పుష్కర తీర్థం వల్ల పుణ్యలోక ప్రాప్తి మాట యేమోగాని నా మట్టుకూ నాకు కాల మానంలో కొండగుర్తుగా వుండి దాలా వర్తీస్ చేస్తోంది. మా నావిగాడు పుట్టి పరిగ్గా పుష్కరం. మా ఇంటాయన వెళ్ళి వేయించింది క్రిందటి పుష్కరాల్లోనే వక్కింటి మామాడు రిటైరై పుష్కరం (ఇంకా పంచను మంజూరుకాలేదు) పుష్కరంగా త్రైరిచేస్తున్నా ఎదురింటి కామాక్షికి పరుగు దొరికాడు కాదు. (పాపం పంగీతం కూడా నేర్చుకుంటోంది). "అద్భుత భవిష్యత్తులో" అనే పెద్దల విఘంటువులో పుష్కరం అంటే ఆర్డే దీర్ఘ కాలం కాదు గాని పిన్నమ్మ తారల సంధాంగంలో పుష్కరం అంటే రెండేళ్ళు (ద). బృహస్పతి రెండో పిదత కన్యారాశిలోకి వస్తున్నా. సోమయాజిగారి జ్యేష్ఠుడు ఆంధ్రామెట్రిక్ గట్టెక్కి లేదు.

"పుష్కరం నాడు కొన్నాడు జతకట్టడు చీరెలు మహా తెంపుగా" అంటుంది పంపారం చిత్రం పెకండ్ హాఫ్‌లో వోబెదర్ హాప్. "ఇంకానయం జన్మకో శివరాత్రి కాలేదు-సంతోషించు" అనకలిగిన హీరోలు అడుగుగా లేకపోలేదు. పుష్కరం నాటి పూహలూ, ఆలోచనలూ నైరూప్యంగానేమస్తిష్కంలో నిడివుంటాయి మామూలు సంగతే! ఓ కాయముక్క గుడివాడ మండబెజవాడ గానడానికి పుష్కరి కాలం పట్టి పంటే మీరు ముక్కుమీద వేలు వేసుకోవల్సిన పని లేదు-

బండువుల తాడికి తట్టకోలేని ఓ అల్ప ప్రాణి "ఈ నదుల్ని కూడా కంకర రోడ్లలాగా కిరెంబుతీల్లాగా వాడి వాడికి విస్తరింప చేయాలనీ- లేకపోతే నదితీర వాసులకు "వుప్పలు తప్పవనీ" చేసిన ప్రతిపాదనకు "రెండు పుష్కరాల్లో పాద్యం కావచ్చునని" సానుభూతితో కూడిన హామీ ఇచ్చాను.

ఆసలీ తీర్థాల వెనుక లోతెడు సామాజిక స్పృహ వుందేమోనని నా బుద్ధి. ఆడా-మగా; కలిమి-లేమి; పండితుడూ-పామరుడూ ఒకే దేవుళ్ళ స్నానం చేస్తుంటే "సోషలిజ స్థాపనకు" పుష్కరాలు మాత్రమే ఏకైక మార్గమని నా అంతరాత్మ వుప్పొంగించింది

.....

తీర్థం వందర్భంగా ఓ హస్తం అప్పులో డకోటా విమానం ఎక్కి కుల తీర్చుకున్నప్పుడు "పేది విమానం ఎక్కాలని నా జాతకం రాసుబ్బులూ" అంటుంటే మా నాయనమ్మ మాట చెల్లినందుకు నా కళ్ళు చెమర్చినై.

ఊహాలోలత

ఒక వార పత్రిక ద్వారా ధారావాహినిగా అయిదేళ్ళవాటు తన ఊహాగానాన్ని విస్తరించి పాఠక లోకాన్ని మైమరపించి చేశారు శ్రీమతి లత. ప్రస్తుతం ఆమె "తల తరగబడింది కొంపలో ఆరోపణ- అయినా "లతే" అవుతుంది కదా! ఆమె గానం ఇలా వంశీమోహనుని మురళీ రవంలా సాగిపోతుంది—

"తలపులు గొల్లలాడి మిగులన్ ప్రవహించింది యువ ప్రణయంబు వెల లతికంబుగా గొనుచు వేడుక నమ్మురి పువ్వులందిన" అ నాటి కుర్రకారు పాలలో బాడు పందువ మాటలకు, చిరునవ్వులకు, నగులకూ, చిరుముడి పాడ్లకూ రాదా ధర చెల్లించేవారు.. పుష్కరాల వందర్భంగా వెల సంధ్యలో పావులు వెలినినై నాకు వచ్చింది కొండ వల్ల బొమ్మలమ్మే పాపు బొమ్మలమ్మే

పిల్ల కొండిపిల్ల బొమ్మల్లో కలిసిపోయింది ముచ్చటగా వుంది. కుర్రవాళ్ళకు పాపు వదలి రావడానికి కాళ్ళు ఆడనంటేదేం? విశేషం లేదు - బొమ్మల దరిలు బాలా యెక్కువ అవ్వించింది చెడుడు వున్న కొలది వెలలు అధికంగానే పెంపుడాలు మరి

అక్షరహోం లింకన్ ఒక పగ్గటివన్‌ను వెళ్ళి హోటల్ కప్పు కాఫీ తాగాడు అక్కడ అమ్మాయిలు నిలువుతున్న క్యాబిన్‌లో కప్పు కాఫీ వెలదాలా అడికింగా పెంచిన అక్కడ తరిగివస్తూ వేళ్ళగారి కొయిలా చూసి ఇదేమి చెయ్యగా కాలేదా అనుకున్నాను. ఇక్కడి అస్థి నడుస్తుంటూ ఆకాశాన్ని చూస్తున్నాయి కదా!" అని తన సహజమైన హాస్య లోగలతో చురక వేశాడట లింకన్.

కిక్కిరిసిన జనసందోహంలో [illegible] యెవరికోసమో వెదకుతున్నాడు ప్రత్యక్షన పడుతున్నవి మామయ్యగారున్నారు చెలువం. విసుక్కోవడం దాలా వచ్చింది. [illegible] నా చూపులు యెక్కడో [illegible] "వంకలో కల్లోలం సంధ్రాలు [illegible]" అంకి నాయుడువాడ [illegible] చూడాలని నా ఆశ- [illegible] యయ్యలో అంటే చాలా బాగా [illegible] "టీ వెళ్ళిరావా" అనేస్తుంది నాకు తెలుసు....

"పావుకారు" చలన చిత్ర నవల

తెలుగులో ఇప్పటవరకు వచ్చిన చిత్రాలలో ఏది మంచిదాటని పేర్కొనవలసి వస్తే ఆ జాబితాలో విధిగా వుండేదాటలో "పావుకాడు ఒకటి. ఒకే ఒక్క మంచి తెలుగు చిత్రాన్ని ఎంచుకోమని కోరితే ఈ సమీక్షకుడు "పావుకాడు"ను ఎంచుకుంటాడు

తెలుగు సినిమాకళ "భక్త ప్రహ్లాద"తో 46 ఏళ్ళనాడు ప్రారంభమై, దాలాదూరం ప్రయాణం చేసింది. ఈ ప్రయాణంలో ఒక పెద్ద మలుపులాంటిది "పావుకాడు"

తెలుగులో ఏడాదిపాటు ఏకధాటిగా నడిచిన చిత్రాలు వుండవచ్చు నిర్మాతలకు కనకవర్షం కురిపించిన చిత్రాలు వుండవచ్చు. సాంకేతికంగా దాలా ప్రజ్ఞ చూపించిన చిత్రాలుకూడా వున్నాయి కాని, నాటకీ, నేటికీ "పావుకాడు" లాంటి గొప్ప చిత్రం మళ్ళీ రాలేదు. కథలో, కథనంలో, నటనలో, అసలు దర్శకుని, కథకుని పనితీరు ప్రత్యేకంలో, కళాదృష్టిలో మరెన్నిటిలోనో అది కొత్తతరపుకు త్రోక్కింది

"పావుకాడు" నాగిరెడ్డి, చక్రపాణి గార్ల తొలిచిత్రం. విజయా పిక్చర్స్ పతాకం క్రింద వారిద్దరు ఆ తర్వాత అర్థికంగా కూడా విజయవంతమైన ఎన్నో చిత్రాలు తీశారుగాని, "పావుకాడు"లాంటి చిత్రాన్ని మళ్ళీ తీయలేకపోయారు.

"పావుకాడు" చలనచిత్ర నవలకు ముందుమాట వ్రాసిన కొడవటిగంటి కుటుంబరావుగారు దాన్ని తెలుగులో మొట్టమొదటి అభ్యుదయ చిత్రంగా పేర్కొన్నారు. కాని దాన్ని తెలుగులో మొదటి వాస్తవికచిత్రంగా పేర్కొంటే మరింత సార్థకంగా వుండేది కుటుంబరావుగారే అన్నట్టు ఈ చిత్రంలో "వాస్తవికత మాటకి నూరుపాళ్ళు". అదే దాని పరీక్షత.

"చక్రపాణి అందచా ప్రకారం చిత్రం యొక్క విజయం ప్రజలు దానిపట్ల చూపే ఆదరణ" అని కుటుంబరావుగారు వ్రాశారు. "పావుకాడు" ఆర్థికంగా పెద్ద విజయం పొందకపోవడమే చక్రపాణిగారు అలాంటిలో బడ్జెట్‌చిత్రం మరొకటి తీయకపోవడానికి కారణమని కూడా ఆయన అభిప్రాయపడ్డారు. విజంగా ఇదితెలుగువారిదురదృష్టమే. చక్రపాణిగారు వరసగా అటువంటి వాస్తవిక చిత్రాలనేతీస్తూపోయి వుండే, అయినా మార్గదర్శకత్వంలో కన్నడం మలయాళం, మొదలైన భాషలలో కంటె ముందుగానే తెలుగులో "న్యూ సినిమా" వచ్చివుండేదేమో నవిపిస్తుంది

రావి కొండలరావువ్రాసిన "పావుకాడు" చలనచిత్ర నవల. దానిలో ముద్రించిన ఛాయా చిత్రాలు పాతికేళ్ళవాటి జ్ఞాపకిని, ఎన్.టి.రామారావును, ఎస్ వి రంగారావును చుంటపాల అమృత సంగీతాన్ని, ఎల్.వి ప్రసాద్ దర్శకత్వాన్ని చక్రపాణి కథాకథనాన్ని, ఇంకా ఎన్నిటినో జ్ఞాపకంచేస్తున్నది

(పావుకాడు: చక్రపాణి రచనకు రావి కొండలరావు నవలా రూపం, ప్రచురణ: నవోదయ పబ్లిషర్స్, విజయవాడ-2. వెల: నాలుగున్నర రూపాయలు)

—ఆర్.

నాలుగు కాలాలపాటు నిలిచే నవల

(చిరం [illegible] రచన-శ్రీరామ [illegible] "మరీ మట్టిగోడకి తడి అనుకు [illegible] అనుకోవడం కూడా [illegible] తులైన [illegible] రామచంద్ర [illegible] ముందు మాట చెప్పాడు "[illegible] బడగుటనవు. [illegible] ఇదా [illegible] [illegible] తరాలకు [illegible] [illegible] తర్వాతి [illegible] ఈ శతాబ్దం పూర్వార్థంలో మిగుల [illegible]

[illegible] పేరిట పత్రికలు తిరి ప్రజల ఉపనిషత్ ఒక శతాబ్దంవాటు అయిం పట్టి హత్తుగుంది రచన ఈనూరేళ్ళు పూర్వం అయినా కాదుగదా రెండు ప్రేమ్ల నడుమ వెళ్ళినకి ఎంత అనిపిస్తుంది ఏళ్ళిపట్టినా కక్షిపంచాల్సి వచ్చేలా చిన్నచిన్న విషయాలతో సహా లోతుగా పరిశీలించి కళ్ళకు కట్టేటట్టు చిత్రించాడు ఇంటర్లపాటి రెక్కిలుముక్కలు చేసుకుంటే తప్ప గడిచేది కాదు కాలంలో వాటు. పరిస్థితి మెరుగుపడేటప్పటికి రెండవ తరం వస్తుంది అప్పటికి వంశ వారసత్వంగా వస్తున్న విద్యలను నవలి జనం ఇంగ్లీషు చదువులకు ఎగబడడం ప్రారంభమయింది [illegible] పైకి కుంతవాళ్ళలో ఏ చైనపట్టు పైకి వెళ్ళే వాళ్ళు కొత్త అవకాశాలను దుర్వినియోగించేసి, నాగరికత పేరు దుర్వ్యసనాల పాలు నొడ్లో ఎడి అడుగవాలాలనుకి వెళ్ళినవాళ్ళు కనిపిస్తారు మూడవతరం కథ రెండు ప్రపంచ యుద్ధాల మధ్యకాలంలో విజృంభిస్తున్న జాతీయోద్యమంలో త్రివరిమవుతున్న ఆర్థిక సంక్షోభం నిరుద్యోగం అతివాదం. ఆశావాదం నవలకి యువతరం- విటిలో నవల ముగుస్తుంది

ఒక తరానికి, మరొక తరానికి వున్న విభేదాలు. ఆలోచనలలో అంతరాలు, చాలా స్పష్టంగా వ్యక్తీకరించాడు పాత్ర చిత్రణ దృష్ట్యా చూస్తే ఇవాళ బొమ్మల అల్బమ్ అనిపిస్తుంది. రామదాసాళ ప్రాత్రయ జీవితం. శీనమయ్య సంపాదనాకాంక్ష, పిళ్ళ పైరాలు, వాసుదేవయ్య ఆదుసికత, లచ్చిణ్ణ పరిణత దైనిక పతనం. సూరప్ప కాపు కుటుంబ కిష్ట జీవితం, జీవితంలో నిలదొక్కుకోవడానికి రాము ప్రయత్నం- ప్రతి పాత్రకు దాని ప్రత్యేక లక్షణాలను, అంతరంగ మథనాన్ని సహజమైన రీతిలో రచయిత మన ముందు వుంచాడు

శ్రీ పాత్రల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. వారొక, నిరసోరు, విలవేణి ప్రధానమైన పాత్రలు వారొక నిస్సంకు; ఆమెకు హెచ్చుగా లభించింది నిరాదరణే సంసోతి వైవాహిక జీవితపు తొలి రోజుల్లోనే భర్తను కోల్పోయిన అభాగ్యురాలు. పుట్టినింట అల్లారుముద్దుగా పెరిగి, మెట్టినింటికి వచ్చి దూర్తుడైన భర్త చేత వంచింపబడింది విలవేణి.

రెండు రంగాల నాటిక

"క్రమ" రెండురంగాల చిన్ననాటిక.... "ఔచిత్యము. స్వర్గ నరకములు, పునర్జన్మల ఆలోచనలు, మాయా ప్రభావమునకు లోనైన క్రమలు .... ఈ క్రమను ఇతివృత్తంగా స్వీకరించి, ఒక యథార్థ సంఘటనను ఈ నాటికలో చిత్రించడమైనది" అని ముందు మాటలుగా "క్రమ"ను గురించి వ్రాసిన వ్యాసంలో నాటక కర్త పేర్కొన్నారు ఆయన వైద్యుడు, హేతువాది కనుక ఆ వ్యాసం సైన్స్‌ను గురించి అనేక వివరాలు తెలియజేస్తుంది, అందరు చదివి తెలుసుకోవలసినవి ఆ విషయాలు. మచ్చుకొకటి చూద్దాం. "పెదరు యొక్క శక్తి మనసు.....మనస్సునకూ శరీరమునకూ అవినాభావసంబంధము" అవ్యాసంలో విజ్ఞాన విషయాలు ఉపయుక్తమైనవి.

నాటికలో ఇతివృత్తం సర్వసామాన్యమైంది వెంకయ్య అనే రజకుడు ఆమాయకుడు. దేవతలని, దెయ్యాలని అతడిని భ్రమపెట్టి, అయ్యవారొకాయన వెంకయ్య అనే ఆసామి వెంకయ్యకు బావమరిది అతడు గడసరి. అయ్యవారి మోసం కనిపెట్టాడు. ఎత్తుకు పైఎత్తు వేశాడు. వెంకయ్యను కాపాడి అయ్యవారిని పోలీసులచేత కప్పగించాడు, ఇదీ కథ.

కథలో కొంత పస్పెన్స్ లేకపోలేదు. సంభాషణలు కొంచెం తుడుకుగానేనడదాయి, ఎటొచ్చీ అచ్చు పొరపాట్లు జాస్తీగా వుండడంవల్ల పుస్తకం చదవడానికి కాస్త తికమక పరతాము.

ఈ నాటిక వరనానికి ,రంగస్థల ప్రదర్శనానికి కూడా అనుకూలమైందే. రచన: డాక్టర్ త్రిపురనేని వేంకటేశ్వరరావు, హేతువాద సంఘం. కవిరాజ సాహిత్య విహారం. గుడివాడ.

—వి.శి.రా.

పుస్తకాలు

గ్రంథ స్వీకారం

"ఆరు మాసాలలో అందరికీ చదువు" వయోజన విద్యకు ఉద్దేశించిన పుస్తకం. రచయిత : గోరా. వెల : రెండు రూపాయలు. ప్రచురణ: నాస్తిక కేంద్రం, పటమట, విజయవాడ-6.

"ఋతుమంగళము" —వాల్మీకి రామాయణం నుంచి అనువదించిన పద్యకావ్యం. రచయిత: గుర్రము వేంకట సుబ్రహ్మణ్యం. వెల: రెండు రూపాయలు ప్రతులకు : గుర్రము వేంకట సుబ్రహ్మణ్యం, సాహితీ సమితి, వేదంవారి ఆగ్రహారం. నెలూరు-

"శ్రీ భగవన్నిన్నిధికి వేయి మెట్లు" భగవంతుడిని చేరుకొనడానికి ఉపయోగించే వేయి సోపానాలు కలిగిన వేదాంత గ్రంథం. రచయిత శ్రీ బులుసు వెంకటేశ్వర్లు. వెల: 10 రూపాయలు. ప్రతులకు: బులుసు వెంకటేశ్వర్లు, 2/8-10-22, కమలాదేవి వీధి, గాంధీనగరం, కాకినాడ-4

"మందారమాల" గేయ సంపుటి. రచయిత వి. అచ్యుతరాజు, వెల: మూడు రూపాయలు. ప్రచురణ: ఆనందవర్ధన ప్రచురణలు, హైదరాబాద్.

"వేణి వంగమం" కవితా సంపుటి. రచయిత: రావికంటి వసుపండన్. వెల: 3-50 రూపాయలు. ప్రతులకు: ఆంధ్ర సారస్వత పరిషత్తు, తిలక్ రోడ్, హైదరాబాద్-1. ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-3.

"సూక్తులు సంకలనం: గొర్రెపాటి వెంకటసుబ్బయ్య. వెల : 2-50 రూపాయలు. ప్రచురణ . దేశీ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, కాంగ్రెసు ఆఫీసు రోడ్, విజయవాడ-2

"అదోలోకం" మాక్సిం గోర్కీ నాటకానికి తెలుగు అనువాదం. అనువాదకర్త: శ్రీనివాస చక్రవర్తి. వెల: నాలుగు రూపాయలు. ప్రచురణ: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, చంద్రం బిల్డింగ్స్, విజయవాడ-4.

"పావుకారు" చలన చిత్ర నవల

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సూపరింటెండింగ్ ఇంజనీరువారి కార్యాలయము రహదారులు మరియు భవనములు శాఖ.
కడప సర్కిలు. కడప-516 001.

గ్రామ్స్ : సూపర్‌వేస్. ఫోను : [illegible]

చిట్ టెండరు నోటీసు నెం. 15/84/77-76/తేదీ: 1-10-1977

1. ఈ దిగువ పేర్కొనబడిన పనులకు లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై సూపరింటెండింగ్ ఇంజనీరు, రహదారులు మరియు భవనముల శాఖ కడప వారిచే సీలు చేసిన టెండరు ఆంధ్రప్రదేశ్ ప్రజాపనుల శాఖలో సమోదు చేయబడిన [illegible] నుండి హామీచేసిన తరగతికి చెందిన కాంట్రాక్టర్లు మరియు పేరు పొందిన కంపెనీల నుండి కోరబడుచున్నవి [illegible] ది. 9-11 77 తేది మధ్యాహ్నము 3-0 గంటలు వరకు తీసుకొనబడును. అదే రోజు 3-30 గంటలకు [illegible] పెట్టబడును.
2. టెండరు పత్రముల కొరకు దరఖాస్తులను ది 31-10-77 తేది వరకు తీసుకొనబడును.
3. టెండరు పత్రముల ఖరీదు ప్రభుత్వ ఖజానాలో "882 పి డబ్ల్యు డి రెమి సెన్సస్-III, అదనపు రెమి సెన్సస్" నందు క్రింద పేర్కొనబడిన ఎక్జిక్యూటివ్ ఇంజనీరు వారి ఖాతాకు జమచేసి చలాను రిజిస్ట్రేషను రృవ పత్రముల నకలుతో పాటు తెలిపిన లేదీ లోపల ఎంపసలయినను ఈ మొత్తము ఎట్టి పరిస్థితులలోనూ వాపసు ఇచ్చుబడగాని తరువాత ఎటువంటిదానికు దాని పరిచయ చేయబడదు.
4. దరావత్తు లేని, ఆలస్యముగా వచ్చిన టెండర్లు ఎట్టి పరిస్థితులలోను అంగీకరించబడవు. [illegible] ప్రభుత్వ ఖజానాలో "K. DEPOSITS AND ADVANCES (a) DEPOSITS NOT BEARING INTEREST MAJOR HEAD 843 CIVIL DEPOSITS (c) SECURITY DEPOSITS" ఖాతా క్రింద అందుకు పరబడ్డధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఖాతాకు వచ్చునట్లు కట్టిన చలాను [illegible] జతపరచవలయును. దరావత్తు సొమ్ము నోట్లు, చెక్కులు, డిపాజిట్లు తక్కువ మొత్తంలో జతపరిచబడిన టెండర్లు పరిగణించబడవు.
5. టెండర్లు వారి రేట్లు, అంకెలలోను, అక్షరములలోను, వ్రాయవలెను ప్రతి అయిటమునకు మొత్తం కలిపి వ్రాయవలెను
6. టెండరు పత్రము కొరకు దరఖాస్తులు 2 వ క్లాజు నిబంధన ప్రకారము ఎంపిన వారికి ది 3-11-77 నుండి ది 5-11-77 తేదీవరకు ఆఫీసు పనిచేయు దినములలో, సూపరింటెండింగ్ ఇంజనీరు వారి, రహదారులు భవనముల శాఖ, కడపవారి కార్యాలయములో టెండరు పత్రములు ఇవ్వబడును.
7. సూపరింటెండింగ్ ఇంజనీరువారు ఏ కారణము తెలుపకయే, ఏ టెండరునైనను, లేదా అన్ని టెండర్లను తిరస్కరించుటకు అధికారము పొందియున్నారు.
8. టెండరు ఫారములు ఎట్టి పరిస్థితులలోనూ పోస్టుద్వారా పంపబడవు.

క్రమ సంఖ్య	పని పేరు	టెండరుతో సమర్పించ వలసిన దరావత్తు సొమ్ము	టెండరు పత్రము కొరకు చెల్లించవలసిన ధర	టెండరు పత్రము అమ్మే కార్యాలయము	టెండరు పత్రము అమ్మే తేదీ	టెండరు పత్రము స్వీకరించే తేదీ	టెండరు పత్రము తెరచే తేదీ	
1	2	3	4	5	6	7	8	
1.	ఆర్కోణం-రేణిగుంట రోడ్డు

దీర్ఘవ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము బిన్నపై అవయవ కౌలమందం అసంతృప్తి, శుక్లక్షయము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. మరిజీజము (బుస్సు) మాత్ర వ్యాధులు అపరేషన్ లేకుండా రుణం.

డా॥ దేవర, ఫోన్ 551, మార్కాపి గుడి వద్ద, శేషాల, ఇంటి: 3-పి, కిరణ్ క్లినిక్, నెల్లూరు-17.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజా పనుల శాఖ.
ధవళేశ్వరం సర్కిల్

టెండరు నోటీసు

నెం. 15/77-78

No. D 9/4756M
Dated 3-10-77

ఈ దిగువ నుదహరించిన పనులకు సీలువేసిన టెండర్లు ప్రభావనుల విభాగములో ఒకటవ తరగతిలో జి.ఒ.నెం 1077 తే 10-7-67 ప్రకారము రిజిష్టరు కాబడిన కంట్రాక్టరులనుండి, మరియు ప్రసిద్ధి చెందిన సంస్థల నుండి (Reputed Firms) మూపరిం టెండింగు ఇంజనీరు, ధవళేశ్వరము వారిచే కార్యాలయము నందు 15-11-77 నేటి సాయంకాలం 3-00 గంటల వరకు తీసుకొనబడి, అదే రోజున 3-30 గం॥లకు కంట్రాక్టర్లు లేక వారిచే వియమితులయిన ఏజంట్లు సమక్షమున తెరవబడును.

పని పేరు: తూర్పు గోదావరిజిల్లా ఎర్రవరం తాలూకా అడ్డతీగెల గ్రామము దగ్గరలో మద్దిగెడ్డ రిజర్వాయరు కట్టుట

1) పని వివరము :- రిజర్వాయరులో 140 మిటర్ల నుండి 200 మిటర్ల వరకు స్పిల్‌వే రెగ్యులేటరు కిట్టుట.

కంట్రాక్టు పద్ధతి : లమ్‌సమ్
ధరావతు సొమ్ము :
టెండరు కాలమందు రూ 20,000/-
అగ్రిమెంటు కాలమందు రూ 18,000/-
టెండరు పత్రముల విలువ అమ్మకపు పన్నుతో సహా రూ. 60/-
టెండరు పత్రములు అమ్మకపు తేదీలు: 9-11-77 నుండి 11-11-77 వరకు
టెండరు పత్రములకు దరఖాస్తులు స్వీకరించు ఆఖరు తేదీ 8-11-77
పని పూర్తిచేయు కాలము : పదునైదు నెలలు.

2) 640 మిటర్ల నుండి 766 మిటర్ల వరకు పట్టీగట్టు నిర్మాణము.

కంట్రాక్టు పద్ధతి : లమ్‌సమ్
ధరావతు సొమ్ము :
టెండరు కాలమందు రూ. 45,000/-
అగ్రిమెంటు కాలమందు రూ. 30,000/-
టెండరు పత్రముల విలువ అమ్మకపు పన్నుతో సహా రూ 10/-
టెండరు పత్రములు అమ్మకపు తేదీలు: 9-11-77 నుండి 11-11-77 వరకు.
టెండరు పత్రములకు దరఖాస్తులు స్వీకరించు ఆఖరు తేదీ 8-11-77
పని పూర్తిచేయు కాలము, పదునైదు నెలలు.

3) టెండరు పత్రములు పైన ఉదహరించిన కాలములో కార్యాలయము పని చేయు దినములలో సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము నుండి పొందవచ్చును.

4) టెండరు పత్రములు కావలసినవారు పైన ఉదహరించిన పైకము ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఎలేరు డివిజను పెద్దాపురం వారిపేర గవర్నమెంటు ట్రెజరీలో "882 Cash Remittances" శీర్షికలో జమకట్టి చలాన తో గోదావరి హెడ్‌వర్క్సు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ధవళేశ్వరం వారి ఆఫీసులో సగము రూపములో సొమ్ము చెల్లించి పదరుసొమ్ము జతపరచి ప్రైజ్ చలానా గాని, హెడ్‌వర్క్సు డివిజను రశీదు గాని, టెండరుఫారములు కొరకు సూచించిన టెండరింగు ఇంజనీరువారికి పంపించే దరిఖాస్తుతో జతపరచవలెను. సదరు చెల్లించిన పైకము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు

5) టెండరు ఫారములు స్వయంగా గాని, లేక వారిచే వియమితులయిన ఏజంట్లు గాని తీసుకోవలయును. అట్లు కాక పోస్టు ద్వారా పొందగోరు వారు అదనముగా రు. 4/- పైబాలాకు జమకట్టి చలాను సంపవలయును టెండరు ఫారములు పోస్టులో ఆలస్యము అయినగాని లేక అందకపోయినగాని అందుకు ఈ దిగువ సంతకందారు బాధ్యత వహించరు

6) టెండరు డిపాస్టుమెంటువారిచే సప్లయి చేయబడిన టెండరు ఫారములలో మాత్రమే వారి సీలువేసిన కవర్లలో పట్టి కవరుమీద "టెండరు" అని వ్రాయవలెను.

7. టెండరు పత్రములు పరతులను లోబడిని మరియు ప్రభుత్వ ఉత్తరువు నొమ్ము కావలసిన పరచినట్టి టెండరు పత్రాలు పరిగణించబడును.

8. సూపరింటెండింగు ఇంజనీరు పబ్లిక్ హెల్త్ డివిజను మెంటు ధవళేశ్వరం వారికి వారికి ఏ టెండరైనను లేక అన్ని టెండరులు నిరాకరించుటకు హక్కు గలదు

(సం॥ వి. మల్లిఖార్జునరావు,
సూపరింటెండింగు ఇంజనీరు
పి. డబ్ల్యు డివిజను, ధవళేశ్వరం.

"ధరే అల్లుడు"లో కృష్ణంరాజు శారద

ఎన్. టి. ఆర్., జయప్రదలతో మరొక సినిమా స్కోప్

జయలక్ష్మి మూవీస్ పతాకం క్రింద ఎన్. టి. ఆర్. కు అత్యంత సన్నిహితుడైన సి. ఎస్. రాజు మంత్రతంత్రాలు, మాయాజాలాలు, అనేక సాహసకృత్యాలు ప్రధానంగా గల జానపద వర్ణచిత్రం "రాజపుత్రి రహస్యం" నిర్మిస్తున్నారు. "పాతాళభైరవి" తర్వాత అంతటి వైవిధ్యం వున్న కథలో, భారీ సెట్టింగులతో నిర్మించనున్న ఈ సినిమా స్కోప్ చిత్రంలో ఎన్. టి. ఆర్, జయప్రద ప్రధాన జంట.

ఎన్. టి. ఆర్. 1978 ఏప్రిల్, మే, జూన్ – మూడు నెలలలో వీలు మొదటి ఎడి రోజులు ఈ చిత్రం కొరకు కాల్‌షీట్స్ ఇచ్చారని, జూన్ నెలలో నిర్మాణం పూర్తిచేసి 1978 జులైలో విడుదల చేయనున్నామని నిర్మాత తెలియజేశారు.

యార్లగడ్డ నాయుడమ్మ సమర్పించే ఈ చిత్రానికి నిర్మాతలు: యార్లగడ్డ లక్ష్మయ్య చౌదరి, సి. యస్. రాజు, దర్శకుడు: ఎస్. డి. లాల్, ఛాయాగ్రహణ దర్శకుడు: ఎ. విన్సెంట్.

"అదృష్టవంతురాలు"లో జానకి, చేదబాబు

వాహినీలో "పట్నవాసం"

పద్మాలయా పిక్చర్స్ వారి "పట్నవాసం" ఈస్టుమన్ కలరు చిత్రం మద్రాసులోని వాహినీ స్టూడియోలో తొమ్మిదవ ఫ్లోర్‌లో సెప్టెంబరు 29న ప్రారంభమయింది. అక్టోబరు 5వ తేదీవరకు జరుగనున్న ఈ మొదటి షెడ్యూల్‌లో కృష్ణ, విజయనిర్మల, శ్రీప్రియ, గిరిబాబు, సత్యనారాయణ, నాగభూషణం, రాజబాబు, జయమాలిని, రమాప్రభ పాల్గొంటారు.

కృష్ణ సమర్పిస్తున్న ఈ చిత్రానికి కథ-మాటలు రాజశ్రీ, సంగీతం: కె. వి. రాఘవులు పాటలు: రాజశ్రీ, కొసరాజు, జాలాది ఛాయాగ్రహణం: పుష్పాల గోపికృష్ణ, దర్శకత్వం: పి. చంద్రశేఖర రెడ్డి నిర్వహిస్తున్నారు.

విజయవాడలో సుమధుర కళానికేతన్ వార్షికోత్సవం

విజయవాడ, అక్టోబరు 8 — స్థానిక సుమధుర కళానికేతన్ తృతీయ వార్షికోత్సవం విజయవాడ పెదపండ్లి హనుమంతరాయ గ్రంథాలయంలో అక్టోబరు తొమ్మిదవ తేదీ ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు శ్రీమతి పూర్ణానందం అధ్యక్షతన జరుగుతుంది. ఈ సందర్భంలో ప్రముఖ కవీంద్రులు శ్రీ కరుణశ్రీకి సన్మానం జరుగుతుంది. డా॥ బి. టి. పి. ఎస్. చలపతిరావు ముఖ్య అతిథిగా పాల్గొంటారు. శ్రీ తుర్లపాటి సుబ్రహ్మణ్యరావు సభికులను స్వాగతిస్తారని కార్యదర్శి శ్రీ జె. ఎస్. టి. కాయి తెలియజేస్తున్నారు.

ఆత్మీయిక సన్నితులో సినీ పరిశ్రమపై పుస్తకం

ఆత్మీయిక పరిస్థితిపై అనేక రంగాలలో ప్రముఖులు కోకొల్లలుగా పుస్తకాలు వస్తున్నాయి. ఆత్మీయిక పరిస్థితిలో చలనచిత్రం పరిస్థితిపై హిందీలో ఇటీవల ఒక పుస్తకం విడుదలయింది. ప్రముఖ జర్నలిస్టు శ్రీ హరిదేవ్‌గుప్తా వ్రాసిన ఆ పుస్తకం పేరు "ఫిల్మ్ మే గుడాబ్ కా దౌర్"

"అమ్మాయి"గా నటిస్తున్న అమ్మాయి

సినిమాస్కోప్ 'అమ్మాయి'గా జయప్రద కొత్త చిత్రం

మన దేశంలో ఎందరో అమ్మాయిలున్నారు. అందరమ్మాయిలు ఒక్కలా వుండరు వుండలేరు. ప్రతి అమ్మాయిది ఒక ప్రత్యేకమైన కథ. అలాంటి ఒక ప్రత్యేకమైన కథగల "అమ్మాయి"గా ఒక అందాల తెలుగు అమ్మాయి నటిస్తున్నది.

'అమ్మాయి' గా నటిస్తున్న అమ్మాయి అందాల తార జయప్రద. తమిళంలో రజతోత్సవం జరుపుకున్న 'అన్నక్కిళి' చిత్రాన్ని నిర్మాత ఎస్. వి. తమిళరసు తెలుగులో 'అమ్మాయి' పేరిట సమర్పిస్తున్నారు.

జయప్రద జోడీగా యువ కథానాయకుడు రంగనాథ్ నటిస్తున్న ఈ చిత్రంలో ఇంకా రావు గోపాలరావు, రజనీకాంత్, కాంతారావు, జగ్గారావు, మాడా, పద్మ ప్రియ, కృష్ణకుమారి, నిర్మల, గిరిజ నటిస్తున్నారు.

శ్రీ వట్టు ఈ చిత్రానికి దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు. "యువనం కాసేసింది" "స్వర్గానికి పిచ్చెవలు", "జీవితంలో వసంతం" మొదలైన చిత్రాలకు కథను సమకూర్చిన శ్రీ పంజా అరుణాచలం ఈ చిత్రానికి కథను సమకూరుస్తున్నారు. మోదుకూరి జాన్సన్ సంభాషణలను, ఇళయరాజా సంగీతాన్ని నిర్వహిస్తున్నారు.

"సినిమాస్కోప్"లో పూర్తి రంగులలో, పూర్తి అవుట్‌డోర్‌లో నిర్మితం కానున్న ఈ చిత్రం షూటింగ్ అక్టోబర్ 28వ తేదీన రాజమండ్రిలో ప్రారంభమవుతుంది.

డిసెంబరు నెలలో షూటింగ్ పూర్తి చేసుకొని సంక్రాంతికి "శ్రీకాంత్"ద్వారా విడుదల అవుతుంది.

"దుప్పటిగోల"లో ఒక దృశ్యం

"కన్నవారిల్లు"లో ఒక విషాద సన్నివేశం

తామరకన్ను అయిదుగురు కూతుళ్లకు పెళ్ళిళ్ళు చేసి వారి అత్తవారింట్లకు పంపిన అరుణాత్త దోసిపోయిన ఆ యింట్లో ఉన్నదుమిండుంటూ రామారావు శారద లిద్దరే మిగిలారు. "శారదా! ఆడపిల్లల పెళ్ళిళ్ళు చేసి భారం తీరిందనుకున్నాం.... కాని వాళ్ళు దూరం అయిపోతే గుండెలు మీద బండ మరింత ఎక్కువైంది. నాకు నువ్వు – నీకు నేనూ మిగిలాం!" అంటూ దిగులుగా తన కళ్ళవైపే చూస్తున్న భర్తను చూసి- "అలా చూడకండి! చూస్తూ వుండండి.... పురిట్లో ఎందుకలా అంటూ అలా వస్తారు అల్లుళ్ళు. మనవళ్ళు మనవరాళ్ళతో ఇల్లు కలకలలాడుతుంది...." అని ధైర్యం పూరిస్తున్న శారద కళ్ళముందు అప్పుడే ఇంట్లో ఎలా తిరుగుతున్నట్లు లక్ష్మి ప్రత్యక్షం కావడంతో ఆమె గుండె గతుక్కుమంది 'ఎవరది!" అంటూ కంగారుగా ప్రశ్నించింది. తన కూతురై లక్ష్మియే అలా వచ్చిందని తెలుసుకున్న ఆ దంపతులు తల్లడిల్లిపోయారు "ఏమిటమ్మా ఈ రూపం! నాగవంపుటా నా చేతో దిద్దిన బొట్టు ఏ చెయ్యి చెరిపేసిందమ్మా! బలే వుంచిన పూలు ఎలా తెగి రాలిపోయాయమ్మా! చేతికి పెట్టిన గాజులు ఎలా పగిలిపోయాయమ్మా! ఏమిటమ్మా ఈ దుస్థితి.... మహాలక్ష్మిలా మంగళకరంగా ఏడు కాలాలవాడు వర్ధిల్లాలి అని దీవించినందాకా....కానీ ఇంకా కాలుక చెరగకముందే – వారాలే అరకముందే— పసుపుతాడు పోగొట్టుకుని ఇలా బోడెదవ తలై వచ్చావేమమ్మా?....ఎలా జరిగింది ఈ ఘోరం! ఎలా జరిగిందమ్మా? అంటూ గుండెలు బాదుకుంటూ పెద్దగా ఏడుస్తుంది ఆ దంపతులు.

"అసలు నువ్వు పోయే విమానం కూలిపోయిందమ్మా!" అని లక్ష్మి విషాదంగా వార్త చెప్పినంతలో శారద గుండె ఝల్లుమంటూ ఆగిపోయినట్టయింది. ఆ మెదడు స్తబ్ధమయింది. ఆ సమయంలో పెనుతుపాను హోరుమంటుంది.

ఈ కరుణ రసపూరితమైన సన్నివేశం అందరి పెర్ఫార్మెన్సుతో నిండిన "కన్నవారిల్లు" చిత్రం లోనిది. శారదగా అంజలీదేవి, రామారావుగా సత్యనారాయణ, లక్ష్మిగా పద్మరాజై నిర్మల ఈ సన్నివేశంలో వాడిపోయి జీవం పోశారు. దేవి, విజయ, విజయలక్ష్మి, రజని, రమాప్రభ, చూస్తు, జయమాలిని, రావుగోపాలరావు, నారాయణరావు, గిరిబాబు, మోహనరావు, ఈశ్వరరావు, శారదబాబు, నాగేశ్వరరావు సాదిరంగారావు మున్నగు నటీనటులందరు నటించిన ఈ చిత్రం నిర్మాణం పూర్తయి త్వరలో విడుదలకు సిద్ధంగా వుంది. శ్రీ ప్రత్యగాత్మ దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రానికి నిర్మాత– సంగీత దర్శకత్వం: శ్రీ పి. ఆదినారాయణరావు మాటలు: సత్యానంద్, కెమెరా: ఎ. ఎస్. ఆర్. కృష్ణారావు

"ప్రయాణంలో పదనిసలు"లో రామకృష్ణ, జయచిత్ర

"సింగన్న శపథం"

తన జాతిని అవమానించి, నిలకడని లేకుండా చేయడానికాక, తన తల్లిదండ్రులను నిర్దాక్షిణ్యంగా హత్యచేసిన ఆ జమీందారుపై పగ తీర్చుకోవాలని కొండజాతి యువకుడు సింగన్న కత్తి కిపచేయాలని కైమూపిడి రంగంలోకి వచ్చాడు "సింగన్న శపథం".

కొండజాతి ప్రజలు చాలా సంవత్సరాల నుంచి జరిగిస్తున్న ప్రాంతంలో ఒక యాత్ర పళ్ళ రోడును వేయడానికి అక్కడి జమీందారు తాను పెట్టుకొన్నట్టే ప్రయత్నంలో సింగన్న లాంటి ఎందరో పల్లె ప్రజలను తరలిస్తాడు ఆ జమీందారుపై పగ తీర్చుకోవడానికే సింగన్న, అతని పల్లెటూరు శపథం చేస్తారు

అయితే అన్నాదొరెక్కడ్డుగా పడి తాను చిల్లలు దుర్గి పెరిగి పెద్దవాడు ఆ జమీందారుకి కోతిలిగా పెరుగుతుంది పరిస్థితుల ప్రభావంవల్ల సింగన్న జమీందారు సుమారైనే పెళ్ళాడుతుంటాడు. అయినా, జమీందారుపై సింగన్న ఎలా పగ తీర్చుకున్నది చిత్రం చివరలో రసవత్తరంగా చిత్రీకరించారు.

సింగన్నగా శోభన్ బాబు అద్భుతంగా పాత్రపోషణ చేయడం జరిగింది. జయలలిత కథానాయికగా నటించింది. ఇతర పాత్రలలో ముక్కామల, పద్మనాభం, నగేష్, సుందరరావు, విజయకుమారి ఇతరులు నటించారు.

కొండ ప్రాంతంలోని దృశ్యాలను ఛాయాగ్రాహకుడు పి. ఎస్. సుందరం చిత్రంలో చక్కగా మలిచారు. కె. ఎస్. విశ్వనాథన్, సత్యం సంగీత దర్శకులు. మాటలు, పాటలు, రాజశ్రీ స్టంట్ తాండవ ప్రభావాభిమానులను పూర్తి సంతృప్తిని కలిగేలా దర్శకుడు పి. మాదవన్ చిత్రీకరించారు.

తమిళ చిత్రానికి తెలుగు అనువాద చిత్రంగా గుమ్మళ్ళ లక్ష్మణరావు నిర్మించిన ఈ చిత్రాన్ని ఇటీవల పత్రికలవారికి ప్రత్యేక ప్రదర్శించారు.

—వి.

త్వరలోనే 'విజయవాడ' నుండి విడుదలయ్యే !!!

తొలి న్యూస్ పేపర్ సినిమా వారపత్రిక

సుధారా

స్థాపక సంపాదకులు శ్రీసాధీబాబు

ప్రతి సోమవారం 60 Ps.

తెలుగు సినిమా పత్రికా ప్రపంచంలో మొదటిసారి పుట్టబోతున్నది దారిగెటప్‌లో 22 సంచికల నాణ్యత శీర్షికలు....ప్రతిపేజీ లోపల సంఖ్యాకరాలతో ఒక సినీ వార పత్రిక అమ్మకాలలో వారి రికార్డులు బద్దలు కొట్టి దానికి 4 డెమ్మి (సిరా) పేజీలో ఎడుపులేని రామరాజ్యంలాగ తెలుగు దేశంలోకి త్వరలోనే దూసుకురాబోతున్నది. "SUDHARA"

మీ ఊరి న్యూస్ ఏజెన్సీకోసం ఈ రోజే 25 పైసలు పంపండి రాయండి!

ముఖ్యపట్టణాలలో సుధార జర్నలిస్టులుగా, రిప్రజెంటేటివ్‌లుగా పనిచేయుటకు అర్హత. ఆసక్తికల యువకులు 25 పైసల స్టాంపులతో వెంటనే సంప్రదించండి!

మేనేజింగ్ ఎడిటర్
"సుధార" (సూపర్ సినిమా వార పత్రిక)
3/4 గ్రాండ్ రోడ్, గుంటూరు – 522 002.

చిత్రజ్యోతి

"తల్లే చల్లని దైవం" కథాసంగ్రహం

"తల్లే చల్లని దైవం" అని భావించి పూజించే ప్రతివ్యక్తివలెనే తల్లికి ఎలాంటి హాని జరిగినా తిరిగి వలదు. హావిచేసినవాళ్ళను సహించను లేదు ఇదే జరిగింది – లక్షదికారి రమణారావు జీవితంలో "ప్రాణప్రదంగా చూసుకునే తల్లి అన్నపూర్ణమ్మను తన ధైర్య సీత హత్యచేసిందనే వేరంతో నిర్దాక్షిణ్యంగా ఆమెను ఇంటనుంచి బయటకు గెంటేశాడు. అప్పటికి ఆ దంపతులకు సురేష్ అనే పిది సంతానాల కలిగాడు పువ్వాడు.

ఇంటినుంచి గెంటివేయబడిన సీతకు రాముడు తోడుడు అనే అన్నదు అమాయకులు తోడయ్యారు. ఇంతలో రమణారావు "సురేష్ సంరక్షణ కోసం- ఆయాగాని, ఉద్యోగాని కావాలి" అని పేపర్లో యిచ్చిన ప్రకటనమాని రాముడు, భీముడు రెండుగా రమణారావు యింటికి వచ్చారు. వారు ఆ యింట్లో ప్రవేశించిన వేళావిశేషం వాళ్ళిద్దరికీ ఉద్యోగం దొరుకుతుంది. సురేష్‌ను చూడ్డానికి పంచి ఆయా దొరికింది. ఆయితే సీత సన్నివేశంలో వచ్చింది. సురేష్ తన తల్లిని గుర్తించాడు ఆ తల్లి బిడ్డలు ఒకరినొకరు ఆనంద బాష్పాలతో పరామర్శించుకున్నారు.

అది అర్ధరాత్రి....నల్లని కరిగారు తలపు తీసుకొని వచ్చి అలాగే కూలబడి ఎదుస్తూ వుంది చిద్రపాలయిన సురేష్ లేవాడు. తల్లిని సమీపించి. ఆమెను తన ఒళ్ళో పడుకోబెట్టుకొని ఓదార్చుతూ "ఈ తల్లే చల్లని దైవం – ఈ యిల్లే అసురగ మందిరం" అంటూ, తన నాయనమ్మవుండే రోజులలో ఆ ఇంట్లో అందరూ వాడుకునే ఆ పాట పాడాడు. పాడుతూ గదిలో మానసిక సంక్షోభంలో అటూ యిటూ పచార్లు చేస్తున్న రమణ ఈ పాట విన్నాడు. తనూ పాట అందుకున్నాడు పాడుతూ మరేసే నరు వద్దకు వచ్చాడు సురేష్‌ను దగ్గరకు తీసుకొని ఎంతో ఆప్యాయతతో గుండెకు హత్తుకున్నాడు సురేష్ పాడుతూ తన తండ్రి తిరువురి చేతులు కిలివాడు. విజయగానే భర్త తనను క్షమించి చేరదీసుకోబోతున్నాడనే ఆనందంలో నిండు పెదంలో వున్న సీత చివరసారిగా "నా జీవితకాలం– దు సేవకే అంకితం"అని పాడుతూ భర్త పాదాలపై వాలి ది రమణ భార్యను ఎంతో ప్రేమతో లేవనెత్తి....దక్కనారిగా అంత వరకు తను ఆడిన నాటకం జయపడిపోయి "రాక్షసీ!"అంటూ ఆమెను కౌగిలి ఇంటిలో నుంచి బైటికి గెంటేశాడు

సంక్షేమార్థ్యాలలో ముంచెత్తే ఈ సన్నివేశం త్వరలో విడుదల కానున్న రాజేశ్వరి చిత్రాలింటైన్స్‌వారి "తల్లే దల్లనైవం" చిత్రంలోనిది ఈ చిత్రంలో రాజబాబు నాగేష్ లిరువురు రాముడు, భీముడు పాత్రల ద్వారా అందించే హాస్యం కడుపుబ్బ నవ్వించగలదు. మురళీమోహన్ గిరిబాబు ప్రధానరెడ్డి. అల్లు రామలింగయ్య, త్యాగరాజు, ప్రభ జ్వరలక్ష్మి, దేవీ రోహిణి, హాలం మమత ముగ్గురు తారాగణంలో సి. ఎస్. రావు పూర్తయి విడుదలకు సిద్ధంగా వున్న ఈ చిత్రానికి కథ-స్క్రీన్ ప్లే-దర్శకత్వం: ఎం. ఎస్. గోపినాథ్, మాటలు కృష్ణమోహన్, సంగీతం: టి. చలపతిరావు, కెమెరా: డి. కె. రావు

"పస్తాదే మా బాబు"లో చిట్టిబాబు, గిరిబాబు, రాధాకుమారి

"చిలిపి కృష్ణుడు" చిత్రవిశేషాలు

నిర్మాత శ్రీ డి. రామానాయుడు సురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మిస్తున్న భారీ వర్ణ చిత్రం "చిలిపి కృష్ణుడు" మొదటి షెడ్యూలులో అయిదు రీళ్ళు పూర్తయింది.

ఇటీవల హైదరాబాద్ అన్నపూర్ణా స్టూడియోలో జరిగిన మహూర్తోత్సవంలో ప్రసాద్ ప్రొడక్షన్ డైరెక్టర్ శ్రీ ఎ. వేణుగోపాలరెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. శ్రీ రామానాయుడు కుమారుడు శ్రీ సురేష్ బాబు రౌరి క్లాప్ కొట్టారు. యువ దర్శకుడు శ్రీ బోయిన సుబ్బారావు కథానాయకుడు అక్కినేని నాగేశ్వరరావుపై తొలి షాట్ చిత్రీకరించారు.

అక్టోబరు మొదటి తేదీనుంచి అన్నపూర్ణా స్టూడియోలో రెండవ షెడ్యూలు ప్రారంభం అయి డిసెంబరు మొదటి వారంలో చిత్రీకరణ పూర్తికానున్న ఈ వర్ణ చిత్రానికి ఆత్రేయ రచనను, కె. వి. మహదేవన్ సంగీతాన్ని, ఎ. వెంకట్ ఛాయాగ్రహణాన్ని, మాధవన్ స్టంట్సు నిర్వహిస్తున్నారు.

నట హ్యామాట్కు జోడీగా కళాభినేత్రి వాణిశ్రీ. తతిమా పాత్రలలో కాంతకుమారి, సూర్యకాంతం, జయలక్ష్మి, శుభ, నూతన పటి మోహిని, సత్యనారాయణ, ప్రభాకర రెడ్డి, అల్లు రామలింగయ్య, రాజబాబు సత్యేంద్రకుమార్, కె. కె. శర్మ నిహెచ్. కృష్ణమూర్తి నటిస్తున్నారు. సుబ్బరాయుడు రావు గోపాలరావు, నగేష్ అతిథి నటులుగా వాల్గొంటున్నారు.

కె. వి. మహదేవన్ బాణీలు సమకూర్చిన ఆరుపాటలలో నాలుగు పాటలను నాయికా నాయకులపై చిత్రీకరిస్తారు. ఒక పాట శ్రీ నాగేశ్వరరావు, రాజబాబు, జయలక్ష్మి బృందంమీద చిత్రీకరణ జరుపుతారు. మరొకపాట హీరోపై బ్యాక్ గ్రౌండ్‌లో వినిపిస్తుంది

"పెళ్ళి కాని పెళ్ళి" కథకునికి మద్రాసులో సన్మానం

అమెరికాలో ఆర్కిటెక్ట్ ఇంజనీరింగ్ అధ్యయనంచేసి హైదరాబాద్‌లో అందమైన బిల్డింగులు కిట్టడంలో పేరు ప్రఖ్యాతులు పొందిన శ్రీ బి. ఎన్. రెడ్డి తొలిగా నిర్మించిన అర్థోరంగుల చిత్రం "పెళ్ళి కాని పెళ్ళి". ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉత్తమ కథా చిత్రంగా ఉత్తమ జనామోదం పొందిన చిత్రమే శ్రీ బి. ఎన్. రెడ్డి నిర్మించిన "పెళ్ళికాని పెళ్ళి". ఆదిరాజు ఆనంద మోహన్ దర్శకత్వాన ఆదిరాజు ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రానికి శ్రీ బి. ఎన్. రెడ్డి, శ్రీమతి రాజరాజేశ్వరి కథను వ్రాయగా, తొలి చిత్ర కథా రచనలోనే ఉత్తమ జనామోదం అందుకోవడం జరిగింది.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మద్రాసు సిటీలో ప్రెస్‌క్లబ్ వారు చలన చిత్ర కళాశిల్పి పాలిక్ అవార్డు గ్రహీత అయిన శ్రీ బి. ఎన్. రెడ్డి అధ్యక్షతన మద్రాసు వాండ్రాగోవ్ హోటల్‌లో వాస్తు శిల్పి, రచయిత, "పెళ్ళి కాని పెళ్ళి" చిత్ర నిర్మాత అయిన శ్రీ బి. ఎన్. రెడ్డిని సముచిత రీతిని సత్కరించడం జరిగింది. ఈ సందర్భంలో నిర్మాణ సంచాలకులు శ్రీ టి. మురళీమోహన్, ఛాయాగ్రాహకుడు శ్రీ మోహన్ కృష్ణను కూడా సత్కరించడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆస్థాన కవి దాశరథి, ప్రముఖ తొలి చిత్ర నిర్మాత శ్రీ యం. ఎస్. రావు, ప్రముఖ పత్రికారచయిత శ్రీ ఇంటూరి వెంకటేశ్వరరావు, శ్రీ ఆనందన్, శ్రీ టి. ఆర్. శ్రీనివాస్, శ్రీ దొరైరాజ్, శ్రీ రామమూర్తి, శ్రీ గోపాటి శ్రీరామారావు, శ్రీ కాండ్రేయ వర్మగారు ప్రసంగిస్తూ "ఒక కథా తపస్వి, వాస్తు శిల్పి అయిన శ్రీ బి. యన్. రెడ్డివి ప్రముఖ రీతిని సత్కరించడం ఎంతో ఆనందంగా వుందని" అన్నారు.

చిత్ర సమీక్ష:

చాచా బతీజా

చేడు పనులు చేయడానికి పూనుకొంటే చివరికి పరిణామం కూడా చెడుగానే వుంటుందని హాస్యయిలంగా చిత్రించిన చిత్రమే డ్రీమ్‌లాండ్స్ హిందీ కలర్ చిత్రం "చాచా బతీజా"

కోటీశ్వరుడైన లేలా ఆస్తిని కాజేయడానికి లేలా భార్య సిమ్రిత్ అనుచరులు పుట్టించి లక్ష్మీదాస్ లేలాను దోపిడీ ఆమెను దూరంచేసి లేలాను పెళ్ళాడుతుంది. లేలా తమ్ముడు కంవరిను కూడా ఇల్లు విడిచిపోయేలా చేస్తుంది. సీతాదేవి భర్తను దూరమైన తర్వాత కోడుకు నుండి రవి ప్రసవిస్తుంది

లేలా చిన్నూ చేరిన సోనియా, లక్ష్మీదాస్, దోపిడీలు దూరంచేయడానికి కాదాయి కొడుకులు శంకర్ సుందర్‌లను పెరిగి పెద్దయాక చక్కని నాటకం ఆడతారు వీరి హాయిన కుటుంబం తిరిగి కలుసుకొంటుంది

ఎయిగ్రవాల్ రచించిన కథకు సలీం జావేద్‌లు హాస్యయిలమైన సంభాషణలు వ్రాశారు మన్‌మోహన్ దేశాయి దర్శకత్వం వహించారు కొత్త చిత్రం అత్యంత జనాకర్షణతో తయారైంది

శంకర్‌గా ధర్మేంద్ర పాత్రోచితంగా యథాపరిధిగా నటించారు సుందర్‌గా రణధీర్‌కపూర్ నటిస్తే వాళ్ళ ప్రియురాళ్ళుగా మాలా సిన్హా, సోనియా సాహ్నీ, బిందు అద్భుతంగా నటించారు.

గుర్రాలు రైలుపై నుంచి దూకడం, మోటార్ సైకిళ్ళపై ఛేజింగ్ ఛేజింగ్‌లు పరుగు పోరాటాలు కలిగివున్న ఈ చిత్రం స్టంట్ చిత్రాల ప్రేక్షకులను విపరీతంగా ఆకర్షిస్తుంది

వి. దుర్గాప్రసాద్ కెమెరా ట్రిక్‌షాట్లను చిత్రీకరించడంలో తగా తెల్పుకుంది లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీతం ఈ చిత్రంలో అంతగా ప్రజాదరణ పొందలేదు. డిలక్స్ పిక్చర్స్ విడుదల

"మొరటోడు"లో జయసుధ